ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
30-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 180, పేజీలు : 10+4 వెల : 8.00

మణిపూర్ సందర్శించిన ఇండియా కూటమి ఎంపీలు 5లో

త్వరలో రాహుల్ భారత్ జోడో యాత్ర-2


షార్‌లో ప్రయోగానికి సిద్ధంగా ఉన్న పిఎస్ఎల్వి సి-56 రాకెట్

## నేటి ఉదయం పిఎస్ఎల్వి సి-56 ప్రయోగం

### 20 నిమిషాల్లోనే కక్ష్యలోకి ఏడు సింగపూర్ ఉపగ్రహాలు

**శ్రీహరికోట (తడ), జులై 29 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 6.31 గంటలకు పిఎస్ఎల్వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. 25 గంటల 30 నిమిషాల ముందు శనివారం ఉదయం 5 గంటల 1 నిమిషానికి షార్‌లో కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రాకెట్‌లోని రెండు, నాలుగవ దశలలో ద్రవ ఇంధనాన్ని నింపుతున్నారు. ప్రయోగ సమయాన 228 టన్నులకు పైగా బరువు ఉన్న పిఎస్ఎల్వి సి-56 రాకెట్ ఈ సిరీస్‌లో 58వది. 422.5 కిలోల బరువు ఉన్న ఏడు సింగపూర్ ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. కేవలం 24 నిమిషాల 7సెకన్లలోనే అన్ని ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో చేర్చేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేశారు. మొదటి ఉపగ్రహం డిఎస్-సార్ 21 నిమిషాల 19 సెకన్లలో కక్ష్యకు చేరనుండగా, అనంతరం ఆరు చిన్న ఉపగ్రహాలు కక్ష్యకు చేరి భూ కేంద్రాలకు సమాచారం అందించనున్నాయి. సింగపూర్ ఉపగ్రహాలను మన పిఎస్ఎల్వి రాకెట్ల ద్వారా ప్రయోగించడం ఇది తొలిసారి కాదు. ఇంతకుముందు కూడా ఆ దేశ శాస్త్రవేత్తలు రూపొందించిన సింగపూర్ ప్రైవేట్ ఏజన్సీలకు సంబంధించిన ఉపగ్రహాలను మన రాకెట్లు అంతరిక్షంలో ప్రవేశపెట్టి ఉన్నాయి. ఇస్రోకు వాణిజ్య లాభాలను ఆర్జించిపెట్టడంలో ఎల్‌విఎం3 రాకెట్ల కన్నా ముందుగానే పిఎస్ఎల్వి రాకెట్లు ఉపయోగపడ్డాయి. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో స్వదేశీ ఉపగ్రహా లతో పాటు విదేశీ ఉపగ్రహాలను పదేపదే ప్రయోగిస్తూ ఇస్రో ≫2


కూనవరం-వి.ఆర్.పురం మధ్య నీటమునిగిన శబరి వంతెన

## ఉగ్ర గోదారి

### గ్రామాలను చుట్టుముడుతున్న వరదనీరు, జనజీవనం అతలాకుతలం

### కూనవరం-వి.ఆర్.పురం మధ్య నీటమునిగిన శబరి వంతెన

### వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కట్

**చింతూరు జులై29 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నది పరివాహక ప్రాంతాల్లో డేంజర్ బెల్స్ మ్రోగుతున్నాయి.ఇప్పటికే వందలాది ఇళ్లు నీటమునగా వందల గ్రామాలను వరదనీరు చుట్టుముడుతుంది.ఇప్పటికు వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.గత రెండు వారాలుగా అనేక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.గ్రామాలన్ని జలదిగ్బంధంలో చిక్కుకొని జనజీవనం అతలాకూతలం అవుతుంది.సిడబ్ల్యుసి అంచనాలకు మించి భద్రాచలం వద్ద గోదావరి నది ప్రవహిస్తుంది. శబరి నది ఎగపోటు కారణంగా గోదావరి వేగం తగ్గటమేగాక, వాగుల్లోకి, ఉపనదుల్లోకి వరదనీరు ఎగబాకి వందలాది ఇళ్ళు నీటమునగా వందల సంఖ్యలో గ్రామాలను వరదనీరు చుట్టుముట్టింది.దాంతో ప్రజలు సామాన్లను సర్దుకోని అవకాశం ఉన్న మేరకు ఎగువ ప్రాంతాలకు తరలిపోతుండగా కొన్ని చోట్ల పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. రహదారులన్ని నీటమునిగి ఎటువంటి రవాణా సౌకర్యానికి అవకాశం లేకపోవటంతో ముంపు మండలాల ప్రజలకు మత్యకారుల మరపడవలే శరణ్యం అయ్యాయి.మూడు రోజులుగా వర్షం లేకున్నా చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 42 అడుగులు దాటింది.ఇక్కడ ఇదే చివరి రీడింగు.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 56 అడుగులు దాటింది.దాదాపు 16లక్షల క్యూసెక్కుల వరదనీరు క్రిందకు వెళ్ళుతుంది.గోదావరి పొంగి ప్రవహింటంతో ఇప్పటి వరకు వి.ఆర్.పురం మండలంలోని గోదావరిఒడ్డుకు ఆనుకొనిఉన్న కొల్లూరు, గొందూరు, ≫2


చింతూరు లోతట్టు ప్రాంతాల్లో నీటమునిగిన ఇళ్ల

# ఇక రహదారుల విస్తరణ



### ● రూ. 15,592 కోట్లతో నిర్మాణానికి చర్యలు: సిఎం జగన్ ● రాజమండ్రి-రంపచోడవరం- కొయ్యూరు, అరకు-బౌదారా, విజయనగరం రహదారుల అనుసంధానం ● నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం ● విజయవాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై బ్రిడ్జి

**విజయవాడ.జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.15,592కోట్ల విలువైన రహదారుల ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి.ఇప్పటికే పలురహదారుల నిర్మాణం పురోగతిలో ఉంది.నిర్దేశిత వ్యవధిలో ఈ ప్రాజెక్టులకు సంబంధించిన కార్యచరణకు తీసుకుని రావాలని, నిధుల విషయంతో కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. విజయవాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన ఏర్పాటు పనులకు చర్యలు చేపట్టింది.ఆయా పోర్టులు,రైల్వే స్టేషన్లకుఅనుసంధానంగా రోడ్లను విస్తరిస్తుంది. పలు రహదారాలను ఎగుమతి, దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయరహదారులకు లింక్ చేస్తోంది. జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ,కేంద్రం నుంచి అనుమతులు, కార్యచరణ విషయంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.

రాష్ట్ర అధికార యంత్రాంగం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి నేషనల్ హైవే అథారిటితో ఏపి ప్రభుత్వ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుంటుంది. రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖనుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి, మైదుకూరు- బద్వేలు-నెల్లూరు, మదనపల్లె- పీలేరు-తిరుపతి, అనంతపురం- గుంటూరు, కర్నూలు-దోర్నాల,అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది,ఈ రహదారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ,ఎన్‌హెచ్-42కు అనుసంధానం,పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు. అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్ర ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు. ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సి వుందన్నారు. ఇందుకు అవసరమైన నిధులు, ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు. ఎన్‌హెచ్-67లో భాగంగా కావలి, ఉదయగిరి, సీతారామపురం మధ్య ఉన్న రెండు వరుసల రహదారిని అభివృద్ధి చేయాల్సి వుందన్నారు.ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు.

2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆ మేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సి వుందన్నారు. ఈ రహదారి వల్ల నెల్లూరు, వైఎస్సార్ కడప జిల్లా, ప్రకాశం, చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు. వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు. దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమగుతుందన్నారు.

విజయవాడ బెంచి సర్కిల్ వద్ద పశ్చిమ వైపుకు మూడు లైన్ల ఫ్లైవోవరుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. విజయవాడలో శరవేగంగాపెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగవలసివుందన్నారు. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుందన్నారు. అందులో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలి దశలో నిర్మించాల్సి వుందన్నారు.వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటు చేసి బెంగుళూరు- ≫2


స్వర్ణాల చెరువువద్ద గుమికూడిన భక్తజనం

## ఘనంగా రొట్టెల పండుగ

### నెల్లూరు స్వర్ణాల చెరువు వద్ద భక్తజన సంద్రం

**నెల్లూరుటౌన్, జులై 29, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రొట్టెలపండగ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని బారాషహీద్ దర్గా ఆవరణలోని స్వర్ణాల చెరువు వద్ద శనివారం లాంఛనంగా ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో భక్తులు వచ్చి రొట్టెలు మార్చుకున్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ రొట్టెల పండుగకు కులమతాలకతీతంగా అన్ని వర్గాలవారు ఈ పండుగలో పాల్గొని కోర్కెలు కోరుకుంటూ మరుసటి ఏడాది కోరికలు తీరిన తరువాత వారు పొందినరొట్టెను స్వర్ణాల చెరువులో వదలడం, కోరికలు కోరేవారు తమకు ≫2

## మరో 3 రోజులు వానలు

**విజయవాడ, జులై29,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోఅక్కడక్కడ మరో మూడురోజులు వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడినప్పటికి, కొంతమేరకు ప్రభావం చూపిస్తోందని వారు వెల్లడించారు.వారం రోజుల దాదాపు కురిసిన వానలు తగ్గుముఖం పట్టాయి. గత రెండురోజులు రాష్ట్రంలో పొడి వాతావరణం కొనసాగుతుంది,అల్పపీడనం బలహీన పడిన క్రమంలో రాష్ట్రంలోని సముద్రతీర ప్రాంతాల్లో గంటకు 30నుంచి 40కిలోమీటర్లు వేగంగా ఈదురు గాలులు వీసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రభావంతో వాతావరణం ముసురు కమ్మి,వానచినుకులు పడే పరిస్థితులున్నాయి. కొన్ని చోట్ల మాత్రం ఒక మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.విడువని వానలకు ఏపీలో జనజీవనం స్తంభించింది.ఉభయగోదావరి జిల్లా,ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపించాయి.ఎన్టీఆర్,కృష్ణాజిల్లాలో వాగులు,వంకలు పొంగి ప్రవహించాయి.కృష్ణానదికి ప్రకాశం బ్యారేజీ వద్ద భారీగా వరద నీరు వచ్చి చేరింది.మున్నేరు ఉధృతిగా ప్రవహించి నందిగామ వద్ద 65వ జాతీయ రహదారిపైకి రావడంతో విజయవాడ,హైదారాబాద్ రహదారిలో వాహనాలు నిలిచిపోయాయి.



### 1నుండి చంద్రబాబు

## ప్రాజెక్టుల సందర్శన

### సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిని మీడియా సాక్షిగా ప్రజలకు చెప్తాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, జులై 29, ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి, అధికారమత్తులో ఎపి అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన జగన్‌రెడ్డి ప్రధాన రంగాలైన సాగునీరు, వ్యవసాయ రంగాలను పూర్తిగా భ్రష్టుపట్టించారని,దేశానికి అన్నంపెట్టే రైతుల కాడి వదిలేసి, పంటల విరామమే నయమని ఎందుకు వ్యవసాయం చేయాలనే స్థితికి వచ్చేలా చేశారని టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం టిడిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. వ్యవసాయం బాగుకి సాగు నీటి రంగమే కీలమనే ఇంగితం జగన్‌కు లేకపోవటం బాధాకరం అన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రారంభించి, 60 నుంచి 80శాతం వరకు పనులు పూర్తైన అనే ప్రాజెక్టులను ఆటకెక్కించా రన్నారు.. 69నదులు రాష్ట్రంలో ఉండటం నిజంగా ప్రజలకు, రైతాంగానికి ఎంతోప్రయోజనం అన్నారు. గోదావరి, కృష్ణా,పెన్నా, వంశధార, నాగావళి లాంటి ప్రధాన నదులుండి రాష్ట్రంలో ఎందుకు సాగు పెరగటం లేదనే ఆలోచన జగన్ చేయకపోవటం నిజంగా రైతుల దౌర్భాగ్యమనే చెప్పాలన్నారు. ఇతర పార్టీలు, ప్రజలు ప్రశ్నిస్తే ఎదురుదాడి చేయటంతప్ప సమాధానం చెప్పలేని స్థితిలో జగన్ ఉన్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ఎన్టీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు బీజం వేస్తే, చంద్రబాబు కొత్తవి నిర్మించి సాగు ≫2

# పోలవరం పూర్తి చేస్తాం

### ఆ ప్రాజెక్టును పట్టించుకోని చంద్రబాబు

### కేంద్రం చేయాల్సిన ప్రాజెక్టును బాబు హయాంలో ఎందుకు తీసుకున్నారు?: మంత్రి అంబటి



**విజయవాడ, జులై29, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు తమప్రభుత్వం కచ్చితంగా పూర్తి చేస్తోందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ఆయన కుమారుడు సిఎం జగన్ ప్రారంభిసారన్నారు. చంద్రబాబు ఈప్రాజెక్టును 72శాతం పూర్తి చేసానంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఆయన పోలవరాన్ని దోచుకోవడానికి ఉపయోగించుకున్నారన్నారు.

పోలవరం ప్రాజెక్ట్‌లో సాంకేతిక లోపాలు తలెత్తాయంటే అందుకు బాధ్యుడు చంద్రబాబేనన్నారు. శనివారం అంబటి రాంబాబు విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబుపై విరుచుకుని పడ్డారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో చంద్రబాబు చేసిన ఆరోపణలపై తీవ్రస్థాయిలో స్పందించారు. పోలవరానికి, రాష్ట్రానికి చంద్రబాబే శని అంటూ అంబటి వ్యాఖ్యలు చేసారు.చంద్రబాబుకు చిత్తశుద్ధి పోలవరం మీద లేదన్నారు. వచ్చే డబ్బుమీద ఉందన్నారు. తమ వారికి కాంట్రాక్టుఇస్తే డబ్బులు వస్తాయని పోలవరం చుట్టూ తిరిగారన్నారు. ఆర్‌అండ్ఆర్ రాష్ట్ర ప్రభుత్వం చేయాలంటే చంద్రబాబు వెళ్లి ప్రెజెంటేషన్ చేస్తే అంగీకరించారా అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదాను వదులుకుని పోలవరం రాష్ట్ర ప్రభుత్వం కడుతుందన్నారు.పోలవరం ప్రాజెక్ట్‌కు 2013-14 సంవత్సరం రేట్ల ప్రకారం 2016లో చంద్రబాబు పోలవరంను ఎటిఎంగా వినియోగించుకున్నారని కేంద్రం చెప్పిందన్నారు. ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 2017-18 రేట్లు ప్రకారం రూ.54,656 కోట్లు అయిందని అంబటి తెలిపారు. ఏటికేడ ప్రాజెక్టు రేటు పెరిగిపోతుందని చెప్పారు. కేంద్రం తీసుకోవాల్సిన ప్రాజెక్టును రాష్ట్రం ఎందుకు తీసుకుందో చెప్పాలని డిమాండ్ చేసారు. 2018లో పోలవరం చంద్రబాబు పూర్తి చేస్తామన్నారు. ఎక్కడ జరిగిందన్నారు.గత ప్రభుత్వంలోని వారంతా కలిసి పోలవరాన్ని ముంచేసారని విమర్శించారు.కాఫర్ డ్యాం కట్టకుండా దయాఫ్రం వాల్ ఎలా వేసారని నిలదీసారు.టిడిపి హయంలో పోలవరం ప్రాజెక్టు 48.39శాతం మాత్రమేనని తలిపారు.

చంద్రబాబు ఒక అబ్బాయిని, అటు ఇంకో అబ్బాయిని ఇటు పంపి పచ్చి అబద్దాలు ఆడుతున్నారన్నారు. పోతిరెడ్డిపాడు వరకు రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేసారన్నారు. పోలవరం, పులిచింతలకు రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసారని గుర్తు చేసారు. 41.15 మొదటి స్టేజీ ఎత్తు అన్నారు. త్వరలో కేంద్రం మరో రూ.10వేల కోట్లు ఇస్తామన్నారన్నారు. దయాఫ్రంవాల్ పరిసర ప్రాంతాల్లో రిపేరుకు రూ.2002 కోట్లు ఇస్తామన్నారని తెలిపారు. 41.15కు మాత్రమే ప్రాజెక్టు ≫2

### బాణాసంచా గోడౌన్‌లో

## భారీ పేలుడు

### 8 మంది మృతి, 10 మందికి తీవ్ర గాయాలు

### తమిళనాడు కృష్ణగిరిలో దుర్ఘటన

**కుప్పం, జులై 29 ప్రభాతవార్త :** జనావాసాల మధ్య బాణసంచా సామగ్రి కలిగిన గోడౌన్‌లో సంభవించిన భారీ పేలుడుతో ఎనిమిది దుర్మరణం చెందిన సంఘటన కుప్పం సరిహద్దు తమిళనాడు రాష్ట్రం జిల్లా కేంద్రమైన కృష్ణగిరి నగరంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు, తమిళనాడు పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి నగరం పల్లైపేట (పాతపేట) ≫2


పేలుడు ధాటికి ధ్వంసమైన ఇళ్లు



న్యూఢిల్లీలోని భారత్ మండపంవద్ద శనివారం అఖిలభారతీయ శిక్షా సమాగమం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఆశీర్వదిస్తున్న ప్రధాని మోడీ

# ఉగ్ర గోదారి

≫ తమ్మిలేరు, కొండేపూడి, జీడిగుప్ప, శ్రీరామగిరి, ఒడ్డుగూడెం గ్రామాలతో పాటు శబరి నది ఒడ్డును ఆనుకొని ఉన్న పత్తిపాక, చింతరేవుపల్లి, చోప్పల్లి, రామవరం, సోముల గూడెం తృష్టివారిగూడెం, గుండూవారిగూడెం గ్రామాల్లో దాదాపు ఇండ్లన్ని నీటమునిగాయి. వి.ఆర్.పురం మండల కేంద్రంలో కొంతమేర వరద చుటుముట్టగా ఒడ్డుగూడెం పూర్తిగా మునిగిపోయింది. దాంతో ప్రజలు కొండలపై, గుట్టలపై తలదాచుకుంటున్నారు. వర్షం లేకపోవటం కొంత ఉపశమనం కలిగించే అంశం.

ఇక కూనవరం మండలంలోని శబరిరాయిగూడెం, కూనవరం, కొనరాజుపేట, బోజ్జరాయిగూడెం గ్రామాలు నీటమునిగాయి. ఎటపాక మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ఇళ్లు నీటమునగా గోదావరి మరింత పెరిగితే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం. చింతూరు మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలు నీటమునగాయి. మండలంలోని ఎజి కొడేరు, కుమ్మూరు, మల్లేతోట తదితర గ్రామాల్లో చాలా ఇళ్లు నీటమునగా అనేక గ్రామాలు జలదిగ్బందంలో చిక్కుకున్నాయి. ఒక వైపు పోలవరం కారణంగా బ్యాక్‌వాటర్, మరో వైపు గోదావరి, శబరి నదులు ఉగ్రరూపంతో వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా వందలాది ఇళ్లు నీటమునిగాయి. దాదాపు 11 రోజులుగా వరద ఉదృతి రెండు నదుల్లో కొనసాగుతుండగా భద్రాచలంవద్ద గోదావరి 56 అడుగులు, చింతూరు వద్ద శబరినది 42 అడుగులు దాటటంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. అనేక గ్రామాల్లో ప్రజలు నిత్యవర సరుకులు, కూరగాయాలు దొరికే పరిస్థితి లేక అల్లాడుతున్నారు. కొన్ని గ్రామాలకు చింతూరు నుండి లాంచిల్లో, మత్యకారుల పడవల్లో కూరగాయాలు, నిత్యవర సరకులను తరలిస్తున్నారు. ఇప్పటికే విఆర్.పురం-కూనవరం మండలాల మద్య శబరి నదిపై నిర్మించిన వంతెన నీట మునిగింది.

కూనవరం వద్ద గోదావరి 54అడుగులు దాటి ప్రవహిస్తుంది. ఇప్పటి వరకు ప్రాథమిక అంచనాల ప్రకారం నాలుగు మండలాల్లో మొత్తం 16వేల కుటుంబాలు ముంపునకు గురైనట్టు అధికారుల అంచనావేస్తున్నారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అనేక గ్రామాల్లో వరదనీరు వచ్చి చేరుతుండటంతో వరద భాధితులను ఎగవ ప్రాంతాలకు తరలించటానికి దాదపు 20 వరకు మరబోట్లను ఉపయోగిస్తున్నారు. ఇదే పరిస్ధితి మరో రెండురోజుల వరకు కొనసాగవచ్చని సమాచారం. దాంతో వరద చుట్టు ముడుతున్న గ్రామాల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.

# ఇక రహదారుల విస్తరణ

≫విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయమాల తొలిదశలో చేపట్టాల్సి వుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేంద్రానికి జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు. రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వహయంలో మందకొడిగా సాగింది. 2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్రంలో 6880కిలో మీటర్ల మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందని సిఎం జగన్ తెలిపారు.. గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు, పరిపాలన అనుమతులు తదితరశాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతిపాదిత పనులు టెండరు స్థాయిని దాటి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు, రాజమండ్రి - రంపచోడవరం- కొయ్యూరు,-అరకు- బౌడారా- విజయనగరం రహదారులు అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు. తూర్పు గోదావరి, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్థితులను చక్కదిద్దుతున్నారు. రాష్ట్రంలో నిర్మాణ ప్రతిపాదనలో వున్న జాతీయ రహదారులు, రవాణా వ్యవస్థ పటిష్ట తదితరశాలపై సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేసారు. ప్రతి రోజూ 30కిలోమీటర్ల రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, టీఓటీ(టోల్-నిర్వాహణ-బదిలీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లకు సంబంధించి 30ఏళ్లకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు. వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 442 కిలోమీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600కి లోమీటర్లు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటీ వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందుకు ప్రధాన ప్రాజెక్టులు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్లు మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈ రహదారుల నిర్మాణం వల్ల పోర్టులకు పారిశ్రామికరంగానికి ఏర్పడుతుందన్నారు. విశాఖపట్టణం నుంచి విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వహక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, నూతనంగా అనుసంధాన రహదారుల నిర్మాణం తదితరంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రాష్ట్ర పారిశ్రామికరంగంలో అభివృద్ధి చెందాలంటే పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలన్నారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను తీర్చిదిద్దుకోవడం ప్రాధాన్యతంశంగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం విషయంలో పురోవృద్ధి జరుగలేదన్నారు. రవాణా వ్యవస్ధపూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకారంతో సహాకారంతో వేగవంతంగా జరుగుతుందన్నారు.

## పోలవరం పూర్తి చేస్తాం

≫పూర్తవుతుందనడం సరికాదన్నారు. ఆర్ అండ్ ఆర్‌కు ఆలస్యం కారణంగా పెరిగిన మొత్తాన్ని కేంద్రమే భరిస్తుందన్నారు. చంద్రబాబు ప్రెస్‌మీట్ పెట్టి తనను ఆంబోతు అన్నారని ఆవేశం వ్యక్తం చేసారు. ఎన్టీఆర్ అల్లుడు అవ్వడం వలన చంద్రబాబు ముఖ్యమంత్రి కాగలిగారన్నారు. కింది స్థాయి నుంచి వచ్చిన తనను ఇష్టానుసారంగా అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. చంద్రబాబు నన్ను ఆంబోతు అన్నప్పుడు ఆయన ఆంబోతులకు ఆవులను సరఫరా చేసినట్లు కలిపి చదువుకోవాలన్నారు. చంద్రబాబు ఇంటిపేరు నారా కాదు శని అన్నారు. శని చంద్రబాబు నువ్వు వచ్చే ఎన్నికల్లో ప్రజలు దృష్టిలో శనివి నిన్ను వదిలించుకుంటారన్నారు. పవన్ కల్యాణ్ బ్రోచిత్రంలోతనపై వ్యంగ్య పాత్రను సృష్టించాడన్నారు. బాలాజీ టీవీ వంటి బాధ్యతలను అప్పగిస్తే మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక దాడులకు పాల్పడిన వ్యక్తులను పక్కన చేర్చుకున్న దిగజారుడు రాజకీయం పవన్‌దన్నారు.



శనివారం మేఘాలయ అసెంబ్లీలో నిర్వహించిన కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ 20వ వార్షిక సదస్సుకు హాజరైన స్పీకర్ ఓంబిర్లా, తదితరులు

# నా మాటలు మార్చేశారు

● సిబిఐపై అజయ్ కల్లం ఆరోపణలు ● హైకోర్టులో పిటిషన్ ● వివేకా హత్య కేసు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వివేకా హత్య కేసును విచారిస్తున్న సిబిఐపై ఎపి మాజీ చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లం తెలంగాణ హైకోర్టులో శనివారం నాడు పిటిషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో తన వాంగ్మూలం తీసుకున్న సమయంలో తాను చెప్పిన విషయాలను కాదని సిబిఐ అధికారులు ఏవేవో అంశాలను తమ ఛార్జి షీట్‌లో పేర్కొన్నారని అజయ్ కల్లం తన పిటిషన్‌లో వెల్లడించారు. 2023 ఏప్రిల్ 23వ తేదీన సిబిఐ అధికారులు తన వాంగ్మూలం నమోదు చేసిందని, వివేకా హత్య జరిగిన రోజున ఏం జరిగిందనే దానిపై తనకు తెలిసిన విషయాలను వివరించానని ఆయన తెలిపారు. 2019 మార్చి 15వ తేదీన ఉదయం జగన్ నివాసంలో మ్యానిఫెస్టో సమావేశం ప్రారంభమ య్యిందని, ఈ సమావేశం మొదలైన గంట్నర తరువాత అటెండర్ వచ్చి డోర్ కొ ట్టారని అజయ్ కల్లం తెలిపారు. దీంతో జగన్ ఓఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి బయటకు వెళ్లి, తిరిగివచ్చి జగన్‌కు ఏదో చెప్పార ని అజయ్ కల్లం తెలిపారు. ఆ తరువాత జగన్ షాక్‌కు గురైనట్లుగా లేచి చిన్నాన చనిపోయారని చెప్పారని అజయ్ కల్లం హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో వివరించారు. ఇదే విషయాన్ని తాను సిబిఐకి ఇచ్చిన వాంగ్మూలంలో వెల్లడించానని, అంతకుమించి మరేమి చెప్పలేదని ఆయన వెల్లడించారు. జగన్ భార్య భారతి ప్రస్తావన కానీ, ఇతర అంశాలను కానీ తాను సిబిఐకి వె ల్లడించలేదని, కనీసం వాటి ప్రస్తావన కూడా తేలేదని ఆయన తెలిపారు. అయితే వివేకా హత్య కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో తాను చెప్పని అంశాలు అనేకం వున్నాయని, వీటిని చూస్తే సిబిఐ అబద్దాలు ఆడుతున్నట్లుగా వుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో వివేకా హత్య కేసును తప్పుదోవ పట్టిస్తున్నట్లుగా వుందని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో తన వాంగ్మూలం అంశానికి సంబంధించి తాను చెప్పని వివరాలను కొట్టి వేయాలని ఆయ న హైకోర్టును కోరారు.

# ఘనంగా రొట్టెల పండుగ

≫కావలసిన రొట్టెను పట్టుకోవడం ఈ పండుగ ప్రధానాంశం. ఈ పండుగ ఆగస్టు 2వ తేది వరకు అధికారికంగా జరగనుంది. తొలి రోజు శనివారం భక్తులతో బారాషహీద్ దర్గా ప్రాంగణం పోటెత్తింది. సర్వాంగ సుందరంగా స్వర్ణాల చెరువు ఘాట్లు తయారై స్వచ్ఛమైన జలాలతో ఏర్పాట్లు చేశారు. స్వర్ణాల చెరువులో పుణ్య స్థానం ఆధ్వర్యంలో కోరికల రొట్టెలు ఒకరికొకరు మార్చుకున్నారు. ఈ రొట్టెల పండుగ విజయవంతం చేసేందుకు కలెక్టర్ ఎం.హరినారాయణ, ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ సంయుక్త ఆధ్వర్యంలో అధికారులకు ఎప్పటికప్పుడు, సూచనలు, సలహాలు అందజేయడమే కాకుండా బారాషహీద్ దర్గా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది రొట్టెల పండుగలో పాల్గొని భక్తులకు కావలసిన ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:29/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 465927
2nd Prize Rs.7000/- 32752
3rd Prize Rs.3500/-
04401 32702 37823 45830 49199
61386 63245 68237 87076 93776
4th Prize Rs.200/-
0706 1224 2379 3422 4032 5749 6667
7449 7594 8687
5th Prize Rs.100/-
0259 0700 2445 4133 6767 8278 8349
8606 8824 9135
6th Prize Rs.50/-
0026 1095 2786 3510 5455 7424 8649
0031 1248 2801 3748 5644 7476 8689
0103 1311 2915 3893 5779 7522 8789
0211 1382 2944 4035 5794 7734 9221
0213 1556 2994 4168 6021 7749 9229
0247 1599 3038 4177 6046 7899 9293
0323 1617 3086 4298 6112 7958 9345
0545 1764 3109 4666 6209 8005 9600
0554 1790 3200 4676 6369 8047 9840
0615 1880 3285 4821 6531 8227 9921
0616 1952 3300 4895 6566 8251
0743 2221 3347 5141 7021 8296
0893 2388 3445 5168 7211 8305
0926 2579 3456 5401 7357 8358
0942 2714 3506 5410 7385 8514

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 381595
2nd Prize Rs.7000/- 64452
3rd Prize Rs.3500/-
04366 05649 07332 13666 19342
50350 73888 81054 86060 99947
4th Prize Rs.200/-
0632 2143 3340 5238 5687 7238 8095
8131 8426 8697
5th Prize Rs.100/-
0020 0025 0472 2429 3627 3695 4148
4379 5213 9329
6th Prize Rs.50/-
0000 1133 2534 4042 5235 7065 9121
0053 1152 2645 4077 5259 7205 9368
0152 1167 2808 4104 5360 7391 9410
0201 1211 2853 4119 5622 7481 9412
0266 1287 3112 4257 5685 7656 9495
0462 1633 3117 4303 5905 7657 9749
0480 1679 3375 4340 6153 7774 9832
0535 1797 3391 4351 6161 8023 9930
0648 2004 3596 4548 6313 8106 9931
0719 2050 3682 4846 6363 8135 9995
0845 2126 3699 4960 6438 8149
0876 2281 3726 4970 6511 8476
0885 2357 3732 5034 6950 8865
0903 2447 3736 5121 7016 8935
1043 2473 3992 5226 7061 9014

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:29/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 814562
2nd Prize Rs.7000/- 26250
3rd Prize Rs.3500/-
09744 13192 20329 25832 57012
61508 61946 67641 80979 97494
4th Prize Rs.200/-
2919 3165 4402 4702 6440 8003 8482
9064 9383 9700
5th Prize Rs.100/-
0893 1667 2978 3382 4320 6692 7316
7429 8708 9403
6th Prize Rs.50/-
0025 1528 2796 4201 5672 7031 8653
0265 1565 2923 4307 5678 7067 9159
0278 1699 3030 4328 5745 7451 9245
0296 1717 3074 4452 6034 7555 9292
0368 1777 3148 4651 6192 7645 9501
0402 1943 3247 4727 6199 7836 9664
0598 1981 3338 4866 6444 7844 9773
0717 2113 3340 4881 6465 7900 9910
0758 2122 3427 5027 6480 7922 9917
1023 2183 3446 5271 6486 7949 9999
1055 2264 3560 5372 6722 8020
1100 2312 3587 5430 6784 8189
1244 2500 3951 5512 6853 8193
1333 2549 4053 5607 6928 8356
1383 2636 4140 5666 6959 8608

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 754414
2nd Prize Rs.7000/- 01935
3rd Prize Rs.3500/-
00509 38259 39574 57046 58518
65044 71514 76220 89526 98836
4th Prize Rs.200/-
1089 1394 1768 2127 3198 3549 4049
4609 5179 6227
5th Prize Rs.100/-
0041 2053 2556 4697 5496 6153 6590
6961 7538 9901
6th Prize Rs.50/-
0170 1158 2444 4201 5785 7145 8782
0186 1304 2534 4384 6049 7208 8943
0202 1307 2605 4390 6079 7254 9061
0251 1415 2617 4708 6100 7493 9119
0265 1435 2669 4927 6236 7518 9150
0320 1793 2828 4942 6370 7619 9229
0369 1854 2946 5017 6441 7704 9338
0415 1870 3291 5028 6464 7760 9740
0470 1879 3475 5127 6491 7803 9859
0680 1998 3651 5315 6599 8087 9882
0954 2085 3915 5485 6648 8152
0959 2135 3967 5520 6787 8272
0962 2288 3974 5710 6969 8276
0979 2322 4156 5747 7055 8559
0980 2348 4163 5778 7141 8699

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:29/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 196943
2nd Prize Rs.7000/- 28105
3rd Prize Rs.3500/-
23615 36238 36861 41508 46251
53616 61395 66143 71808 90366
4th Prize Rs.200/-
0220 2328 3912 5656 7417 7640 9011
9233 9627 9990
5th Prize Rs.100/-
1168 1731 1748 2758 3462 4078 5598
6971 8002 8312
6th Prize Rs.50/-
0005 2600 4348 5431 6632 8140 9314
0239 2769 4393 5458 6761 8145 9354
0240 3003 4505 5638 6859 8258 9374
0407 3024 4538 5646 7055 8381 9431
0463 3081 4629 5714 7101 8383 9517
0590 3126 4705 5755 7123 8456 9597
0644 3240 4876 5769 7237 8659 9836
0763 3443 4910 5790 7355 8705 9937
0899 3457 4912 5920 7510 8714 9961
1757 3502 5006 5960 7514 8990 9988
2014 3521 5139 6158 7517 9020
2022 3848 5157 6339 7525 9042
2211 3982 5261 6519 7743 9136
2229 4021 5389 6586 8028 9266
2256 4073 5403 6603 8107 9281

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 523876
2nd Prize Rs.7000/- 63531
3rd Prize Rs.3500/-
01514 10263 56982 64844 65141
67372 67665 79810 90809 91822
4th Prize Rs.200/-
1528 1568 2691 3054 3616 4838 5148
7478 8519 9521
5th Prize Rs.100/-
0145 0406 2928 4779 6821 6919 7767
7967 8516 9886
6th Prize Rs.50/-
0138 1961 3226 5099 6212 7525 8831
0189 2136 3271 5171 6350 7536 8983
0289 2191 3277 5339 6391 7543 9163
0753 2192 3287 5341 6434 7577 9255
1051 2318 3305 5365 6466 7621 9409
1058 2514 3324 5391 6552 7631 9706
1163 2554 3395 5423 6583 7835 9724
1205 2612 3413 5572 6700 7848 9835
1310 2780 3610 5577 6750 7876 9838
1333 2901 3630 5764 6826 7975 9887
1424 2995 3631 5813 7054 8049
1444 3088 3686 5992 7087 8070
1564 3113 3824 6029 7270 8484
1628 3127 4204 6102 7321 8489
1648 3143 4563 6206 7463 8698

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:29/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 365606
2nd Prize Rs.7000/- 11699
3rd Prize Rs.3500/-
00699 23975 26080 47760 57618
58298 63184 71238 83928 84656
4th Prize Rs.200/-
0600 0608 1485 1598 4124 4856 6267
7351 7946 9856
5th Prize Rs.100/-
0509 2297 4393 4590 5508 6341 7896
9653 9659 9714
6th Prize Rs.50/-
0015 1388 2856 3999 5822 7646 9500
0231 1487 2967 4021 6335 7692 9536
0330 1730 3044 4305 6439 7749 9541
0333 1895 3101 4875 6529 7872 9570
0336 1964 3113 4906 6616 8131 9627
0555 2003 3282 5039 6666 8226 9845
0558 2043 3292 5204 6706 8299 9850
0631 2111 3350 5317 6762 8632 9925
0734 2206 3483 5333 6781 8866 9944
0746 2250 3595 5460 6877 8920 9955
0885 2539 3624 5602 6899 9044
0910 2546 3664 5620 6985 9117
0914 2635 3795 5625 7000 9159
1011 2640 3823 5711 7096 9163
1340 2817 3922 5759 7400 9405

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 947549
2nd Prize Rs.7000/- 22118
3rd Prize Rs.3500/-
16026 37109 37866 46563 52080
52186 62811 63190 81032 88673
4th Prize Rs.200/-
0345 1748 1936 4042 6413 7450 7522
7724 7820 9758
5th Prize Rs.100/-
1602 2090 2951 4798 5201 5319 6539
7104 8783 8841
6th Prize Rs.50/-
0110 1864 3086 4205 5952 7107 8367
0469 1872 3255 4228 5979 7225 8381
0606 1883 3300 4298 5984 7243 8412
0880 1958 3457 4530 6000 7295 8847
0923 1985 3459 4685 6255 7317 8978
1081 2132 3508 4721 6316 7343 9459
1159 2281 3590 4731 6408 7455 9632
1176 2355 3651 4892 6421 7511 9766
1185 2461 3789 4940 6450 7543 9791
1198 2485 3810 5080 6548 7648 9884
1204 2515 3953 5149 6558 7827
1567 2560 3968 5162 6793 8009
1794 2584 4079 5281 6816 8113
1856 2779 4109 5507 7074 8270
1861 2963 4173 5731 7103 8306

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:29/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 229460
2nd Prize Rs.7000/- 75702
3rd Prize Rs.3500/-
18110 29776 39502 44834 58704
64501 69409 74076 76184 80910
4th Prize Rs.200/-
0083 0769 1423 1482 2753 4690 8707
9168 9696 9706
5th Prize Rs.100/-
2956 4293 4426 4621 7356 7748 8660
8897 9347 9767
6th Prize Rs.50/-
0034 1662 3705 4930 5927 7445 8923
0106 1668 3959 5023 6024 7515 9181
0174 1676 4081 5026 6063 7664 9251
0408 1723 4124 5155 6164 7825 9472
0626 2012 4268 5277 6166 7889 9549
0675 2066 4339 5396 6252 8119 9550
0682 2136 4416 5485 6253 8191 9882
0740 2434 4466 5495 6258 8329 9900
0806 2727 4480 5518 6353 8330 9929
0919 2785 4513 5535 6361 8387 9965
1057 3008 4566 5646 6473 8537
1179 3086 4576 5699 6644 8676
1216 3309 4722 5724 6922 8688
1345 3376 4755 5801 7012 8725
1551 3488 4915 5842 7070 8883

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 536588
2nd Prize Rs.7000/- 82951
3rd Prize Rs.3500/-
07443 37718 40210 46136 50878
62157 67096 67450 78150 92639
4th Prize Rs.200/-
0268 1354 1728 2243 2329 3844 4540
5138 6712 8854
5th Prize Rs.100/-
1752 2153 2947 4277 6435 6639 7738
8433 9626 9728
6th Prize Rs.50/-
0205 1556 3326 4511 6293 7913 9553
0219 1870 3367 4534 6449 7989 9560
0347 2021 3416 4551 6523 8328 9667
0412 2287 3472 4580 6711 8772 9672
0554 2435 3615 4737 6788 8813 9701
0606 2584 3619 4750 6885 8852 9775
0785 2614 3775 4755 6891 8900 9801
0903 2629 3778 4888 6905 9154 9832
0931 2636 3809 5014 7055 9207 9867
0966 2649 3981 5067 7111 9273 9878
0984 2790 4003 5144 7197 9293
1010 2921 4028 5240 7316 9405
1068 3154 4316 5367 7613 9424
1264 3259 4401 5558 7669 9452
1424 3302 4436 5846 7898 9499

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:29/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 564205
2nd Prize Rs.7000/- 75533
3rd Prize Rs.3500/-
18641 29304 31206 42471 53142
53503 64834 75707 86445 97575
4th Prize Rs.200/-
0122 0673 0730 1922 3704 3833 4053
6239 8331 9621
5th Prize Rs.100/-
0370 0527 0920 1547 1854 2006 2783
6813 6978 9641
6th Prize Rs.50/-
0108 1729 3669 4603 5868 7244 8658
0152 1776 3890 4649 5891 7250 8801
0205 1805 3979 4664 5922 7382 8805
0265 1830 4088 4675 5969 7423 8912
0298 1840 4101 4676 5986 7542 9022
0600 2002 4115 4825 5989 7650 9390
0749 2305 4139 4900 6200 7686 9397
0871 2451 4179 5007 6274 7715 9931
1104 2561 4181 5168 6294 8053 9949
1163 2648 4289 5295 6353 8144 9995
1273 2686 4303 5332 6370 8302
1455 2922 4347 5543 6546 8359
1522 3301 4414 5624 6886 8382
1544 3411 4443 5654 6962 8488
1576 3528 4466 5675 7204 8602

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 728709
2nd Prize Rs.7000/- 39944
3rd Prize Rs.3500/-
17731 28826 39466 41917 52736
63615 63796 74282 85541 96627
4th Prize Rs.200/-
0319 0537 1355 1546 1990 2121 4202
5326 5401 5875
5th Prize Rs.100/-
0605 1860 1999 2022 3022 4849 5465
8218 8667 9630
6th Prize Rs.50/-
0122 1691 3087 3958 5707 7178 9077
0213 1746 3121 3973 5784 7220 9279
0332 1882 3218 4056 5935 7367 9500
0520 1903 3228 4111 6023 7372 9534
0638 1971 3269 4237 6154 7761 9689
0724 2216 3370 4273 6446 7966 9697
0779 2225 3537 4292 6700 8024 9764
0788 2273 3651 4326 6763 8347 9843
0810 2319 3686 4967 6806 8395 9875
1014 2511 3702 5019 6833 8438 9931
1044 2554 3724 5040 6869 8492
1261 2690 3731 5075 6977 8548
1521 2976 3772 5188 7005 8926
1533 3050 3809 5315 7025 8973
1684 3072 3818 5527 7071 9067

# ప్రాజెక్టుల సందర్శన

≫ విస్తీర్ణం పెంచారన్నారు.. సాగునీటి రంగంలో ఏప్రభుత్వం , ఏ ముఖ్యమంత్రి చేయని గొప్ప పనులను ఎన్టీఆర్, చంద్రబాబు చేసి చూపించారని అన్నారు. 2014-19లో టిడిపి ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి రూ.62 వేల కోట్లు ఖర్చుపెడితే, జగన్‌రెడ్డి నాలుగేళ్లలో రూ.22 వేల కోట్లు కూడ పెట్టలేదన్నారు. జగన్‌కు అత్యంత ఆప్తుడైన ఇరిగేషన్ అధికారే చంద్రబాబు ఐదేళ్లలో రూ.1680 కోట్లు ఖర్చుపెట్టి, ఉత్తరాంధ్రలోని సాగునీటి ప్రాజెక్టులను, ఎంతశాతం పూర్తిచేశారో చెప్పారన్నారు. జగన్ ఈ నాలుగేళ్లలో కేవలం రూ.320 కోట్లే ఖర్చుపెట్టారని, అదీ పనులు చేయటానికి కాకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టారని చెప్పారు.. పోలవరం సహా రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల స్థితిగతులను తమ పార్టీ అధినేత చంద్రబాబు మీడియా సాక్షిగా ఆధారాలతో సహా ప్రజలముందు ఉంచారన్నారు.. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళ్లకు కట్టినట్టు వాస్తవాలను రైతులకు తెలియజేశారని అన్నారు. తెదేపా ప్రభుత్వంలో రైతులకుఎలాంటి సాయం అందింది, వారికి అండగా నిలిచి, ఎలా ఆదుకున్నామో, ఈ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు తప్ప మరో గత్యంతరం లేని పరిస్థితి ఎందుకొచ్చిందో వివరించారని చెప్పారు..

**1 నుంచి 10వరకు అధినేత చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన.. ప్రాజెక్టుల వద్దే బస**

రాష్ట్రంలోని ప్రాజెక్టుల దుస్థితిని తెలియజేసి, ప్రజలనుచైతన్య పరచటానికి ఆగస్టు 1 నుంచి 10 తేదీ వరకు తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రాజెక్టుల వద్దకు వెళ్లనున్నారని అచ్చెన్నాయుడు వివరించారు.. టిడిపి ప్రభుత్వంలో కళకళలాడిన సాగునీటి ప్రాజెక్టులు, రైతన్నల ముఖాలు నేడు వెలవెలబోతున్న తీరుని ఆయన ప్రజలకు వివరిస్తారని తెలిపారు.. పెన్నా నది నుంచి వంశధార వరకు రాష్ట్రంలోని అన్ని నదులపై ఉన్నప్రాజెక్టులను పరిశీలించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలముందు ఉంచనున్నారని వెల్లడించారు.. అన్ని జిల్లాలకు వెళ్లి తెదేపా హాయాంలో ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చుపెట్టి , ఎంత పూర్తిచేశాం, ఎన్ని ఎకరాలకు నీరిచ్చామనే వాస్తవాలు తెలియజేస్తారని తెలిపారు. అధికారికంగా జీవోలు ఇచ్చి మరీ జగన్ ఏ ప్రాజెక్టును ఎలా నాశనం చేశారో, రివర్స్ టెండరింగ్ డ్రామాలతో ఎలా నిర్వీర్యం చేశారో వివరిస్తారని తెలిపారు.

# గోడౌన్‌లో భారీ పేలుడు

≫ప్రాంతంలో రవి అనే వ్యక్తి బాణసంచా గోడౌన్ నిర్వహిస్తున్నాడని తెలిపారు. శనివారం ఉదయం ఒక్కసారిగా గోడౌన్‌లో భారీ పేలుడు సంభవించినట్లు చెప్పారు. ఈ పేలుడు ధాటికి పాతపేట ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. బాణసంచా గోడౌన్‌లో పేలుడు సంభవించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున అగ్నిజ్వాలలు చెలరేగాయి. పేలుడు ధాటికి గోడౌన్‌తో పాటు పక్కన ఉన్న హోటల్, ఓ ఇల్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ఈ దుర్ఘటనలో దుకాణ యజమాని రవి, అతని భార్య జయశ్రీ, కుమార్తె రితిక, కుమారుడు రితీష్, హోటల్ నిర్వాహకురాలు రాజేశ్వరితో పాటు గోడౌన్ సమీపంలోనే నివాసం ఉంటున్న ఇబ్రహీం, ఇమ్రాన్‌లతో పాటు మరొకరు మృతి చెందినట్లు తెలిసింది. మరో పదిమందికి తీవ్రగాయాలయ్యాయి. కాగా సంఘటన జరిగిన సమయంలో శిథిలాల కింద మరికొందరు చిక్కుకుపోయారు. వారిని ఫైర్ సిబ్బంది, పోలీసులు రక్షించేందుకు రంగంలో దిగారు. క్షతగాత్రులను హుటాహుటిన కృష్ణగిరి ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించి ఇళ్లు శిథిలంకావడంతో పాటు ఏడుమంది మృతి చెందిన నేపథ్యంలో సంఘటనా స్థలంలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి. పలు మృతదేహాలు ఛిద్రమయ్యాయని పోలీసులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కృష్ణగిరి జిల్లా కలెక్టర్ సరయు, జిల్లా ఎస్పీ సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. బాణసంచా గోడౌన్‌లో ఒక్కసారిగా పేలుడు సంభవించి మంటలు సమీపంలోని ఇళ్లు, హోటల్‌కు వ్యాపించాయని కలెక్టర్ తెలిపారు. పేలుడు ధాటికి మూడు ఇళ్లు, హోటల్ శిథిలమయ్యాయని పేర్కొన్నారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపడ్తామని కలెక్టర్ ప్రకటించారు. మృతదేహాలను కృష్ణగిరి ఆస్పత్రికి పంచనామా నిమిత్తం తరలించారు. కృష్ణగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిఎస్‌ఎల్‌వి సి-56 ప్రయోగం

≫ కమర్షియల్‌గా సక్సెస్ అవుతోంది. ఇప్పటికి 34 దేశాలకు చెందిన 424 ఉపగ్రహాలను కక్ష్యకు చేర్చి మన ఘనతను నిరూపించుకున్నారు. ఇదిలావుంటే షార్ నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లే ప్రయోగాల్లో ఆదివారం చేపట్టనున్నది. 90వ ప్రయోగం. 2023లో ఇది 6వ ప్రయోగం కావడం విశేషం. ఉదయం పూట ప్రయోగం ఉన్నప్పటికీ షార్ అధికారులు వీక్షకులను ఆహ్వానించారు. రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా తిలకించే అవకాశాన్ని మరోసారి కల్పించారు. ఈ ప్రయోగం సందర్భంగా శ్రీహరికోటతో పాటు సమీపంలోని అడవుల్లోనూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటు సూళ్లూరుపేట-శ్రీహరికోట మార్గంలోను తనిఖీలు నిర్వహిస్తున్నారు. షార్‌లో గత కొంతకాలంగా సింగపూర్ శాస్త్రవేత్తలు మకాంపెట్టి తమ ఉపగ్రహాల ప్రయోగ సన్నాహాల్లో ఉన్నారు. ఇస్రో కేంద్రాలకు చెందిన వివిధ డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు కూడా షార్‌లోనే ఉన్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆనవాయితీని మరచిపోకుండా సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఇది పక్కా కమర్షియల్ ప్రయోగంగా ఛైర్మన్ పేర్కొన్నారు. పిఎస్‌ఎల్‌వి రాకెట్లు ఎప్పుడూ తమకు విజయాలను అందిస్తుంటాయని, ఆదివారం జరిగే ప్రయోగం కూడా సక్సెస్ అవుతుందని ఆయన నమ్మకంగా చెప్పారు. ఆగస్టు నెలలోనే ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగం ఉంటుందని, సెప్టెంబర్‌లో గగన్‌యాన్‌కు సంబంధించిన టెస్ట్ వెహికల్ మిషన్‌ను ప్రయోగిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

**30-7-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
ద్వాదశి ఉ.06-48; త్రయోదశి తె.04-58
మూల రా.07-35
వర్జ్యం సా.06-02 ల 07-35
తిరిగి వర్జ్యం 04-41 ల
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**సింహం:** అన్ని వ్యవహారాలు సానుకూలం. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**కుంభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. అనుకున్న పనులు పూర్తవుతాయి.

**మీనం:** ఆకస్మిక ధన లాభం. శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు స్థాన చలనం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


ఊడిమూడిలంకలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

### ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**ఉమ్మడి తూర్పుజిల్లా బ్యూరో, జులై 29, ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు భారీగా వరదనీరు పోటెత్తడంతో గోదావరి నది పొంగిపొర్లుతోంది.దీంతో వైనతేయ,వశిష్ట నదీపాయలకు భారీగా వరదనీరు చేరడంతో పి.గన్నవరం నియోజకవర్గంలో పలు లంక గ్రామాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు.పి.గన్నగరం నియోజక వర్గంలోని పలుగ్రామాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా శనివారం పర్యటించి, బాధితులను పరామర్శిం చారు. పి.గన్నవరం మండలం ఊడిమూడిలంకలో గ్రామంలో వరద ముంపుబారిన పడిన గిరిజన చెంచుతెగకు చెందిన ఏడు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం,కేజీ కందిపప్పు,లీటర్ పామాయిల్, సురక్షిత త్రాగునీరు ప్యాకెట్లును పంపిణీ చేసారు. ప్రభుత్వ యంత్రాంగం కల్పిస్తున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను వరద ముంపు బాధి తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముంపు బాధిత కుటుంబాల యోగక్షేమాల గురించి ఆరా తీసిన ఆయన అధికార యంత్రాంగం హెచ్చరికలకు అనుగుణంగా రక్షణ పొందాలని సూచించారు.

అలాగే లంకల గన్నవరంలో వరద బాధితుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంను కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు.క్రమంగా వరదనీరు పెరుగుతున్న కారణంగా స్థానిక నివాసితులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని,బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సహాయ,సహకారాలు అందించాలన్నారు.అదేవిధంగానాగుల్లంక గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మామిడికుదురు మండలం అప్పన పల్లిలో వరదనీటిలో మునిగిన కాజ్వేను పరిశీ లించారు. నీటి ప్రవాహంలోకి ఎవ్వరినీ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,కాజ్వేను దాటేందుకు ఏర్పాటు చేసిన ట్రాక్టర్లను వినియోగించుకోవాలని స్థానికులు సూచించారు.ఆయనవెంట కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, పారిశుధ్య విభాగం ఎస్.ఇ.సిహెచ్.ఎన్.వి. కృష్ణా రెడ్డి, డిఇ పద్మనాభం, పి.గన్నవరం మండలం ప్రత్యేక అధికారి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి టి.వెంకటేశ్వర్లు, తహశీల్దారు రవీంద్రనాథ్ టాగూర్, ఎంపీడీఓ ఎం.భారతిలు ఉన్నారు.అలాగే ఉమ్మడి తూర్పుజిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు,అమలాపురం పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జి గంటి హరీష్‌మాధూర్‌లు అయినవిల్లి మండలంలో వరద నీటిలో మునిగిన వెదురు బిడియం కాజ్వేను పరిశీలించారు.అలాగే అంబాజీ పేట మండలంలోని వైనతేయ నదీ పరివాహక ప్రాంతాలలోని వాకలగరువు, తొండవరం, నందంపూడి గ్రామాల్లో వరదనీరు పెరగడంతో స్థానిక ప్రజలు అప్రమత్తమవుతున్నారు.



## అప్రమత్తంగా ఉండాలి

### - మంత్రి విశ్వరూప్

**అమలాపురం,జులై 29, (ప్రభాతవార్త):** వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ సూచిం చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రులో వరద ప్రభావిత ప్రాంతంలో మంత్రి పర్యటించారు. గ్రామ పంచాయతీ పరిధిలో పల్లిపాలెం రేవు వద్ద గోదావరి వరద ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. అదేవిధంగా వరద బాధితులకు పునరావాస కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భోజనాల తయారీని వసతులను కూడా ఆయన పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులను ఆరా తీశారు. మంత్రి వెంట ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారాంతంలో తిరుమలలో తగ్గిన భక్తులు

**తిరుమల,జులై 29 ప్రభాతవార్తప్రతినిధి:** ఉభయ తెలుగురాష్ట్రాల్లో భారీ వర్షాల కారణంగా తిరుమలలో భక్తులు తగ్గుముఖం పట్టారు. వారాంతం వరుసగా శని, ఆదివారాలు సెలవులు వచ్చినా తిరుమలకొండపై శనివారం సాధారణంగా భక్తులు ఉన్నారు.సర్వదర్శనం 8గంటల్లోపే భక్తులకు కల్పించేలా టిటిడి చూస్తోంది. శనివారం ఉదయం 7గంటలకు వైకుంఠంలో 10కంపార్టు మెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శనానికి 10 గంటలు సమయం కేటాయించారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది.సర్వదర్శనానికి 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడుగంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## విజయవాడలో నేడు జిల్లా స్థాయి ధార్మిక కథల పోటీలు

**తిరుమల, జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానమ్ హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలో జిల్లా స్థాయి రామాయణ, మహాభారత, భాగవత ఇతిహాసాల మీద విద్యార్థులకు కథలుచెప్పే పోటీలు నిర్వహిస్తున్నారు. విజయవాడ ఏలూరురోడ్డులోని చుట్టుగుంట సెంటర్‌లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న లైన్స్‌క్లబ్ ఆఫ్ ఈస్టు కళ్యాణమండపంలో ఉదయం 9గంటలకు కథల పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో మొదటి విభాగంలో 1నుంచి 5వ తరగతి విద్యార్థులకు, రెండవ విభాగంలో 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు పోటీలు జరగనున్నాయి. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేస్తారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎన్టీఆర్ జిల్లా టిటిడి జిల్లా ధర్మప్రచార పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ -7032255499 నంబర్‌కు సంప్రదించాలని టిటిడి తెలిపింది.

## ఆగస్టు 1న మైలవరంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

**తిరుమల, జులై 29 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని కోదండ రామాలయంలో ఆగస్టు 1వతేదీ మంగళవారం ఉదయం 9గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నారు. వైశాఖ, మాఘ, కార్తీక మాసాల్లో ఏకాదశి, పౌర్ణమిరోజు సత్యనారాయణస్వామి వ్రతం ఆచరించిన విశేష శుభాలు ఫలితాలు సిద్ధిస్తాయని పురాణాల కథనం. సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొనదలచని గృహస్థభక్తులు 9000947974,9398418266 నంబర్లను సంప్రదించాలి.

# గ్రీన్‌ప్యానెల్ ద్వారా రూ.2కోట్ల మొక్కలు పంపిణీ



రౌతుసూరమాలలో ఉన్న గ్రీన్‌ప్యానల్ పరిశ్రమ ఇదే

### రైతుల నుంచి ప్రత్యక్ష కొనుగోలు

**తొట్టంబేడు, జులై 29 ప్రభాతవార్త:** పరిశ్రమలు కేవలం ఉపాధికోసమే కాకుండా రైతుల సంక్షేమానికి, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటుందని గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. మండలంలోని రౌతుసూరమాల గ్రామం సమీపంలో సుమారు రూ.758.15కోట్ల పెట్టుబడితో ఇంటీరియర్ వర్క్స్, ఫర్నిచర్ తయారీ రంగంలో పేరుపొందిన గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ ఏర్పాటుచేసింది. ఈపరిశ్రమలో మీడియం డెన్సిటీ ఫైబర్‌బోర్డు తయారీ ప్లాంటు ఏర్పాటు చేయడం ద్వారా పలువురికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. దేశంలోని గుజరాత్, నాగాలాండ్, ఉత్తరాఖండ్ తదితర చోట్ల తమ ఉత్పత్తుల తయారీ యూనిట్లు కలిగి ఉన్న ఈసంస్థ తన రెండవ మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డు తయారీ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు ఏప్రిల్‌లో ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈపరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 225మందికి, పరోక్షంగా 350మందికి ఉపాధి అవకాశాలు కలుగడంతో పాటు మరింతమందికి ఉపాధికల్పిస్తోంది. పరిశ్రమలో రోజుకు 1200క్యూబిక్ మీటర్ల ఎండీఎఫ్ బోర్డు తయారీ సామర్థ్యం కలిగిన ప్లాంటును నెలకొల్పారు. పరిశ్రమకు నీటి సౌకర్యాన్ని కూడా మండలానికి వరంగాఉన్న తెలుగుగంగ కాలువ నుంచి నీటిని అందిస్తోంది. పారిశ్రామికంగా గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ ముందంజలో ఉందనడంలో సందేహం లేదు. అంచెలంచెలుగా అభివృద్ధి చెందిన పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు ఉపాధి కల్పిస్తోంది. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే కాకుండా సేవా కార్యక్రమాలు కూడా చేపట్టింది. ఇందులో భాగంగా రౌతుసూరమాల గ్రామంలో వాటర్‌ప్లాంటు, పాఠశాలకు బెంచీలు, చిన్నారులకు అవసరమైన విద్యాసామగ్రిని అందించడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతోంది.

**రైతుల నుంచి ప్రత్యక్ష కొనుగోలు..**

పరిశ్రమలు కేవలంతమ ఉత్పత్తులకే కాదని రైతులకోసం, సమీపంలోని గ్రామాల అభివృద్ధికోసం ముందుందని యాజమాన్యం తెలిపింది. రౌతుసూరమాల గ్రామంలో ఉన్న గ్రీన్‌ప్యానెల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యాజమాన్యం గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతిష్టాత్మకమైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిందని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా యాజమాన్య నిర్వాహకులు మాట్లాడుతూ ఈ మొక్కలునాటే కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుంచి గ్రీన్‌ప్యానెల్ యాజమాన్యం యొక్క టెక్నికల్ పరిజ్ఞానంతో బీడు, బంజరు, ఇసుక మరియు ఎర్రనేలలు సునాయాసంగా పెరిగే క్లోనింగ్ పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసిన కాండం నిటారుగా పక్క కొమ్మ లేకుండా అతి తక్కువ పెట్టుబడితో ఎక్కువ కలప దిగుబడినిచ్చే నీలగిరి మొక్కలను కంపెనీ నుంచి ఐదు కిలోమీటర్లు పరిధి దాటిన రైతులందరికీ 'సబ్సిడీ' పద్ధతిలో మరియు ఐదు కిలోమీటర్లు పరిధిలో ఉన్న రైతులందరికీ ఉచితంగా అందిస్తుందన్నారు. కంపెనీ నుంచి 100కి.మీ పరిధిలో ఉన్న గ్రీన్‌ప్యానెల్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఖాళీగా ఉన్న వృదా భూములను సాగులోకి తీసుకురావడం ద్వారా కుటుంబ వలసలను తగ్గించడంలో ఫారమ్ ఫారెస్ట్రీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. మరిన్ని మెరుగైన సేవలను రైతులకు అందించేందుకు కంపెనీ ఓ ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి అర్హత సాధించిన సిబ్బం దిని నియమించి వారి ద్వారా రైతులందరికీ సకాలంలో క్లోనింగ్ పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసిన జామాయిల్/తైలం మొక్కలను అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పునాదులు వేస్తుందన్నారు. అంతేకాకుండా కంపెనీ తరపున సామాజిక కార్యక్రమాలు చేస్తుందన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అమలు చేయబడుతున్నాయన్నారు. ఈఏడాది గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ ద్వారారూ.2కోట్లు అధిక దిగుబడిగల యూకలిప్టస్ క్లోనల్ మొక్కలను సరఫరా చేశామని మరియు ఉద్యోగులు నాటడానికి ముందు మరియు నాటిన తర్వాత రైతులకు సలహాలను అందిస్తున్నామని కంపెనీ యాజమాన్యం పేర్కొంది.

# నల్లమల, శేషాచల అభయరణ్యాల మధ్య కారిడార్

### పెద్దపులుల రాకకు మార్గం సుగమం: రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి




**తిరుపతి,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నల్లమల, శేషాచల అభయారణ్యాలను కలుపుతూ కారిడార్ ఏర్పాటుతో నల్లమలలో ఉన్న పెద్దపులులు ఇక్కడకు రావడానికి వీలుంటుందని, చిరుతలు,పెద్దపులులు ఉండే విధంగా ఏర్పాటుతో అటవీసంరక్షణకు దోహదపడుతుందని రాష్ట్ర అటవీ భూగర్భగనుల శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మనరాష్ట్రం పులుల సంరక్షణలో గణనీయంగా అభివృద్ధి సాధించిందని, శేషాచల నల్లమల అభయరణ్యాలను కలుపుతూ కారిడార్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. శనివారం 50వ గ్లోబల్ టైగర్ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి ఎస్వీ జంతుప్రదర్శనశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, పిసిసిఎఫ్ మధుసూధన్‌రెడ్డి, అడిషనల్ పిసిసిఎస్ శాంతిప్రియపాండే, సిసిఎఫ్ నాగేశ్వర రావు, జూపార్కుక్యూరేటర్ సి.సెల్వంతో కలసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

2010లో 45పులులుఉండగా నేడు80కిపైగా ఉన్నాయన్నారు.పులులు పెరగడం వల్ల అటవీసంపద దోచుకునే వారికి భయం ఉంటుందన్నారు. గత 12సంవత్సరాల ముందు అటవీశాఖా మంత్రిగా ఉన్న సమయంలో పులుల లెక్కింపుకు శ్రీశైలంలో చిన్నపాటి లాబ్‌పింగర్ ఆధారంగా చేసేవారని, ఇప్పుడు శాస్త్రీయంగా ఖచ్చితంగా లెక్కించడానికి స్టిల్,వీడియో,డ్రోన్ వంటి కెమెరాలు ఉన్నాయన్నారు. శేషాచలంఅడవుల్లో నేడు పెద్దపులులు లేవని, అయితే మామండూరు గెస్ట్ హౌస్‌లో బ్రిటీష్‌వాళ్లు పెద్దపులిని వేటాడినట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు.

# న్యాయవాదులకు నిరంతర అధ్యయనం అవసరం




### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శివసాయి

**విజయనగరం, జులై 29 ప్రభాతవార్త :** న్యాయవాదులకు నిరంతర అధ్యయనం అవసరమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శివసాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జిల్లా బార్‌అసోసియేషన్ సహకారంతో స్థానిక తోటపాలెం సాయి బాలాజీ పంక్షన్ హాల్‌లో వివిధ న్యాయపరమైన అంశాలపై న్యాయవాదులకు శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ శివసాయి మాట్లాడుతూ కొత్త చట్టాలు, కొత్త కొత్త తీర్పులపై న్యాయవాదులు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు ఈ అంశంపై దృష్టి పెట్టాల్సి ఉందని సూచించారు. సీనియర్ న్యాయవాదులు తాము సముపార్జించిన అనుభవాన్ని, జ్ఞానాన్ని ఇతురులతో పంచుకోవాలని కోరారు. న్యాయవాదులకు శనివారం సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ, కొత్త చట్టాలు,కొత్త కొత్త తీర్పులపై న్యాయవాదులు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా యువ న్యాయవాదులు ఈ అంశంపై దృష్టి పెట్టాల్సి ఉందని సూచించారు. సీనియర్ న్యాయవాదులు తాము సముపార్జించిన అనుభవాన్ని, జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోవాలని కోరారు. న్యాయవాదులకు అవగాహన కల్పించే లక్ష్యంతో సెమినార్ల నిర్వహణలో దేశంలోనే అంధ్రప్రదేశ్, మహారాష్ట్ర బార్‌కౌన్సిళ్లు అత్యంత చురుకైన పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు. ఇలాంటి సెమినార్‌లను తరుచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. సెమినార్‌లను సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదులను కోరారు. హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ దుపవేల వెంకటరమణ మాట్లాడుతూ సెమినార్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇటువంటి సెమినార్‌లను తరుచుగా నిర్వహించాని కోరారు.

ప్రతీరోజూ వివిధ కోర్టుల్లో సరికొత్త తీర్పులు వస్తుంటాయని, వాటిపై దృష్టి పెట్టాలని, అధ్యయనం చేయాలని సూచించారు. జడ్జిలుగా ఎంపికయ్యేవారిలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల న్యాయవాదుల సంఖ్య తక్కువగా ఉంటోందన్నారు. వీరు తమ ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. దీనికోసం ఆంగ్ల దినపత్రికలను క్షణ్ణంగా చదవాలని చెప్పారు. న్యాయవాదులు తమ దగ్గరకు వచ్చే కక్షిదారుల నుంచి పూర్తి సమాచారాన్ని తీసుకోవాలని సూచించారు. రాష్ట్రబార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లా కళలకు పుట్టినిల్లు అని, న్యాయవాదుల్లో కూడా ఎతో మంది కళాకారులు ఉన్నారన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ న్యాయపరమైన అంశాలపై సంపూర్ణ అవగామన కలిగించేందుకు ఇటువంటి సెమినార్‌లు దోహదం చేస్తాయన్నారు. యువ న్యాయవాదులకు,న్యాయ విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీనియర్ న్యాయవాదుల నుంచి కూడా యువ న్యాయ వాదులు ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ చీకటి మానవేందర్‌నాద్‌రాయ్, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. కార్యమ్రంలో పలువురు జిల్లా న్యాయ మూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు, వివిధ బార్ అసోసియేషన్ల నాయకులు, ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు, పెద్దసంఖ్యలో జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.



## వర్షాభావ పరిస్థితులు నెలకొన్న జిల్లాల్లో ప్రత్యామ్నాయ పంటలు

# సాగుచేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

**విజయవాడ, జులై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వర్షాభావ పరిస్దితులు నెలకొన్న ఆరు జిల్లాల్లో ప్రత్యామ్నయ పంటలు వేసుకునేందుకు వీలుగా కంటిజ్జెన్సీ ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వరద,కరువు పరిస్థితులపై శనివారం విజయవాడ లోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ఆయన వ్యవసాయ,పశు సంవర్ధక, మత్స్య, ఉద్యావన, పట్టు పరిశ్రమలశాఖలతో అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్దితుల కంటిన్సీ ప్రణాళిక అమలకు సంసిద్దంగా ఉండాలని ఆదేశించారు.అదే విధంగా అధిక వర్షాలు కారణంగా వరి నారుమడులు దెబ్బతిన్న రైతులకు స్వల్పకాలంలో దిగుబడినిచ్చే విత్తనాలు సరఫరాకు కుడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు పశుగ్రాసం సరఫరా చేయడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంలో వ్యవసాయ,పశుసంవర్ధక, మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ రాష్ట్రంలో ఖరీప్‌లో మొత్తం 34,39లక్షల హెక్టార్లు సాధారణ విస్తీర్ణంగా నిర్ధణయించగా ఇప్పటి వరకు 9.22లక్షల హెకార్డుల్లో వివిధ పంటలు వేసారని తెలిపారు.

## మొహారం శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, జులై29, ప్రభాతవార్త ప్రతినిధి :** ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహరం అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మొహరం పండుగను పురస్కరించుకొని ట్విట్టర్ వేదికగాను,ఒక ప్రకటనపరంగాను ఆయన స్పందిస్తూ... "ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహరం. పవిత్ర యుద్ధంలో వీర మరణం పొందిన ఇమాం హుస్సేన్ త్యాగం వెలకట్టలేనిది. ఈ పవిత్రమైన సంతాప దినాలు (పీర్ల పండుగ) రాష్ట్రంలో హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. మొహరం పండుగ భారతీయ జీవన విధానంలోని భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమన్నారు. హిందువుల సైతం పీర్ల పండుగలో పాల్గొంటారన్నారు. భారత దేశంలో మనం జరుపుకునే పండుగలన్ని మతాలకతీతంగా ఉండటం ఆదర్శనీయమన్నారు.త్యాగాలకు ప్రతీకమైన మొహరం ప్రతి ముస్లింకు అత్యంత శ్రద్దతోకూడిన పండుగన్నారు.ఈ పండుగ సందర్భంగా ఇస్లామ్ మతాన్ని ఆచరించే ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. మానవతా విలువలను పెంపోందించే. పెద్దలను గౌరవించమని ప్రభోదించే ఈ పండుగ అందరికి ఆదర్శనీయం కావాలన్నారు.

ఈ పండుగను ముస్లిములు నెల రోజుల పాటు పాటిస్తారు.పెద్దలను స్మరించుకుంటారు.వీరులకు నివాళులర్పిస్తారు.

# అక్రమ రవాణా బాధిత మహిళలకు ఆర్థిక, సామాజిక సాధికారత అందించాలి

### అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో 'విముక్తి' నాయకులు



అక్రమ మానవ రవాణా వ్యతిరేక దినోత్సవంలో 'విముక్తి' నాయకులు

**విజయవాడ,జులై29,ప్రభాతవార్తప్రతినిధి:** మానవ అక్రమ రవాణా, వ్యాపారలైంగిక దోపిడికి గురైన బాధితులను పునరావాసం, సాధికారత పేరుతో జైళ్లనుతలపించే 'షెల్టర్ హోమ్"లో నెలలు, సంవత్సరాలు తరబడి నిర్బందించకుండా వారికి 'కమ్యూనిటి ఆధారిత పునరావాసాన్ని' కల్పించి ఆర్థిక,సామాజిక సాధికారతను అందించాలని అక్రమ రవాణా బాధితుల రాష్ట్ర వేదిక "విముక్తి" అధ్యక్ష,కార్యదర్శులు అపూర్వ, పుష్ప రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.'ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం' నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి అక్రమ రవాణా బాధితులు అందరిని, ఒక్కరిని కుడా ఒదలకుండా మద్దతు ఇవ్వాలనే నినాదంతో ఈ అక్రమ మానవ రవాణా వ్యతిరేక దినోత్సవంను ప్రకటించాయన్నారు.ఈ సందర్భంగా నైనా బాధిత మహిళలుయ అందరికి కమ్యూనిటి ఆధారిత పునరావాసం కల్పించి, నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు విముక్తి నాయకులు తెల్పారు.2015 నుంచి 2021 వరకు జాతీయ నేర గణాంకాల శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో సుమారు 2500 మంది బాధితులను అక్రమ రవాణా నుంచి విముక్తి కలిగించారన్నారు.అయితే వారిలో 15మందికి మాత్రమే నల్సా పథకం కింద నిర్భయ ఫండ్ ద్వారా నష్టపరిహారం అందిందన్నారు.అదే విధంగా 2500 మందిలో కనీసం 20శాతం మందికి జీవో నెం1/2003 కింద సామాజిక హక్కులతో పాటు, పునరావాస పథకాలు అందించడంలో ప్రభుత్వ విఫలమైందన్నారు.

అక్రమ రవాణా భాధిత మహిళలను పునరావాసం. కౌన్సిలింగ్, వృత్తి శిక్షణలు పేరుతో జైళ్లను తలపించే షెల్టర్ హోమ్‌లో నెలలు, సంవత్సరాలు నిర్భందించి ఒక టైంటెబుల్‌ను అనుసరించాలని బాధితులు కోరుకోవడం లేదన్నారు.ఇందుకు ప్రతిగా బాధితుల హక్కులు గౌరవిస్తూ వారికి కమ్యూనిటి ఆధారిత పునరావాస: పాలసీని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలని విముక్తి అధ్యక్షురాలు అపూర్వ కోరారు.

# నేటి నుంచి రైల్వే అభివృద్ధి పనులు

### పలు రైళ్లు రద్దు..

**గుంతకల్లు రైల్వే, జులై 29 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ డివిజన్ పరిధిలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను ఈనెల 30వ తేదీ (నేటి నుంచి) రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నంబర్ 07596 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఆదివారం నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు రద్దు చేశారు. నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నంబర్ 07593 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 31వ తేదీ సోమవారం నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు రద్దు చేశారు. డోన్డు నుంచి నిజామాబాద్‌కు వెళ్లే నంబర్ 11409 ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 31 నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు, నిజామాబాద్ నుంచి పంఢార్‌పూర్‌ల మధ్య తిరిగే నంబర్ 01413 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 1 నుంచి ఆగస్టు 7వ తేదీవరకు, ముద్ఖేడ్- నిజామాబాద్- ముద్ఖేడ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఆగస్టు 1, కర్నూల్ నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరే నంబర్ 17024 తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయం కంటే గంటన్నరపాటు ఆలస్యంగాను, ఆగస్టు 2,3,6 తేదీల్లో గుంతకల్లు నుంచి బోధన్‌కు బయలుదేరే నంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు నిర్ణీత సమయం కంటే రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరుతుందని రైల్వే వర్గాల సమాచారం.

## పలు ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జులై 29 ప్రభాతవార్త :** రైల్వేశాఖ ప్రస్తుతం వివిధ ప్రాంతాలకు నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం షోలాపూర్ నుంచి తిరుపతికి బయలుదేరే నంబర్ 01437 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 28 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి షోలాపూర్‌కు బయలుదేరే నంబర్ 01438 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు పొడగించారు. వీటితోపాటు ప్రతి శుక్ర, ఆదివారాల్లో పూణే నుంచి అమ్రావతికి బయలుదేరే నంబర్ 01439 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి శని, సోమవారాల్లో అమ్రావతి నుంచి పూణేకు బయలుదేరే నంబర్ 01440 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ 30 వరకు, ప్రతి మంగళ, బుధవారాల్లో షోలాపూర్-ముంబై ఎల్‌టీటీ-షోలాపూర్‌ల మధ్య తిరిగే నంబర్ 01435/36 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ 27 వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

గత కొన్ని రోజులుగా వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మొన్నటి వరకూ నార్త్‌లో, ఢిల్లీలో భారీ వర్షాలు రాగా, అక్కడి ప్రజలు పడరానిపాట్లు పడ్డారు. ఢిల్లీ, గుజరాత్, ఉత్తరాఖండ్‌లలో భారీవర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు సౌత్‌లో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. గత వారం రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో ఎప్పుడూ లేనివిధంగా భయానకవర్షాలు కకావికలం చేశాయి. పెద్దఎత్తున ఆస్తి,ప్రాణ, పశు, పంట నష్టం సంభవించింది. ప్రస్తుతంతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వరుణుడు శాంతించినా జల దిగ్బంధంలో గ్రామాలు, కాలనీలు, ఇళ్లు కొట్టుమిట్టాడుతున్నాయి. వర్షాలు తగ్గుముఖం పట్టినా జరిగిన నష్టాల నుండి ప్రజలు ఇప్పట్లో కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు. లోతట్టు ప్రాంతాలు, కాలనీలు వరద నీటిలో దిగ్బంధం అయ్యాయి. ఇళ్లలో ఇసుక, బురద మేటలు వేయడంతో ప్రజలు పడేఅవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వివిధ ప్రాంతాల్లో కరెంటు స్తంభాలు కూలిపోయి, చెట్లు పడిపోయి విద్యుత్ కాలనీలు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పలువురు వరద ముంపులో గల్లంతు కాగా, మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. ఇళ్లు కూలిపోవడం, వంతెనలు కుంగిపోవడం, ప్రాణ, పశు నష్టం, రోడ్లు కోతకు గురికావడం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి దయనీయంగా తయారైంది. కొన్ని రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు సుమారు 25మందివరకూ ప్రాణాలు కోల్పోయారు. ఇక పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు ఇలా వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఇప్పుడిప్పుడే వివిధపంటలను నాటిన, నాటుతున్నఅన్నదాతలకు ఈ వర్షాలు తీవ్రఆవేదనను మిగిల్చాయి. తెలుగురాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అటు భద్రాచలం నుండి ఇటుపోలవరం ప్రాజెక్టు వరకూ గోదావరి మహోగ్రరూపందాల్చి ప్రవహిస్తోంది. పాపికొండల మధ్యలో వంపులు తిరుగుతూ వయ్యారంగా ప్రవహించే గోదావరి ప్రస్తుతం వరద నీటితో ఉప్పొంగుతోంది.

# గ్రామాలను ముంచుతున్న వరదలు

సిహెచ్ వి వి రఘుబాబు

తెలంగాణలో అతి భారీవర్షాలు, వరదలు కన్నీటిని మిగిల్చాయి. జల ప్రళయానికి ఇళ్లు, కాలనీలు, గ్రామాలు, గూడేలే కాదు, పట్టణాలు, నగరాలు కూడా పూర్తిగా జలమయంగా మారాయి. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా కురిసిన భారీ వర్షాలకు ప్రధానంగా ఒక్క ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వరదల బీభత్సానికి 20మంది మృతి చెందారు. మొత్తంగా వరదలు, వర్షాలు కారణంగా రాష్ట్రంలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. గత ఐదు రోజులుగా కురిసిన వర్షాలు, వరదలతో భారీగా ప్రాణ నష్టంతో పాటు, ఆస్తి నష్టం, పంట నష్టం జరగింది. భారీగా ఎడతెరిపి లేని కుండపోత వర్షాలు, పొంగిపొర్లుతున్న నదులు, వాగులు, వంకలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వందలాది గ్రామాలను ముంచెత్తాయి. ముఖ్యంగా తెలంగాణలో కూలిపోతున్న ఇళ్లు, ప్రాణాలు కోల్పోయిన బాధితులు, కొట్టుకుపోయిన పశువులు, ధ్వంసమవుతున్న రహదారులు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, మునిగిన పంట పొలాలు, ఎటు చూసినా తీరని నష్టమే. గోదావరితీర ప్రాంత జిల్లాల్లో గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇళ్లు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. తెలంగాణలోని నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, కొత్తగూడెం, ఆంధ్రప్రదేశ్‌లోని మామిడికుదురు, అయినవిల్లి, పిగన్నవరం, ముమ్మిడివరం, కె గంగవరం, ఐ పోలవరం మండలాలు, పశ్చిమ గోదావరి పుచ్చల్లంక, రాయలంక, కనకాయలంక, అయోధ్యలంక తదితర ప్రాంతాల్లో తీవ్రత అధికంగా ఉంది. అతి భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన సంఘటనల్లో 25 మంది మృత్యువాతపడ్డారు. అలాగే వందలాది పశువులు చనిపోగా, మరికొన్ని గల్లంతయ్యాయి. వర్షాకాలం ప్రారంభమైన జూన్ 1వ తేదీ నుండి ఇప్పటి వరకూ రాష్ట్ర సగటువర్షపాతం 344.6మిల్లీ మీటర్లు కాగా, 588.5 మిల్లీ మీటర్లు రికార్డయింది. రాష్ట్రంలో భారీ వర్షాలకు పలు గ్రామాలు, కాలనీలు, ఏజెన్సీ ప్రాంతాలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ, జగిత్యాల, బోయినపల్లి తదితర ప్రాంతాల్లోని 52 గ్రామాలు వరద ముంపులో కొట్టుమిట్టాడుతున్నాయి. వివిధ ప్రాజెక్టులు, కాల్వలు, చెరువులు వంటి నీటి వనరులకు గండ్లు పడడంతో ఇళ్లలోకి సైతం వరద నీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాబాలు, చెట్లపై తలదాచుకుంటున్నారు. వరదలకు సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో తిండి, తిప్పలు లేకుండా బాధితులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా



ఉన్నాయి. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పలువురు వరదనీటిలో గల్లంతు కాగా అక్కడక్కడా మృత దేహాలు లభ్యమవుతున్నాయి. పశువులు సైతం వరదనీటిలో కొట్టుకుపోయాయి. రాష్ట్రంలోని ములుగు జిల్లా ఏటూరు నాగారం, కొండయి జలదిగ్బంధంలో ఉంది. కొండయి గ్రామాన్ని జంపన్న వాగు ప్రవాహం ముంచెత్తడంతో వరదల్లో పలువురు చిక్కుకున్నారు. ప్రాణాలు కాపాడుకునేందుకు భవనాలు, ఇళ్లపైకి ఎక్కి బాధితులు తమను ఆదుకునేవారి కోసం ఎదురు చూస్తున్నారు. రాత్రంతా భవనాలు, ఇళ్లు, చెట్లమీదే జాగారం చేశారు. జంపన్న వాగు వారద ఉధృతికి 8 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో 5 గురు మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురి ఆచూకీ కోసం గ్రామస్తులు గాలిస్తున్నారు.

గ్రామానికి వెళ్లే మార్గాలన్నీ మూసుకుపోవడంతో అధికారులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కనీసం బోట్లులో కూడా వెళ్లలేక రాత్రినుండి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు శ్రమిస్తున్నాయి. భద్రాచలంప్రాంతంలో వరదల్లో మరికొందరు చిక్కుకున్నారు. హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూటీమ్ బాధితులకు ఆహారం, మంచినీరును పంపిణీ చేస్తున్నారు. వరంగల్ 29వ డివిజన్ రామన్నపేట్‌లో మృతదేహం లభ్యమైంది. వరంగల్ జిల్లా రంగం పేట్‌లో వరద నీటిలో పలువురు చిక్కుకున్నారు. పడవ సహాయంతో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బాధితులను బయటకు తీసుకువస్తున్నారు. అలాగే జల దిగ్బంధంలోనే భూపాలపల్లి జిల్లా మొరంచపల్లి కొట్టుమిట్లాడుతోంది. ఇళ్లన్నీ మునిగిపోవడంతో సామాగ్రి మొత్తం పనికిరాకుండా పోయాయి. వరద నీటిలోదాదాపు 100కు పైగా పశువులుమృతిచెందాయి. పలు ఇళ్లలో ఇసుక, బురద మేటలు వేశాయి. హైదరాబాద్ హిమాయత్‌నగర్ స్ట్రీట్ నెంబర్ 14లో వరద నీరు భారీగా చేరింది. హన్మకొండ జిల్లా పరకాల చలివాగుకు వరద ఉధృతికి వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆత్మకూరు మండలంలో కటాక్షపూర్ చెరువు వరద పోటెత్తడంతో ములుగువైపు రాకపోకలు బంద్ అయ్యాయి. భూపాపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ వాగు ఉధృతికి మహదేవపూర్-పలిమెలమండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు మున్నేరు వాగుతో రహదారి కోతకు గురైంది. ఫలితంగా మహబూబాబాద్, నర్సంపేట్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వట్టివాగు ఉధృతికి కేసముద్రం, గూడూరు మధ్య, బయ్యారం, మొట్లతిమ్మాపురం మధ్య, పాకాల వాగు ఉధృతికి గూడూరు, నెక్కొండ మధ్య, పాకాల వాగు ఉధృతికి రాంపురం, మద్దివంచ మధ్య రాకపోకలు ఆగిపోయాయి. మరోపక్క తొర్రూరు మండలం అమ్మాపురం వద్ద కల్వర్టు తెగిపోవడంతో తొర్రూరు, నల్సంపేట్ మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. జగిత్యాల జిల్లా అనంతరం వద్ద వరద ఉధృతికి వంతెన కొట్టుకుపోయింది. వట్టివాగు, చిర్రకుంట తెంపెల్లి ఇంకా మరికొన్ని గ్రామాలమధ్య రాకపోకలు కట్ అయ్యాయి. మున్నేరు వాగు ఉధృతికి నల్లగొండ వద్ద హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే వాహనాలు దారి మళ్లిస్తున్నారు. నార్కట్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో వాటిని దారి మళ్లించారు. ఖమ్మం జిల్లా జలగంనగర్ వద్ద మున్నేరులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఖమ్మంజిల్లాలో దాదాపు 4వేల మంది బాధితులను, కొత్తగూడెం జిల్లాలో 3,500మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా ఎడతెరిపిలేని వర్షాలు రైతన్నలను అతలాకుతలంచేశాయి. ఈ వర్షాలకు దాదాపు 7.50 లక్షల ఎకరాల్లోని వరి, పత్తి, మిర్చి, సోయాబీన్, కంది, కూరగాయల తోటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో4లక్షల ఎకరాల్లో పత్తి, 1.50లక్షల ఎకరాల్లో వరి, 25 వేల ఎకరాల్లో కంది, 15 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 15 వేల ఎకరాల్లో వేరుశనగ, 5 వేల ఎకరాల్లో పెసర, 15 వేలఎకరాలలో కూరగాయల తోటలు వరద ముంపునకు గురయ్యాయి. దెబ్బతిన్న వరిపంటలో 72 వేలఎకరాలు నాట్లు వేసినవి ఉన్నాయి. వరదలకు అధిక శాతం పైరు కొట్టుకుపోగా, మిగిలిన చోట్ల ఇసుక, బురద మేటలువేశాయి. వరద ముంపునకు గురయిన పంటనష్టం సుమారు 610 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ప్రధానంగా ప్రాజెక్టులు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతాలు తదితర చోటన పంట చేలు నీట మునిగాయి. కాగా ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో పంట నష్టాలకు సంబంధించి పరిహారం వచ్చే అవకాశాలు లేకుండా పోయాయి. ఇటీవలే విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానుతున్నాయి. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం 4 లక్షల రూపాయలు పరిహారంగా ప్రకటించింది. ●

# 'రెడ్ డైరీ' రహస్యం?

రాజస్థాన్

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికలొస్తున్నాయంటే ఎన్నెన్నో సంచలనాలు కూడా సంభవిస్తూంటాయి. రాజస్థాన్‌లో ఇప్పుడు అటువంటి వాతావరణమే కనిపిస్తోంది. రాజకీయం కొత్త రంగులద్దుకొంటోంది. అసలే రాజేష్ పైలట్‌తో 'నువ్వా నేనా' అనుకొనే పరిస్థితిలో ఉన్న ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ ఇప్పుడు మరికొందరు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుండే సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అటువంటి వారిలో ఒకరు రాజేంద్రసింగ్ గుడా. వారం రోజుల క్రితం ఆయన ముఖ్యమంత్రిపై కొత్త ఆరోపణలు చేయడంతో అవి శాసనసభలో తీవ్ర గందరగోళ వాతావరణాన్ని సృష్టించాయి. ఒక దశలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తన్నుకొన్నారు, చొక్కాలు చించుకొన్నారు. చివరికి మార్షల్స్ చేత బయటకు గెంటివేయించుకొన్నారు. గత సోమవారం (24,జులై) రాజస్థాన్ అసెంబ్లీలో రగిలిన రచ్చను చూస్తే అది అసెంబ్లీనా, లేక మేకల సంతా అనిపిస్తుంది. రాజేంద్ర సింగ్ గుడా తనతో తెచ్చిన ఓ 'ఎర్ర డైరీ'ని సభలో ప్రదర్శిస్తూ 'గెహ్లోట్ జాతకం ఈ డైరీలో ఉంది. ఆయన చేసిన అక్రమాలకు ఈ డైరీయే సాక్ష్యం. దీనిలో ఉన్నవి చదివితే గెహ్లోట్ ఎలాంటి వాడో మీకే తెలుస్తుంది. ఆయన జైలుకి వెళ్లక తప్పదు' అంటూ పూనకం వచ్చిన వాడిలా ఊగిపోయాడు. ఈ డైరీలో ఏంఉందో అందరికి చెప్పేస్తానన్నాడు. ఆయన అలా అనేసరికి ఆ 'రెడ్ డైరీ' రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జాతీయ ఛానళ్లన్నీ బ్రేకింగ్‌లు వేసేసరికి రాజస్థాన్‌లో ఏదో జరిగిపోతోంది, ఆ డైరీలో కొంపలు ముంచే విషయాలేవో ఉన్నాయనే అంతా అనుకున్నారు. గుడా అలా అనగానే మిగిలిన కాంగ్రెస్ సభ్యులంతా ఒక్క ఉదుటున అతడి దగ్గరకు వచ్చి డైరీని లాక్కోవడానికి ప్రయత్నించారు. అది ఎవరికి అందకుండా గుడా దాచేయడం, ఎలాగైనా దాన్ని లాక్కోవాలని మిగిలిన వారు ప్రయత్నించడం, ఈ గలభా చాలాసేపే కొనసాగింది. ఈలోగా స్పీకర్ గుడాను బయటకు పంపివేయమని మార్షల్స్‌ను ఆదేశించడంతో అసెంబ్లీలో సద్దుమణిగింది కానీ, వెలుపల గందరగోళం కొనసాగింది. గుడా బయటకు వెళ్లగానే మీడియా వారిని పిలిచి జరిగిందంతా చెప్పడం, మళ్లీ ఆ రెడ్ డైరీని చూపడంతో అది కూడా దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. గుడా నోరు నొక్కేయడానికి గెహ్లోట్ అనుచరవర్గం చాలా ప్రయత్నించింది కానీ అతడు మరింతగా రెచ్చిపోయాడు. వారం రోజులుగా రోజుకో సంచలన ప్రకటనతో గుడా అందరిని ఆకర్షిస్తూనే ఉన్నాడు. అయితే ఆ రెడ్‌డైరీలో ఏముందనే విషయం మాత్రం వివరించకుండా అందరినీ ఊరిస్తున్నాడు. నిజానికి ఆ డైరీ అతడు రాసింది కాదు. గెహ్లోట్ రాసుకున్నదీ కాదు. ఆర్టీడీసి చైర్మన్‌గా ఉన్న ధర్మేంద్రరాథోడ్ అనే నాయకుడు రాశాడు. అతడు గెహ్లోట్‌కు అత్యంత సన్నిహితుడు. ముఖ్యమంత్రిగా గెహ్లోట్ ఏం చేసేవారో, ఎలా వ్యవహరించేవారో అన్నీఅతడికి బాగాతెలుసు. అంతలా తెలిసి ఉండడంతో, గెహ్లోట్‌కు చెందిన అనేక విషయాలు అతడు దానిలో రాసుకున్నాడు. మూడు సంవత్సరాల క్రితం 2020జులైలో ఇడి అధికారులు ధర్మేంద్ర నివాసాన్ని సోదా చేసినప్పుడు ఆ రెడ్‌డైరీ బయటపడింది. ఆ సమయానికి అక్కడే ఉన్న గుడా ఆ డైరీలోని కొన్ని పేజీలను సెల్‌ఫోన్ కెమెరాతో ఫొటో తీశాడో, లేక ఆ డైరీ పేజీలను చించి తెచ్చాడోగాని సరిగ్గా అలాంటి డైరీనే ఇప్పుడు ప్రదర్శిస్తున్నాడు. ఆ డైరీని తాను ఎవరికీ తెలియకుండా ధర్మేంద్ర ఇంటి నుంచి తెచ్చాననీ, దానిలోని పేజీలను చదువుతుంటే గెహ్లోట్ నిజస్వరూపం అర్థమయిందనీ చెబుతున్నాడు. గుడా వద్ద ఉన్న డైరీ ఒరిజినలా, డూప్లికేటా అనే సందేహం కూడా కాంగ్రెస్ వారిలో ఉంది. అది ఒరిజినల్ అయితే ఇంకా ప్రమాదం. డూప్లికేట్ అయితే ఒరిజినల్ ఎక్కడ ఉందో కనిపెట్టవలసిన అవసరం వారికి ఉంది. ఈ మొత్తం వ్యవహారంలో మరికొందరు పేర్లు కూడా బయటికి వస్తున్నాయి. మాజీ డిప్యూటీ సిఎం అయిన సచిన్ పైలట్ గెహ్లోట్‌తో విభేదించి సొంత అజెండా ప్రకటించినప్పటి నుంచి గెహ్లోట్‌కు ఆయన పక్కలో బల్లెంలా మారాడు. ఆ సందర్భంగా తలెత్తిన సంక్షోభంలో తనను తాను రక్షించుకోవడానికి గెహ్లోట్ కొందరు బిజెపి ఎమ్మెల్యేలకు పెద్ద మొత్తంలో డబ్బు ముట్టచెప్పారనీ, ఆ వివరాలన్నీ అందులో ఉన్నాయనీ విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. గెహ్లోట్‌తో పాటు ఆయన కుమారుడు వైభవ్ గెహ్లోట్ పేరు కూడా ఆ రెడ్‌డైరీలో ఉన్నదిట. వైభవ్ స్వయంగా వెళ్లి డబ్బు ఆ ఎమ్మెల్యేలకు ఇచ్చివచ్చాడనీ, ఆ వివరాలన్నీ దానిలో ఉన్నాయనీ తెలుస్తోంది. అవే నిజమైతే ఆ వివరాలు బయటపడితే గెహ్లోట్ పెద్ద ప్రమాదంలోనే చిక్కుకొంటారు. పదవి పోవడంతో పాటు, చట్టపరమైన శిక్షను కూడా ఎదుర్కోనవలసి వస్తుంది. అందుకే ఆయన కంగారు. ఆ డైరీ ప్రజల్లోకి వెళ్లకుండా చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తున్నారు. దీనిని అవకాశంగా తీసుకోవాలని బిజెపి కూడా గట్టి వ్యూహమే పన్నుతోంది. రెడ్ డైరీ అంశాన్ని వాడుకొని ఎన్నికల ప్రచారంలో గెహ్లోట్ ప్రతిష్టను దెబ్బతీయాలన్నది బిజెపి వ్యూహం. రాష్ట్రంలో మహిళలపై లైంగికదాడులు పెరగడానికి కారణాలు కూడా ఆ డైరీలో ఉన్నాయని కూడా గుడా అంటున్నాడు. ప్రభుత్వ రహస్యాలు అనేకం ఆ డైరీ ద్వారా తనకు తెలిసాయనీ, వాటిని ఏదో ఒకరోజు బయటపెడతాననీ గుడా బెదరిస్తుండడంతో కాంగ్రెస్ నేతలు దిక్కుతోచని స్థితిలో కనిపిస్తున్నారు. కొన్ని నెలల్లో ఎన్నికలు సమీపిస్తుండగా రేగిన ఈ వివాదం ఎటు తిరిగి ఎటు వెళ్తుందోనని అంతా ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఏదిఏమైనా ఈ ఉదంతం గెహ్లోట్‌ను మరింత సంక్షోభంలోకి నెట్టి వేసిందనే చెప్పాలి. దీని నుంచి బయటపడేందుకు ఆయన ఎటువంటి వ్యూహం అనుసరిస్తారో చూడాలి. ●



రాజేంద్రసింగ్ గుడా

# మళ్లీ సైనిక కుట్ర

నైగర్

గన్ని మోహన్

సైనిక కుట్రలతో కునారిల్లుతున్న నైగర్‌లోని ప్రజాస్వామ్యం మరోసారి అదే కుట్రలకు బలైపోయింది. మహ్మద్ బజౌమ్ సారధ్యంలో రెండేళ్లుగా సాగుతున్న ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసి ప్రెసిడెన్షియల్ గార్డ్స్ జనరల్ ఒమర్ టియానీ అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ప్రపంచాన్ని నివ్వెరపరచింది. సైనిక కుట్ర జరగడం నైగర్‌కు కొత్తకాకపోయినా, అధికారాన్ని సైనిక పాలకులు కైవసం చేసుకొన్న తీరును ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలన్నీ ఖండిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ గ్యుటెరెస్ కూడా నైగర్‌లో తక్షణమే ఎన్నికలు జరిపించాలంటూ సైనికులకు సూచించారు. అయితే తిరుగుబాటు నాయకుడైన టియానీ సామాన్యుడు కాదు. తిరుగుబాటుకు సైన్యం కూడా మద్దతు ప్రకటించడంతో టియానీ విర్రవీగిపోతున్నాడు. ఫ్రాన్స్‌కు వలసదేశంగా ఉన్న నైగర్‌కు 1960లో స్వాతంత్ర్యం లభించింది కానీ, ప్రజాస్వామ్య బద్ధమైన ప్రభుత్వం 2021 దాకా ఏర్పాటు కాలేదు. ఎప్పుడూ ఏదో ఒక సంక్షోభమే. చివరికి రెండేళ్లక్రితం మహ్మద్ బజౌమ్ నాయకత్వంలో తొలిసారి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఆ ప్రభుత్వాన్ని కూడా కూలదోసేందుకుఅప్పటి నుంచే ప్రయత్నాలు కూడా ఆరంభమయ్యాయి. గత బుధవారం (26, జులై) ప్రెసిడెన్షియల్‌గార్డ్స్ సభ్యులు అధ్యక్షుడు బజౌమ్ నివాసాన్ని చుట్టుముట్టడంతో మొత్తం దేశమంతా అట్టుడికిపోయింది. కొన్నిచోట్ల వీధిపోరాటాలు కూడా మొదలయ్యాయి. ఈ ముట్టడికి రెండునెలల ముందునుంచే కుట్ర అమలుకు కార్యాచరణ మొదలయింది. ఒమర్ టియానీ మద్దతుదారులు దేశంలోని కీలక ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తెచ్చుకోవడం ఆరంభించారు. అప్పుడే అందరిలో అనుమానాలు మొదలయ్యాయి. టియానీని బాధ్యతల నుంచి తప్పించేందుకు అధ్యక్షుడు ప్రయత్నిస్తున్నారనే వార్తలు రావడంతో హఠాత్తుగా ఏదో జరగబోతున్నదనే అంతా అనుమానించారు. అతడిని బాధ్యతల నుంచి తప్పిస్తే, దానిని తాము అంగీకరించబోమంటూ సైన్యంలోని ఓ వర్గం బాహాటంగానే ప్రకటించింది. టియానీ తిరుగుబాటు కుట్రలను గమనించిన కొన్ని పొరుగు దేశాలు, ముఖ్యంగా ఫ్రాన్స్ మధ్యవర్తిత్వం నెరపడానికి ముందుకు వచ్చింది. అలానే బెనిన్ కూడా. బెనిన్ అధ్యక్షుడు ప్యాట్రిస్ టలోన్ గతనెల బజౌమ్ వద్దకు వచ్చి తమకు కలుగుతున్న అనుమానాల గురించి చర్చించడంతో సమీపభవిష్యత్తులో ఏదో జరుగనున్నదనే అంతా భావించారు. దేశ ఆర్థిక పరిస్థితి గతరెండేళ్లుగా బాగా క్షీణించిందనీ, అలానే శాంతి భద్రతల పరిస్థితి కూడా బాగా క్షీణించిందనీ, బజౌమ్‌ను అధికారంలో కొనసాగనిస్తే దేశం అల్లకల్లోలమవుతుందనీ టియానీ తరచుగా ఆరోపణలు చేయడం కూడా అందరిలో అనుమానాలు పెంచింది. చివరికి అదే నిజం చేస్తూ ప్రెసిడెన్షియల్ గార్డ్స్ సభ్యులు గతవారం అధ్యక్షభవనాన్ని తమ స్వాధీనంలోకి తీసుకొని బజౌమ్, అతడి భార్యను నిర్బంధించడంతో ప్రజాస్వామ్య పాలనకు మరోసారి తెరపడింది. అధ్యక్ష భవనంతోపాటు కీలక రక్షణసంస్థలు, ప్రభుత్వ టీవీ కేంద్రాన్ని సైతం టియానీ అనుచరులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ దారుణఘటనలు జరిగిన వెంటనే విదేశీశాఖమంత్రి హాస్సౌమి మస్సౌద్ స్పందిస్తూ 'సైనిక కుట్రను మేం అంగీకరించం. బజౌమే ఇంకా అధ్యక్షుడు. అధ్యక్షభవనం నుంచి సైనికులు వెంటనే వెళ్లిపోవాలి' అంటూ హెచ్చరించారు. తిరుగుబాటు నాయకులు ఆ విన్నపాన్ని మన్నించారని చెప్పలేం కానీ, అధ్యక్షునికి, అతడి భార్యకు ఎలాంటి హాని తలపెట్టలేదని మాత్రం తెలుస్తోంది. తిరుగుబాటు నాయకులు తమని తాము 'నేషనల్ కౌన్సెల్'గా కూడా పిలుచుకొన్నారు. రాజ్యాంగం అమలు ఉండదనీ, గతంలోని ప్రభుత్వ సంస్థలన్నిటిని రద్దు చేస్తున్నామనీ తిరుగుబాటు నాయకులు ప్రకటించడం కూడా సంచలనం సృష్టించింది. కొత్తగా ఏర్పడిన 'మిలటరీ కౌన్సెల్'కు తానే అధిపతినంటూ టియానీ గత శుక్రవారం టీవీ ద్వారా చేసిన ప్రకటన కూడా ఎంతో సంచలనం కలిగించింది. పశ్చిన ఆఫ్రికాలో రష్యా ప్రభావం అధికం కావడం కూడా ఈ తిరుగుబాటుకు కారణమని తెలుస్తోంది. నైగర్‌లో మళ్లీ సైనిక పాలన ఏర్పడడాన్ని కెన్యా కూడా వ్యతిరేకిస్తోంది. ఈ తిరుగుబాటు వల్ల పశ్చిమాఫ్రికాలో తిరిగి సంక్షోభం ఏర్పడుతుందనీ, తిరుగుబాటుదారులు అధ్యక్షుడిని వెంటనే విడుదల చేసి తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలనీ కెన్యా అధ్యక్షుడు విలియం రుటో ఒక ప్రకటనలో అన్నారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యం తిరిగి నెలకొల్పాలని యూరోపియన్ యూనియన్ కూడా ప్రకటించింది. టియానీ తన విధానం మార్చుకొనకపోతే తాము అందించే ఆర్థిక సహాయాన్ని ఆపివేస్తామని కూడా హెచ్చరించింది. సైనిక కుట్ర తర్వాత నైటర్‌లో ప్రజల ప్రజాస్వామ్య హక్కులన్నిటికి విఘాతం ఏర్పడిందనీ, అందువల్ల తిరిగి సాధారణ పరిస్థితులు ఏర్పడాలనీ 'హ్యూమన్ రైట్స్ వాచ్' కూడా అభిప్రాయపడింది. ఎప్పటిలోగా తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేస్తారో చెప్పాలంటూ హెచ్‌ఆర్‌డబ్ల్యు గట్టిగా అడిగింది. బజౌమ్ అధ్యక్షుడైన తర్వాత గత రెండేళ్లలో రెండుసార్లు కుట్రలు వెలుగులోకి వచ్చాయి. సైనికదళాల చీఫ్ జనరల్ అబ్దుసిడికూ ఒక ప్రకటన చేస్తూ దేశంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడం వల్లనే తిరుగుబాటు జరిగిందని పేర్కొన్నారు. పేదదేశమైన నైగర్‌లో రెండుకోట్ల జనాభా ఉండగా, దానిలో మూడోవంతు ప్రజలు తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. వారిలో మహిళలు, పిల్లలు ఎక్కువని తెలుస్తోంది. అధికార సంక్షోభం పరిష్కారం కాకపోతే ఆహారసంక్షోభం పెరిగిపోతుంది గనుకఐరాస, ఇతర మిత్రదేశాలు నైగర్‌లో తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడడానికి కృషి చేయవలసి ఉంది. ●



ఒమర్ టియానీ

# మాదకద్రవ్యాల నియంత్రణలో సామాజిక బాధ్యత అవసరం

నరేందర్ రాచమల్ల

శారీరక, మానసిక రుగ్మతలను ఉపశమింప చేయడానికి వైద్య అవసరాల నిమిత్తం వినియోగించే మాదకద్రవ్యాలను ప్రపంచీకరణలో భాగంగా మాదకద్రవ్యాల మహమ్మారి వేగంగావిస్తరించి, యువతను దారి మళ్లించి, వారి శక్తియుక్తులను నిర్వీర్యం చేస్తూ, సరికొత్త రుగ్మతలనుకొని తెచ్చుకోవడానికి వినియోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థికరంగాల్లో వస్తున్న నూతన పోకడలు, ప్రజల సౌకర్యాలు, జీవన ప్రమాణాలు మెరుగుపడినా కూడా ఏదోఒక అసంతృప్తితో నలిగిపోతూ ముఖ్యంగా యువతలో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోకుండా దుర్వినియోగానికి పాల్పడుతుండడం వలన తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య సంబంధాలు దూరమైపోవడంతో అభద్రతాభావం, నిరాశనిస్పృహాలు, మానసిక ఒత్తిడి పెరిగిపోయి సతమతమవుతూ ఉపశమనం కోసం సిగరెట్లు, గుట్కా, మద్యంతో మొదలై క్రమక్రమంగా మాదకద్రవ్యాలు, మత్తుమందుల సేవనానికి బానిసలవుతున్నారు. మొదట అప్పుడప్పుడు జరిగే ఈ తతంగం కొంత కాలానికి అలవాటుగా మారిపోయి ఈ అనుభూతిని ఉపశమనాన్ని తరుచుగా పొందడానికి తహతహలాడుతూ ఆ క్రమంలో మోతాదు పెంచితే గాని, మొదట పొందిన అనుభూతిని, ఉపశమనాన్ని పొందలేని స్థితికి నెట్టివేయబడుతున్నారు. ఈ మాదకద్రవ్యాలు లభించనప్పుడు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతూ వికృత చేష్టలకు పాల్పడే అవకాశం ఉంటుందని మానసిక వైద్య నిపుణులు విశదీకరిస్తున్నారు. ఈ మాదక ద్రవ్యాల వినియోగ సంస్కృతిని సంపన్న కుటుంబాల పిల్లలు ఒక ఫ్యాషన్‌గా భావిస్తుండడం, వీరితో ఫ్రెండ్షిప్ పేరుతో సన్నిహితులైన మధ్య తరగతి పిల్లలు మత్తుపదార్థాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించే మార్గం కోసం చైన్ స్నాచింగ్‌లకు పాల్పడడంతోపాటుగా దొంగతనాలు, కిడ్నాప్‌లకు కూడా వెనుకాడడం లేదు. కొందరు మొదటగా తమ స్నేహితులను ఈ అలవాటుకు గురిచేసి డ్రగ్స్‌తోనే జీవితం, డ్రగ్స్ లేనిదే జీవితం లేదు అంటూ ఒక గ్యాంగ్‌గా ఏర్పడి ఎంతటి నేరానికైనా ఒడిగడుతున్నారు. ఈ దుశ్చర్యలకు వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, మానసిక పరిస్థితి, పరిసరాల ప్రభావం, తల్లిదండ్రుల మధ్య, తల్లిదండ్రులకు పిల్లల మధ్య బలహీనమైన సంబంధాలున్న కుటుంబాలలోని పిల్లలే మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని అమెరికా, ఇంగ్లాండ్, జపాన్, తదితర దేశాలలో జరిగిన పరిశోధనలు తెలియచేస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే బాగా అభివృద్ధి చెందిన దేశాలలో ఈ విషయం సర్వసాధారణం అనిస్పష్టంగా గోచరిస్తుంది. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఇతర దేశాలలో విద్య, ఉపాధి అవకాశాలు లభించకపోవడం, అశ్లీల సినిమాలు, స్వీయ క్రమశిక్షణ, సామాజిక బాధ్యత లేని వ్యక్తులతో పరిచయాలు, పాశ్చాత్య నాగరికత పోకడలు వంటివి ఈ రుగ్మతకు ప్రధానమైన కారణాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జనాభా ఏ విధంగా పెరిగిపోతుందో అదే రీతిలో ప్రతి సంవత్సరం మాదక ద్రవ్యాలు, మత్తు మందులను వినియోగించే వారి సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తుంది. కానీ తగ్గడం లేదు. ఈ మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిలో అధిక శాతం 15-30 సంవత్సరాలలోపు వారే అధికంగా ఉంటున్నారని, మరీ ముఖ్యంగా కొన్ని యూరోపియన్, అమెరికా వంటి దేశాలలో ఈ డ్రగ్స్ వినియోగ సంస్కృతి పాఠశాలలోని విద్యార్థుల స్థాయి నుండి మొదలవుతోందని నేర పరిశోధన సంస్థల నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. ఈ మాదకద్రవ్యాలు తీసుకునే అలవాటు వలన ఒక వ్యక్తికే కాదు. కుటుంబానికి, ప్రపంచ శాంతి భద్రతలకు తీవ్రమైన విఘాతం ఏర్పడుతుంది. మనదేశంలో కూడా ప్రతి సంవత్సరం టన్నుల కొలది డ్రగ్స్ సేవిస్తున్నారని అంచనా. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లుగా సులభంగా కోట్లాది రూపాయలు సంపాదించే అవకాశంగా ఈ వ్యాపారంపై మక్కువ చూపిస్తూ జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు. గతంలో మధ్య, తూర్పు దేశాల నుండి పశ్చిమ దేశాలకు జరిగే మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో మన దేశం కూడా అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం జరగడం శోచనీయం. చట్టబద్ధంగా వైద్య అవసరాల నిమిత్తం దేశంలోని కొన్ని రాష్ట్రాలలో గసగసాల వంటి పంటలను పండించడానికి కల్పించిన



అవకాశాన్ని దుర్వినియోగపరుస్తూ అక్రమార్జన కోసం అక్రమ వ్యాపారం చేస్తున్నారు. మనదేశంలో ఢిల్లీ, ముంబై లాంటి రద్దీగా ఉండే నగరాల్లో మొదలైన డ్రగ్స్‌వాడకం దాదాపుగా అన్నిప్రధాన నగరాలకు విస్తరించింది. ఈ డ్రగ్స్ తీసుకోవడం వలన వ్యక్తి మానసిక స్థితి బలహీనపడటం, నిగ్రహం కోల్పోయి నిర్లక్ష్యంగా వ్యవహరించడం, చేసే పని పట్ల ఆసక్తి చూపకపోవడం, ప్రతి చిన్న పనికి అలసటకు గురికావడం, ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం, క్షయ వంటి శారీరక వ్యాధులకు తీవ్రమైన మానసిక రుగ్మతలకు గురికావడం, మాటల్లో, చేతల్లో తడబాటు ఏర్పడి తనపై తనకే అదుపులేకపోవడం, చదువుపై శ్రద్ధ తగ్గడం, తరుచుగా అభ్యసనా తరగతులకు గైర్హాజర్ కావడం, పరీక్షల్లో అపజయం ఒంటరితనంతో ఫీలవుతూ సామాజిక సంబంధాలకు దూరమవడం వలన ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు ఎందరో. ఈ మాదక ద్రవ్యాల వ్యసనం ఒక వ్యక్తిని, అతడి ఉత్పాదక శక్తిని, సృజనాత్మకతను, ఉత్సాహాన్ని, నీరుగారుస్తూ మానవ వనరుల విధ్వంసానికి దారి తీయడం జరుగుతుంది. అంతేకాదు వీరివలన దేశానికి, ప్రపంచానికి ఏ మేరకు నష్టం కలుగుతుందో అంచనా వేయడం కూడాకష్టతరమైన అంశం. దీనితోపాటు ఈమాదకద్రవ్యాల వ్యాపారం వలన చేకూరే కోట్లాది రూపాయలు తీవ్రవాదసంస్థల కార్యకలాపాలకు తోడ్పడుతున్నాయనే ఊహాగానాలు, ఆరోపణలు, లేకపోలేదు. ఇవే గనుక నిజమైతే జాతీయ భద్రతకు ఏర్పడే ముప్పుఎలా ఉంటుందో ఊహించలేని పరిస్థితి. 1949 సంవత్సరంలోనే మన భారత ప్రభుత్వంఈ సమస్యను గుర్తించి, 1959 సంవత్సరం నాటికి నల్లమందు వంటి డ్రగ్స్ అక్రమ వినియోగాన్ని అరికట్టాలని నిర్ణయించింది. 1985లోమత్తుమందులు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం కూడా చేసింది. ఈ చట్టంప్రకారం డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడిన వారికి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రెండు లక్షల వరకు జరిమాన విధించే అవకాశం ఉంది. ఈ చట్టాన్ని అమలు చేయడానికి మాదకద్రవ్యాల నిరోధక సంస్థను కూడా ఏర్పాటుచేసి కస్టమ్స్ ఎక్సైజ్ విభాగాల్లో నిఘా సంస్థలను కూడా ఏర్పాటు చేసింది. మాదకద్రవ్యాలు సేవించిన వారికి ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు జరిమాన విధించే అవకాశం ఉంది. ఈ విషయమైన మనదేశం సార్క్ దేశాల సమావేశాల్లో పాల్గొంటూ మాదకద్రవ్యాల నిరోధించడానికై తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తోంది. ఐక్యరాజ్య సమితికి చెందిన మాదక ద్రవ్యాల నిరోధక సంస్థతోనూ, వివిధ దేశాలకు చెందిన అధికారులతోనూ సమన్వయంతోనూ పనిచేస్తోంది. సమాచార, ప్రసార సాధనాల ద్వారా వంటి నినాదాలతో, వీడియో క్లిప్పింగ్‌లతో డ్రగ్స్‌వలన కలిగే దుష్ఫలితాలను ప్రసారం చేస్తోంది. డ్రగ్స్‌పట్ల ప్రపంచ ప్రజలను అప్రమత్తం చేయాలనే సంకల్పంతో ఎన్నిచర్యలు చేపట్టినా చట్టానికి దొరకకుండా ఆధునిక మార్గాలలో డ్రగ్స్‌వ్యాపారం చేస్తూ పోలీసులకు పట్టుబడుతున్న సంఘటనా దృశ్యాలను నిత్యం వార్తాఛానల్స్‌లో చూస్తూనే ఉన్నాం. 1986లో కుటుంబ, ఆరోగ్య సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ చేసిన సూచనల మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయంతో, కొన్ని స్వచ్ఛంద సంస్థల సహకారంతో అనేక రాష్ట్రాలలో కౌన్సిలింగ్ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యసదుపాయాలు అందిస్తోంది. ఈ మాదక ద్రవ్యాలను అరికట్టడంలోనూ భాగంగా మనదేశం పరిధిలో మొదటగా మనం దీనిని ఒక జాతీయ సమస్యగా గుర్తించాలి. ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ కుటుంబం, స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర చాలా ముఖ్యమైనది. డ్రగ్స్ తీసుకొనే అలవాటును చట్టం నేరంగా పరిగణించినప్పటికీ మనం వారిని నేరస్తులుగా చూడకుండా ఒక మానసిక బలహీనతగానే పరిగణించాలి. వారి పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి. ఈ సమస్య ఉత్పన్నం కాకుండా పాఠశాల పరిధిలో, ఉపాధ్యాయులు, కళాశాల పరిధిలో అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ పరిధిలో విధులు నిర్వహించే వివిధ ఉన్నతాధికారులు ఎవరి పరిధిలో వారు డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే అనర్థాలపై సామాజిక బాధ్యతతో సదస్సులు, సమావేశాలు నిర్వహించి సమాజాన్ని జాగృతం చేయడానికి ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. ఇందులో అందరూ భాగస్వాములు కావాలి. ●



## సొంత పార్టీ ఎమ్మెల్యేల షాక్‌తో దిగివచ్చిన సిఎం
# ఒకేసారి 146 మంది తహశీల్దార్ల బదిలీ

**బెంగళూరు, జులై 29:** కర్ణాటకలో మెజారిటీ కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు సిద్ధరామయ్య ప్రభుత్వంలో ఉన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటు అయి మూడునెలలు కూడా పూర్తికాకముందే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వం లోని మంత్రుల తీరుపై బహిరంగంగా అసహనం వ్యక్తం చేయడం కలకలం రేపింది.సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వం అసమ్మతి శాసనసభ్యులను బుజ్జగించేందుకు ముందుకు వచ్చింది. కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం శుక్రవారం ఒక్కరోజే రాత్రికి రాత్రే ఒకేసారి 146 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలు పూర్తి కాకముందే అనేక మందిఎమ్మెల్యేలు అంతర్గత వ్యవహారాల్లో ప్రభుత్వం మీద మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ ఎమ్మెల్యేల అసంతృప్తిని చల్లార్చేందుకు కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం ముందుకు వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే శుక్రవారం జరిగిన సిఎల్‌పి సమావేశంలో పలువురు ఎమ్మెల్మేలు అసంతృప్తి వ్యక్తం చేసి మంత్రుల మీద మండిపడ్డారని తెలిసింది. ఎమ్మెల్యేలను బుజ్జగించడానికి ఎమ్మెల్యేలు కోరుకున్న తహసీల్దార్లకే ఆయా ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చారు. తహశీల్దార్ల బదిలీలకు సంబంధించి ఒకేరోజు మూడు నోటిఫికేషన్లు వెలువడ్డాయి. 84 మందిని ఒకసారి 46 మందిని ఒకసారి. 16 మందిని తహశీల్దార్లను ఒకసారి బదిలీ చేస్తూ వేర్వేరుగా సిద్ధరామయ్య ప్రభుత్వం ఒకేరోజు ఉత్తర్వులు జారీచేసింది. వీరిలో 12 మంది తహసీల్దార్లను ప్రస్తుత స్థానంలో కొనసాగించారు. ఇది బదిలీ ఆదేశాల్లో తెలిపింది. మొత్తం 146 మంది గ్రేడ్-1, గ్రేడ్-2 తహసీల్దార్లను మూడు విడతలుగా బదిలీ చేస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆమోదం తెలిపిన నేపథ్యంలో శనివారం నుంచే ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని సంబంధిత అధికారులు తెలిపారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం
# రెండు బస్సులు ఢీ..ఆరుగురి మృతి

**ముంబై, జులై 29:** మహారాష్ట్రలో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. రెండు ప్రైవేటు బస్సులు ఢీ కొనడంతో ఆరుగురు మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుల్దానా జిల్లాలో శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, అమర్‌నాథ్ యాత్రకు వెళ్లి హింగోలి జిల్లాకు తిరిగి వస్తున్న బస్సు, నాసిక్ వైపుగా వెళుతున్న మరో బస్సును ఢీకొట్టింది. ముందు వెళుతున్న ట్రక్కును అధిగమించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. మల్కాపూర్ ప్రాంతంలోని నందూర్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 20 మందికి తీవ్ర గాయాలు కాగా, మరో 32 మందికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల బుల్దానా జిల్లాలో ఘోర బస్సు ప్రమాదంలో 25 మంది ప్రయాణికులు సజీవదహనమైన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన రోజుల వ్యవధిలో మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.

# నడిసంద్రంలో 36 మంది... 30 గంటలు శ్రమించి కాపాడిన నేవీ



**చెన్నై, జులై 29:** చేపలవేటకు వెళ్లి నడిసముద్రంలో రెండు రోజుల పాటు చిక్కుకున్న 36మంది మృత్స్యకారులను భారత నౌకాదళ సిబ్బంది సురక్షితంగా కాపాడారు. ఐఎన్‌ఎస్ ఖంజర్‌సాయంతో 30 గంటల పాటు శ్రమించి మత్స్యకారుల పడవలను ఒడ్డుకు లాక్కొచ్చారు. తమిళనాడులోని నాగపట్టణం తీరం నుంచి 36 మంది మత్స్యకారులు మూడు పడవల్లో ఇటీవల చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్లారు. సముద్రంలో వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడంతోపాటు ఇంధనం లేకపోవడం, ఇంజిన్ సమస్య తలెత్తడంతో వీరి పడవలు నిలిచిపోయాయి. అలా రెండురోజుల పాటు వారు బంగాళాఖాతంలో చిక్కుకున్నారు. మత్స్యకారులు చిక్కుకున్నట్లు సమాచారం రాగానే నౌకాదళం అప్రవత్తమైంది. బంగాళాఖాతంలో విధుల్లో ఉన్న ఎన్ఐఎస్ ఖంజర్‌ను చర్యలకు పంపింది. వీరు మత్స్యకారుల కోసం గాలింపు చేపట్టగా తమిళనాడు తీరానికి దాదాపు 130 నాటికల్ మైళ్ల దూరంలో మూడు పడవలు కనిపించాయి. వెంటనే నౌకాదళ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. ఆ మూడు బోట్లకు తాళ్లు కట్టి 30గంటలకుపైగా లాక్కుంటూ చెన్నై హార్బర్‌కు తీసుకొచ్చారు. మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారని నేవీ అధికార ప్రతినిధి కమాండర్ వివేక్ మంధ్వాల్ వెల్లడించారు.



# కోలుకున్న లాలూ ప్రసాద్ యాదవ్

**పాట్నా, జులై 29:** ఆర్జేడీ అధ్యక్షుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్‌యాదవ్ అనారోగ్యం నుంచి కోలుకున్నారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఈ మేరకు లాలూ యాదవ్ నవ్వుతూ బ్యాడ్మింటన్ ఆడుతున్న విడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై తేజస్వీ మండిపడ్డారు. ప్రశ్నించకుండా ఉండేందుకే తన తండ్రిపై మోడీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించిందని ఆరోపించారు. 'ఆయనకు భయం అంటే ఏంటో తెలియదు. జైలుకు ఏ మాత్రం భయపడరు. ఆయన పోరాటం చేస్తారు. ఈ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటారు. చివరికి విజయం సాధిస్తారు' అని పోస్టుచేశారు. పశుగ్రాసం కుంభకోణానికి సంబంధించిన కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తున్న లాలూప్రసాద్ యాదవ్ అనారోగ్య సమస్య కారణంగా బెయిల్‌పై విడుదలైన విషయం విదితమే. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన చికిత్సకోసం సింగపూర్ వెళ్లారు. ఆయన కుమార్తె రోహిణి తండ్రికి కిడ్నీ దానంచేశారు. గతేడాది డిసెంబరులో శస్త్ర చికిత్స అనంతరం ఢిల్లీకి తిరిగి వచ్చారు.

# మణిపూర్‌ను సందర్శించిన ఇండియా కూటమి ఎంపీల బృందం



**ఇంఫాల్, జులై29:** కల్లోలిత మణిపూర్‌లో ప్రతిపక్షాల కూటమి ఇండియాకు చెందిన ఎంపిలు పర్యటిస్తున్నారు. అక్కడి క్షేత్రస్థాయి స్థితిగతులను పరిశీలించనున్నారు. అలాగే కొద్దికాలంగా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న మైతేయి, కుకీ వర్గాలకు చెందిన ప్రజ లతో మాట్లాడనున్నారు. శాంతి యుత పరిష్కారం కనుగొనేందుకే తాము ఇక్కడకు వచ్చినట్లు కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి అన్నారు. 21 మంది సభ్యులతో కూడిన ఆ బృందం ఢిల్లీ నుంచి విమానంలో ఇంఫాల్ చేరుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా వారంతా హెలికాప్టర్‌లో చురాచాంద్‌పుర్‌కు వెళ్లారు. ఒకటే హెలికా ప్టర్ అందుబాటులో ఉండటంతో రెండు బృందాలుగా ఏర్పడి అక్కడకు చేరు కోనున్నారు. అక్కడి పునరావాస కేంద్రాల్లోని కుకీ వర్గ ప్రజలతో మాట్లాడనున్నారు. అలాగే బిష్ణుపూర్ జిల్లాలోని మైతేయిలున్న పునారావాస కేంద్రా నికి రోడ్డుమార్గంలో వెళ్లనున్నారు. ఆదివారం వారు మణిపుర్ గవర్నర్ అనుసూయ ఉకియ్‌తో భేటీ కానున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, సాధ్యమైనంత త్వరగా శాంతి పునరుద్ధరించేందుకు తీసుకోవా ల్సిన చర్యలను ఆమెతో చర్చించ నున్నారు. ఇంతకుముందు గవర్నర్ కూడా చురాచాంద్‌పుర్ పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఆ సందర్భంగా కొందరు మహిళలు గవ ర్నర్ ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆ క్రమంలో వారు కన్నీటిపర్యంత మయ్యారు. వారి బాధ విని గవర్నర్ చలించిపో యారు. వారిని దగ్గరకి తీసుకుని ఓదార్చారు. ఈ ఘర్షణల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. విపక్ష ఎంపిల మణిపూర్ పర్యటన నేపథ్యంలో బిజెపి విమర్శలు గుప్పించింది. అలాగే రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో మహిళలపై నేరాల గురించి మరోసారి ప్రశ్నిం చింది. ఇండియా కూటమి సభ్యులు మణిపూర్ నుంచి తిరిగివచ్చాక కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరిని ఒక ప్రశ్న అడగాలనుకుం టున్నాను. ఆయన సొంతరాష్ట్రం పశ్చిమబెంగాల్‌లో మహిళలపై జరుగుతోన్న నేరాలకు ఆయన మద్దతిస్తారా? అని తెలుసుకో వాలనుకుంటున్నా. ఈ 20మంది ఎంపిలు రాజస్థాన్, బెంగాల్‌లోని పరిస్థితులపై నివేదికలు ఇస్తారా? అని అనురాగ్ ఠాకూర్ ప్రశ్నించారు. మణిపూర్ ఘర్షణలు, ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో కేసును కేంద్రం సిబిఐకి అప్పగించిన సంతగి తెలిసిందే. ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తును ప్రారంభించింది. వీడియో ఘటన కేసులో ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

## మణిపూర్ ఘటనను నిరసిస్తూ లండన్‌లో భారత సంతతి మహిళా బృందం మౌన ప్రదర్శన



**లండన్, జులై 29:** మణిపుర్‌లో హింసను నిరసిస్తూ బ్రిటన్‌లో భారత సంతతి మహిళా బృందం ఆధ్వర్యంలో మౌనప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసనకార్యక్రమాన్ని ద ఉమన్ ఆఫ్‌నార్త్ ఈస్ట్ ఇండియా సపోర్ట్ నెట్‌వర్క్‌కు చెందిన కొందరు మహిళలు, పురుషులు చేపట్టారు. ఫేస్ మాస్కులు, ప్లకార్డులు ధరించి భారత రాయబార కార్యాలయం బయట వారు మౌనంగా ర్యాలీగా సాగారు. ఆపై పార్లమెంటు స్క్వేర్ నుంచి హౌస్ ఆఫ్ పార్లమెంటు కాంప్లెక్స్ వద్ద గాంధీ విగ్రహం వరకూ నిరసనగా వెళ్లి అక్కడ తమ ఆందోళనను విరమించారు.

# త్వరలో భారత్ జోడో యాత్ర 2.0: కసరత్తు చేస్తున్న కాంగ్రెస్!



న్యూఢిల్లీ, జులై 29: అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికలే టార్గెట్‌గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమార్ నుంచి కాశ్మీర్‌కు పాదయాత్ర చేసిన ఆయన ఇప్పుడు రెండో విడతకు సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర 2.0 మొదలుకానుందని కాంగ్రెస్ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. భారత్ జోడో యాత్ర నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ హెడ్ దిగ్విజయ్ సింగ్ రెండో విడత యాత్ర కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. గత వారం నుంచి పలువురు పార్టీ కీలక నేతలతో యాత్ర గురించి ఆయన చర్చలు జరుపుతున్నారు. చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని యాత్ర 2 ప్రారంభతేదీ, రూట్‌మ్యాప్ మీద ఇంకా చర్చలు జరపాల్సి ఉందని ఏఐసిసి మెంబర్ ఒకరు చెబుతున్నారు. భారత్ జోడో యాత్ర 2022 సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుంచి ప్రారంభమై 2023 జనవరి 30న శ్రీనగర్‌తో ముగిసింది. యాత్రను ప్రారంభించడానికి ముందు అహ్మదాబాద్‌లోని మహాత్మాగాంధీ స్మారకం వద్ద రాహుల్‌గాంధీ నివాళులు అర్పించారు. దీంతో గాంధీ జన్మస్థలమైన పోర్‌బందర్ నుంచి రెండో విడత యాత్ర మొదలుపెట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. పోర్‌బందర్ నుంచి పలు రాష్ట్రాల గుండా అగర్తలాతో యాత్ర ముగిసేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని భావిస్తోంది.

# సుప్రీం సిజెపై చేసిన వ్యాఖ్యలతో విశ్లేషకుడు శేషాద్రి అరెస్టు



**చెన్నై, జులై 29:** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ప్రచురణ కర్త బద్రి శేషాద్రిని తమిళనాడు పోలీసులు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. మణిపూర్ హింసాకాండ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఆయన చేసిన వ్యాఖ్యలకు పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది. అరెస్టుకు కారణం తెలియనప్పటికీ సెక్షన్ 153, 153, 505 లాంటి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదుచేసినట్లు పేర్కొన్నారు. కాగా బద్రి శేషాద్రి గత వారం జులై 22న ఆధాన్ తమిళ యూట్యూబ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మణిపూర్ హింసాకాండ, కుకీలు, మెయితీస్, నాగా జాతుల గురించి మాట్లాడారు. మణిపూర్ హింసలో అధికార బిజెపి ప్రభుత్వం పాత్ర గురించి వస్తున్న విమర్శలపై అలాగే భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ గురించి చేసిన వ్యాఖ్యలపై పెరంబలూరు జిల్లా కున్నం నివాసి, న్యాయవాది కవియరసు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అతన్ని అరెస్టు చేశారు. ఇంటర్వ్యూలో బద్రి భారత ప్రధాన న్యాయమూర్తి గురించి మాట్లాడిన తీరు తనను కలవరపరిచిందని కవియరసు ఫిర్యాదులో పేర్కొన్నారు. మణిపూర్ హైకోర్టు మెయితేయి కమ్యూనిటీకి షెడ్యూల్డ్ తెగ హోదాపై ఇచ్చిన నిర్ణయం వల్ల మణిపూర్‌లో సమస్యలు ప్రారంభమయ్యాయని పేర్కొంటూనే ఈ విషయంలో సుప్రీంకోర్టు వైఖరిని ఆయన విమర్శించారు. సిజెఐ చేతిలో తుపాకీని ఉంచ వచ్చు. అతను శాంతి భద్రతలను కాపాడగలరా? అని ప్రశ్నించారు. బద్రీ సిజెఐ పదవిని కించపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని, సుప్రీంకోర్టు గౌరవాన్ని, దేశ న్యాయవ్యవస్థను కూడా దిగజా ర్చారని కవియరసు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బద్రి శేషాద్రి అరెస్టును భారతీయ జనతా పార్టీ తమిళనాడు అధ్యక్షుడు కె అన్నామలై ఖండించారు.

సామాన్య ప్రజల అభి ప్రాయాలను ఎదుర్కోవడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులకు పాల్పడు తోందని పేర్కొన్నారు. ద్రావిడ మున్నేట్ర కజగం ప్రభుత్వం ప్రతీకారం కోసం, భవితవ్యం కోసం అవినీతిని అమలు చేయడం మాత్రమే తమిళనాడు పోలీసు అధికారుల పనా? అంటూ అన్నామలై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆవిష్కరణలకు ప్రయోగశాల మన విద్యావిధానం




**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ**

**న్యూఢిల్లీ, జులై 29:** భారత్ ఆవిష్కరణలకు ప్రయోగశాలగా మారిందని ప్రపంచదేశాలు గుర్తించాయని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం ప్రారంభించి మూడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన అఖిల భారతీయ శిక్షా సమాగమం కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని ప్రసంగించారు. యువత ప్రతిభను కాకుండా వారి భాషను బట్టి అంచనా వేయడం సరికాదని అన్నారు. భారత్‌లో తమ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయటానికి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. తమ దేశాల్లో కూడా ఐఐటి క్యాంపస్‌లను ప్రారంభించమని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఐఐటి క్యాంపస్‌లను అబుదాబి, టాంజానియాలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భారత్‌ను పరిశోధన, ఆవిష్కరణలకు హబ్‌గా మార్చడమే జాతీయ విద్యా విధాన లక్ష్యమని తెలిపారు. మన విద్యావిధానం సంప్రదాయ విజ్ఞాన వ్యవస్థకు, భవిష్యత్తు సాంకేతికతకు సమాన ప్రాముఖ్యతను ఇచ్చిందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు విపత్తు ప్రతిస్పందన, వాతావరణ మార్పులు, క్లీన్ ఎనర్జీలపై అవగాహన కల్పించాలని మోడీ కోరారు.

ఈ సందర్భంగా 12 భాషల్లోకి అనువదించిన పాఠ్యాంశ పుస్తకాలతో పాటు పిఎంశ్రీ తొలి విడత నిధులను విడుదల చేశారు. సమగ్ర, వినూత్న బోధన, విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడం, అన్ని స్థాయిల్లోని విద్యార్థులకు సమాన, నాణ్యమైన విద్య అందిస్తూ వారిలో సంపూర్ణ పరివర్తన తీసుకురావాలన్న లక్ష్యంతో పిఎం శ్రీ పాఠశాలల ఏర్పాటుకు గతేడాది కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

# ఆసుపత్రిలో బుద్ధదేవ్ భట్టాచార్య: వెంటిలేటర్‌పై చికిత్స



**కోల్‌కతా, జులై 29:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు. శ్వాససంబంధిత ఇబ్బందులు తలెత్తడంతో కుటుంబసభ్యులు ఆయన్ను ఆలీపోర్‌లోని ఉడ్‌ల్యాండ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని, వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారని ఓ అధికారి తెలిపారు. 79 యేళ్ల భట్టాచార్య గత కొన్నేళ్లుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు ఊపిరి ఆడాలంటే నెబ్యులైజర్ సపోర్ట్ తప్పనిసరి. అయితే గత కొన్ని రోజులుగా నెబ్యులైజర్ ఉపయోగించినా ఊపిరి ఆడటం చాలా కష్టంగా మారినట్లు సమాచారం. భట్టాచార్య రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు అనూహ్యంగా పడిపోయినట్లు తెలుస్తోంది. రక్తపోటు కూడా నియంత్రణలో లేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి. ఇవాళ ఉదయం ఆయన ఇంటి వద్ద పరీక్షించిన వైద్యులు నెబ్యులైజర్‌తో ఉపశమనం పొందటం కష్టంగా ఉందని గుర్తించి ఆలస్యం చేయకుండా ఆసుపత్రిలో చేర్చాలని సూచించారు. వెంటనే కుటుంబసభ్యులు ఉడ్‌లాండ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన వెం టిలేటర్‌పైనే చికిత్స పొందుతున్నారని కొన్ని గంటలు గడిచే వరకు ఎలాంటి ప్రకటన చేయలేమని ఆసుపత్రివర్గాలు వెల్లడించాయి. ప్రత్యేక వైద్య బృందం ఆయన ఆరోగ్యాన్ని నిశితంగా పరిశీలిస్తోందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మరోవైపు భట్టాచార్య ఆరోగ్యంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గవర్నర్ ఆనంద్‌బోస్ నేరుగా ఆసుపత్రికి వెళ్లి భట్టాచార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు, ఆరుగురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్, జులై 29:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు సంభవించాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారన్నారు. కానీ ఇప్పటి వరకు మృతదేహాలు లభ్యం కాలేదన్నారు. చింతగుఫా, కిష్టారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చోటేకేద్వాల్ గ్రామ సమీపంలోని అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. డివిజనల్ కమిటీ మెంబర్, కిష్టారం ఏరియా కమిటీ ఇంచార్జి రాజుతోపాటు 30నుంచి 35మంది మావోయిస్టులు సమావేశమైనట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అక్కడ పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. దీంతో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య గంటపాటు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో నలుగురి నుంచి ఆరుగురు మావోయిస్టులు మృతి చెంది ఉండవచ్చు. లేదా గాయపడి ఉండవచ్చు అని పోలీసులు పేర్కొన్నారు. అయితే వారిని మావోయిస్టులు అడవుల్లోకి లాక్కెళ్లి ఉండొచ్చని, ఆచూకీ కోసం కూంబింగ్ కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.




## తాలిబన్ సంచలన నిర్ణయం..
# పురుషుల నెక్‌టైలపై నిషేధం!

**ఇస్లామాబాద్, జులై 29:** 2021 ఆగస్టులో అఫ్గానిస్థాన్‌ను హస్తగతం చేసుకున్న తాలిబన్లు, ఆ దేశ ప్రజలపై పలు ఆంక్షలు విధించిన విషయం విదితమే. ఈ క్రమంలో మహిళలపై అనేక ఆంక్షలు విధించారు. అందులో బహిరంగ ప్రదేశాల్లో మహిళలు హిజాబ్ ధరించడాన్ని తప్పనిసరి, యూనివర్సిటీ విద్యను అభ్యసించడాన్ని నిషేధించడంతో పాటు పాఠశాల విద్యపైనా అనేక ఆంక్షలు విధించారు. చివరికి మహిళలు బ్యూటీ పార్లర్లను నిషేధించారు. తాజాగా పురుషుల దుస్తులపై కూడా నిషేధాన్ని విధించేందుకు సిద్ధమయ్యారు తాలిబన్లు. వివరాల్లోకి వెళితే పురుషులు ధరించే నెక్‌టైలపై నిషేధం విధించేందుకు తాలిబన్లు సిద్ధమయ్యారు. నెక్‌టైలు క్రైస్తవ శిలువను పోలి ఉండడమే ఇందుకు కారణంగా చెప్పారు. ఈ విషయాన్ని 'ది ఇన్విటేషన్ అండ్ గైడెన్స్ డైరెక్టరేట్' డైరెక్టర్ మొహమ్మద్ హాషిమ్ షాహిద్ వ్రార్ వెల్లడించారు. అఫ్గాన్‌లో మతపరమైన విధానాలను నిర్ణయించే స్వతంత్ర సంస్థ ది ఇన్విటేషన్ అండ్ గైడెన్స్ డైరెక్టరేట్. ఆయన దీనిపై మాట్లాడుతూ కొన్ని సార్లు, నేను ఆసుపత్రులకు, ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు, ఆఫ్గన్ ముస్లిం ఇంజినీర్ లేదా డాక్టర్ నెక్‌టైని ఉపయోగించడం చూశాను. నెక్‌టైకి మూలం ఏంటి, క్రిస్టియన్ శిలువను పోలీ ఉందని, వీటిని నిషేధించాల్సి ఉందని అని పేర్కొన్నాడు. నెక్‌టైలపై నిషేధం విధించినట్లయితే, తాలిబన్ అధికారులు పురుషుల దుస్తువులపై ఆంక్షలు విధించడం ఇదే మొదటి సారి అవుతుంది.



# ఢిల్లీ మెట్రోలో ప్రయాణించిన జపాన్ విదేశాంగ మంత్రి

**న్యూఢిల్లీ, జులై 29:** దేశ రాజధానిలో జరిగిన ఇండియా-జపాన్ ఫోరమ్‌లో పాల్గొనేందుకు వచ్చిన జపాన్ విదేశాంగ మంత్రి యోషిమస హయషి ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఆయనతో పాటు ప్రయాణించిన వారిలో జపాన్ రాయబారి హిరోషి సుజుకీ, డిఎంఆర్‌సి డైరెక్టర్ అమిత్ కుమార్ జైన్, హాయషి వ్యక్తిగత సిబ్బంది ఉన్నారు. సెంట్రల్ సెక్రటేరియట్ నుంచి ఎల్లో లైన్‌లోని చావ్రీ జజార్, పటేల్ చౌక్ వరకు ఆయన మెట్రోలో ప్రయాణించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను డిఎంఆర్‌సి ట్విట్టర్‌లో పంచుకుంది. భారత్-జపాన్ బంధం చాలాబలమైంది. ఢిల్లీ మెట్రో ప్రాజెక్టులకు జపాన్ మొదటి నుంచి నిధులు సమకూర్చింది. మరికొన్ని ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహాయం అందిస్తోంది అని డిఎంఆర్‌సి డైరెక్టర్ పేర్కొన్నారు. రెండురోజుల పర్యటనకు జపాన్ విదేశాంగమంత్రి గురువారం ఇండియాకు వచ్చిన విషయం విదితమే. ఇండో- పసిఫిక్ ప్రాంతంలో భారత్ తమకు విడదీయలేని భాగస్వామి అని అన్నారు.



# కోచిలో ఆరేళ్ల బాలిక కిడ్నాప్, హత్య

**కోచి , జులై 29:** కిడ్నాప్‌కు గురైన ఆరేళ్ల బాలిక అలువా మార్కెట్ సమీపంలో శనివారం తీవ్రగాయాలతోకూడిన మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతురాలు బీహార్ నుంచి వలసవచ్చిన దంపతుల కూతురని, ఆమె తన ఇంటి బయట ఉన్నప్పుడు శుక్రవారం అపహరణకు గురైంది. కిడ్నాప్, హత్య కేసుకు సంబంధించి బీహార్‌కు చెందిన నిందితుడు అస్ఫాక్ ఆలమ్‌ను ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేశారు. బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఈ దంపతులు చూర్నిక్కర అనే ప్రాంతంలో నివసిస్తున్నారని, నిందితుడు ఆ బాలికకు స్వీట్లు కొనిస్తానని ఆశచూపి ఆ బాలిక ఇంటి వద్దనే కిడ్నాప్ చేశారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు అస్ఫాక్‌ను పోలీసులు శుక్రవారం రాత్రే కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించగా శనివారం ఉదయం నిందితుడు నేరాన్ని అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా.. రెండు రోజుల క్రితమే నిందితుడు అస్ఫాక్ చూర్నిక్కర ప్రాంతంలో ఓ గదిని అద్దెకు తీసుకున్నాడు. బాలిక మృతదేహం కనుగొన్న ప్రాంతంలోని సిసిటివి ఫుటేజీని పోలీసులు పరిశీలించగా నిందితుడు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు సదరు బాలికను తీసుకువెళుతున్న దృశ్యాలు కనిపించాయని, మళ్లీ సాయంత్రం 5 గంటలకు బాలిక లేకుండా నిందితుడు ఒక్కడే ఆ ప్రాంతం నుంచి వస్తున్నట్లు గుర్తించారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం చేసిన తర్వాత గానీ నేరానికి గల కచ్చితమైన కారణం తెలుస్తుందని పోలీసులు తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,536కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,165 మంది కోలుకోగా 1456 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,123కి చేరగా,80,21,502 మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,100కి చేరింది.అందులో 68,34,142 మంది కోలుకున్నారు.71,945 మంది మరణించారు.

# కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కాన్వాయ్‌పైకి దూసుకెళ్లిన కారు



**తిరువనంతపురం, జులై 29:** కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కాన్వాయ్ లోకి ఓ కారు దూసుకెళ్లింది. నోయిడాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన ఢిల్లీ వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న ఓ కారు గవర్నర్ కాన్వాయ్‌లోకి దూసుకెళ్లడంతో ఇద్దరువ్యక్తులను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు మద్యం మత్తులో ఉన్నారని ఈ ఘటనపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భద్రత విషయంలో కూడా ఉల్లంఘన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. సిఎం ఇంటిపక్కనే ఉన్న ఓ వ్యక్తి ఆయన కాన్వాయ్‌కి అడ్డుగా తన వాహనాన్ని ఉంచారు.దాన్ని పక్కకు తీయాలని భద్రతా సిబ్బందికి చెప్పినా వినలేదు. చివరకు ముఖ్యమంత్రి అతడిని పిలిచి మాట్లాడారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# వేగవంతంగా తాడేరు వంతెన పనులు - ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం జులై 29 ప్రభాతవార్త : తాడేరు వంతెన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రెండు కోట్ల 30 లక్షల నిధులతో చేపట్టిన ఈ వంతెన పనులు ప్రస్తుతం కీలక ఘట్టమైన స్లాబ్ పనులు జరుగుతున్నాయి. ఈ పనులను శనివారం సాయంత్రం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పరిశీలించారు. పనులు వేగవంతంగా జరగడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అతి త్వరలోనే తాడేరు వంతెన పనులు పూర్తవుతాయని, ప్రస్తుతం వంతెనకి సంబంధించి స్లాబ్ పనులు పూర్తవుతున్నాయని అన్నారు. పనుల నాణ్యతలో ఎక్కడా కూడా రాజీ పడటం లేదని స్పష్టం చేశారు. పాత వంతెన స్థానంలో కొత్తగా నిర్మిస్తున్న ఈ వంతెన ప్రజలకు మరింత అను వుగా ఉ ంటుందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి అంటే మాటల్లో కాదని చేతల్లో చూపించడమే తన లక్ష్యమని, తాను మొదటిసారి ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు 11 వంతెనలను నిర్మించడం జరిగిందని, ఇది 12వ వంతెన అని ఆయన అన్నారు. ఈ వంతెన 2019 కి ముందే శిథిలావస్థకు చేరుకుందని, అయితే ఆనాటి పాలకులు పట్టించుకోలేదని అన్నారు. తాను రెండోసారి ఎమ్మెల్యే అయిన వెంటనే ఈ రోడ్లో వెళ్తూ ఈ వంతెనను పరిశీలించడం జరిగిందని, దీని స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం కూడా జరిగిందని అన్నారు. అయితే దాదాపుగా తొమ్మిది సార్లు టెండర్లు పిలిచినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో, అంచనాలు పెంచి మరోసారి టెండర్ పిలవడం జరిగిందని తెలిపారు. ఒక అభివృద్ధి పని జరగాలంటే దాని వెనుక ఎంతో కృషి చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఇ రామరాజు, వన్ టౌన్ జెసిఎస్ కన్వీనర్ నల్లం రాంబాబు, నా మన మహేష్, యర్రం శెట్టి కొండ, మట్టా ఏసు, ఏపీపీ మారిశెట్టి వెంకటేశ్వర్లు, సుంకర చిన్న, నా మన నాని, తదితరులు ఉన్నారు.

# చిన్న వెంకన్న ఆలయ సమీపంలో పెను ప్రమాదం తప్పింది





ద్వారకా తిరుమల ప్రభాతవార్త : చిన్న వెంకన్న ఆలయ పాదుకా మండపం దగ్గరలో ఉన్న చిన్న టీ స్టాల్ లో గ్యాస్ లీక్ అయ్యి మంటలు చెలరేగడంతో మండపంపై నిద్రిస్తున్న భక్తులు ప్రక్క వున్న షాపు యజమానులు భయభ్రాంతులయ్యారు.వెంటనే అప్రమత్తమైన స్థానికులు భక్తులు ఫైర్ భీమడోలు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పటంతో ఊపిరి పీల్చుకున్నారు. షాపు యజమాని రాజా మాట్లాడుతూ తన కుటుంబ అవసరాల నిమిత్తం చిన్న టీ స్టాల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నానని అయితే శనివారం ఉదయం రోజువారి వ్యాపారి నిమిత్తం షాపులో టీ స్టౌ వెలిగించగా ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో షాపులో సుమారు పదివేల రూపాయలు సామాగ్రి కాలి బూడిద అయిపోయాయని వాపోతున్నాడు.

# కుండపోత వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఏపీఈపిడిసిఎల్ సిఎండి హెచ్చరిక

**ప్రభాతవార్త-ఏలూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురుస్తున్న కుండపోత వర్షాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ్ ఇమ్మడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలను పర్యవేక్షించడానికి జిల్లా కేంద్రాలలో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయంలో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/టెక్నికల్ నియంత్రణలో పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫాను లేదా అధిక వర్షాల వలన విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలకు సంబంధించి అన్ని పనులు పూర్తయ్యే వరకు 24%శ%7 ఈ పర్యవేక్షణ కేంద్రాలు పనిచేస్తాయి అన్నారు. ప్రజలు తమ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, స్తంభాలు/ ట్రాన్స్ఫార్మర్లు దెబ్బ తినడం మరియు ఇతర సరఫరా సంబంధిత ఈ క్రింద నంబర్లను ఆయా సర్కిల్ పరిధిలో సమస్యలు పరిష్కరించడానికి సంప్రదించవలసినదిగా వినియోగదారులకు సూచించారు. ఏలూరులో సూపరింటెండింగ్ ఇంజనీరు నెంబర్ 9440812702కు, రాజమహేంద్రవర%శీ% సూపరింటెండింగ్ ఇంజనీరు నెంబర్ 9440812583కు ఫోన్ చేసి సమస్య తెలపాలని సూచించారు.

# అన్యాయంగా సస్పెండ్ చేశారు పోరాటం తప్పదు



నర్సాపురం. ప్రభాతవార్త : నరసాపురం 22వ వార్డు కౌన్సిలర్ భారతి సురేష్ ని కక్షపూరితంగా మున్సిపల్ సమావేశాల నుండి 2 నెలలు సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ లు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికార పార్టీ చేసే అక్రమాలను ప్రశ్నించార నే కారణంగా జనసేన పార్టీకి చెందిన నరసాపురం పట్టణ 22వ వార్డు కౌన్సిలర్ భారతి సురేష్ మున్సిపల్ సమావేశాల నుంచి 2 నెలలు సస్పెండ్ చేశారని మండిపడ్డారు. అన్యాయంగా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్ ని సస్పెండ్ చేయడం సమంజసం కాదని అభిప్రాయ పడ్డారు. ప్రశ్నించినందుకు దళితులకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే ఈ సస్పెన్షన్ ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతి సురేష్కి జనసేన పార్టీ అన్ని విధాలుగా తోడుగా ఉంటుంది అని తెలి పారు . ఈ కార్యక్రమంలో వాతాడి కనకరాజు, ఆకుల వెంకటస్వామి, తోట అరుణ, కొప్పాడి కృష్ణవేణి, బొమ్మిడి సూర్యకుమారి, భారతి సురేష్, పెమ్మాడి కిరణ్, అయితం చిన్ని, బొమ్మిడి కృష్ణమూర్తి, పోలిశెట్టి సాంబ, కొప్పాడి శ్రీనివాస్, గాది ఆదిబాబు మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై దాణా తీసుకుని ఉపయోగించండి




చాట్రాయి, జులై29, ప్రభాతవార్త : కృష్ణ మిల్క్ యూనియన్ తరపున పాడిపశువులకు సబ్సిడీపై దాణా అందిస్తున్నామని దీన్ని ఉ పయోగించి పాల ఉత్పత్తిని పెంపొందించుకోవాలని తిరువూరు పాల శీతల కేంద్రం మేనేజర్ టి.సాంబశివమూర్తి అన్నారు. చాట్రాయి మండలంలోని కొత్తగూడెం శివారు యర్రావారిగూడెం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం లోని సభ్యుల కు సబ్సిడీపై దాణా, కాల్షియం, డి వార్మింగ్ పొడులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ అందిస్తున్న దాణా వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని పాల ఉత్పత్తి తో పాటు వెన్న శాతం పెరుగుతుందని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం యూనియన్ ప్రవేశపెట్టిన సబ్సిడీ విధానాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. 2023-24 కు సంబంధించి త్వరలోనే 10 శాతం బోనస్ అందజేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ బాల శేష కుమారి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు నిత్యావసర సరుకులు అందించాలి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్టు, నిర్వాసిత మండలాల్లో మునిగిన నిర్వాసితులకు నిత్యావసర సరుకులు అందించాలని, తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జంగారెడ్డిగూడెం సీపీఎం కార్యాలయంలో చింతలపూడి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కమిటి సభ్యులు తెల్లం రామకృష్ణ అధ్యక్షత వహించారు. మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏలూరు జిల్లా ముంపులో ఉన్న ఎనిమిది మండలాల్లో పోలవరం నిర్వాసితులకు మౌలిక సదుపాయాల కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. మునిగిన నిర్వాసితులకు ఉండటానికి శిబిరాలు, విద్యుత్, వైద్యం, రాకపోకలకు సౌకర్యాలు ఇప్పటి వరకు ప్రభుత్వం కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు ఎం.జీవరత్నం, తెల్లం దుర్గారావు, జి.వెంకట్రావు, పార్టీ నాయకులు మాణిక్యాలరావు, సూర్యకిరణ్, ప్రభాకరరావు, పౌలు తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురంలో..................... జెసి సుందర్‌రెడ్డి....





నరసాపురం ప్రభాతవార్త : గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, అన్ని ఏర్పాట్లతో అధికారుల సిద్ధంగా ఉన్నారని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. శనివారం పురపాలక సంఘ పరిధిలో పొన్నపల్లి, నరసాపురం మండలం పాత నవరసపురం, క్రొత్త నవరసపురం యస్ టి కాలనీ, లాకులు, తదితర ప్రాంతాలను, గోదావరి వరద ఉధృతిని జిల్లా జాయింటు కలెక్టరు పరిశీలించారు. యస్ టి కాలనీ ప్రజలతో జిల్లా జాయింటు మాట్లాడారు. ఎన్ని కుటుంబాలు వున్నాయి, ఎంతమంది సభ్యులు ఉన్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాలకు తరలిరావడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వచ్చిన ప్రతి ఒక్కరికి వైద్య సేవలు, వైద్య సలహాలు ఇవ్వాలని అవసరాన్ని బట్టి మందులు అంద చేయాలన్నారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ వార్డు సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్లు క్షేత్రస్థాయిలోనే ఉ ండి సహాయ కార్యక్రమాలు అందించుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. గర్భిణీ స్త్రీలు ఎవరికైనా డెలివరీ తేది దగ్గర పడిన, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధులతో బెడ్ రెస్ట్ తీసుకున్న వారిని స్థానిక ప్రభుత్వా సుపత్రిలో జాయిన్ చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాన్నారు. మత్స్యకారులను వేటకు వెళ్లకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, గోదావరినది పరివాహక ప్రాంతాలలో పోలీస్ బందోబస్తు 24 గంటలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు ఆదేశించారు. గోదావరి ఏటిగట్లును నిరంతరం పర్య వేక్షించాలని, బలహీనంగా ఉన్నట్లయితే యుద్ధ ప్రాదిపదికన





రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి రాకపోకలు, ఎటువంటి పడవలు తిరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. శిధిలావస్థలో ఉన్న ప్రవేటు, ప్రభుత్వ భవనాలు గుర్తించి సురక్షిత ప్రాంతాల్లో తరలించే చర్యలు తీసుకోవా లన్నారు. ఇండ్ల మధ్యకు వరదనీరు వచ్చినచో మోటార్లుతో నీరు తోడించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పరివాహక ప్రాంతాల్లో ఎవ్వరూ సంచరించ కుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే వరద ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలలో అన్ని రకాలు మందును ఉంచి నిరంతరాయంగా పనిచేయా లన్నారు. మండల కేంద్రంలో కంట్రోల్ రూమ్ లు 24 గంటలూ పనిచేయా లని, ఫోన్ వచ్చిన వెంటనే స్పందించాలని ఆయన అన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన తాగునీరు త్రాగాలని, అంటు వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ .రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట సబ్ కలెక్టర్ యం సూర్య తేజ, పురపాలక సంఘ కమిషనరు కె వెంకటేశ్వర రావు, తహశీల్దారు యస్ యం ఫాజిల్, వివిధ శాఖల మండల అధికారులు, రెవిన్యూ, పురపాలక సంఘం సిబ్బంది, వార్డు సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.


# బలహీనమైన ఏటిగట్లు ముందే గుర్తించండి

## ముంపు ప్రాంతాల్లోనే గర్భిణీ స్త్రీలు బాలింతలు ముందుగా సురక్షిత ప్రాంతానికి రండి కలెక్టర్ ప్రశాంతి ఆదేశం



నరసాపురం: ఎలమంచిలి ప్రభాతవార్త : గోదావరి పరివాహక, తీర ప్రాంత గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి కోరారు. శనివారం పురపాలక సంఘ పరిధిలో లాకులు, నరసాపురం మండలం ధర్బరేవు డ్రైన్, వేములదీవి నల్లిక్రిక్ , బియ్యపు తిప్ప తదితర ప్రాంతాలను, గోదావరి వరద ఉధృతిని జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారితో పాటు ఆయా సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండి సహాయ కార్యక్రమాలు అందించుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. గర్భిణీ స్త్రీలు ఎవరికైనా డెలివరీ తేది దగ్గర పడిన వారు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధులతో బెడ్ రెస్ట్ తీసుకున్న వారిని స్థానిక ప్రభుత్వా సుపత్రిలో జాయిన్ చేయుటకు అన్ని చర్యలు తీసుకున్నా మన్నారు. మత్స్యకారులను వేటకు వెళ్లకుండా అన్ని చర్యలు తీసు కున్నామని, వేటకు వెళ్ళనీయ కుండా గోదావరినది పరివాహక ప్రాంతాలలో పోలీస్ బందోబస్తు పహారా చేస్తున్నామన్నారు. పడవలు, వలలు భద్రపరిచే విధంగా చర్యలుతో పాటు, మత్స్య కారుల మత్స్య సంపదను మార్కెట్ కు తరలించి అమ్మకం అయ్యేలా చూడాలని మత్స్య శాఖ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. గోదావరి ఏటిగట్లును నిరంతరం పర్య వేక్షించాలని, బలహీనంగా ఉన్నట్లయితే యుద్ధ ప్రాదిపదికన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక బస్తాలు సిద్ధం చేసుకుని పాయింట్లు వారీగా నిల్వలు పెట్టుకోవాలన్నారు. ఎటువంటి విపత్తుల పరిస్థితినైనా ఎదుర్కొ నేందుకు అధికారులు సిద్ధంగా ఉందని, ప్రజలు అప్ర మత్తంగా ఉండాలన్నారు. పుకార్లు, వదంతులు నమ్మవద్దని అధికారులు సూచన సలహాలు పాటించాలని ప్రజలకు జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేశారు.అధికారులందరూ గత అనుభవాలు జోడించి పరిస్థితిని ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టిన తరువాత తగు నివేదికలు సమర్పించాలని ఆమె ఆదేశించారు. వర్షాల కారణంగా కాలువలు, గుంటలు దాటవద్దని ప్రజలకు ఆమె సూచించారు. అదే విధంగా శిధిలా వస్థలో ఉన్న ప్రవేటు, ప్రభుత్వ భవనాలు గుర్తించి సురక్షిత ప్రాంతాల్లో తరలించే చర్యలు తీసుకోవాలన్నారు. మన బడి నాడు-నేడు పాఠశాలలో సెప్టిక్ ట్యాంకులు, గుంతలు, గోయ్యిలు ఉన్న చోట్ల ప్రమాదాలు జరగకుండా రెడ్ రిబ్బన్లు, హెచ్చరిక బోర్డులు పెట్టాలని ఆమె సూచించారు. గోదావరిలో పడవలు రాకపోకలు జరగకుండా, పరివాహక ప్రాంతాల్లో ఎవ్వరూ సంచరించకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాల న్నారు. గోదావరి పరివాహక, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉంటడంతోపాటు, పశువులు, గొర్రెలు, మేకలను మేతకు తీసుకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉ ండాలని ఆమె సూచించారు. ఇప్పటికే వరద ముంపు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలలో అన్ని రకాలు మందులతోపాటు, పాము కాటు విరుగుడు మందును ఉంచి నిరంతరాయంగా పనిచేయా లన్నారు. మండల కేంద్రంలో కంట్రోల్ రూమ్ లు 24 గంటలూ పనిచేయా లని, ఫోన్ వచ్చిన వెంటనే స్పందించాలని ఆమె అన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు అందించేందుకు మంచినీళ్ల ప్యాకెట్లను అందు బాటులో ఉంచామన్నారు. తుఫాన్ రక్షిత భవనాలలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని లోతట్టు, తీరప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు రావాలని జిల్లా కలెక్టరు కోరారు. విద్యుత్, రక్షిత మంచినీటి సరఫరాకు అంత రాయం కలగకుండా, అంటు వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు







శ్రీమతి పి.ప్రశాంతి ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట సబ్ కలెక్టర్ యం. సూర్య తేజ, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి పి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, తహశీల్దారు యస్ యం ఫాజిల్, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలక బలపములు పంపిణీ

నిడదవోలు జూలై 29 (ప్రభాతవార్త) : రోటరీ క్లబ్ నిడదవోలు ఆధ్వర్యంలో నిడదవోలు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల లోను ఒకటవ తరగతి విద్యార్థులకు పలక బలపములు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు. గొన్నబత్తుల రామారావు ఆర్థిక సహకారంతో తిమ్మరాజుపాలెం ఎలిమెంటరీ పాఠశాలలో పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ దాతల సహకారాన్ని ఆయన ప్రసాదించారు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని దానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముప్పిడి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు పడాల రంగారావు,



ఐ నీడి వెంకటకృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ పాలదాసు శ్రీనివాసరావు, కామిశెట్టి సత్యనారాయణ, బలగం అప్పారావు, గుంటుపల్లి వెంకట నాగ శివకుమార్, కేదారి శెట్టి రవికుమార్, కాళ్ళ రాంబాబు, గోపిరెడ్డి శ్రీనివాస్, నీలం నాగేంద్రప్రసాద్, బచ్చు సుమన్, గాజుల రంగారావు, పోన్న సుబ్రహ్మణ్యం, పోన్నా కృష్ణ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూరులో రెండో రోజు కొనసాగిన బీసీల నిరసన కార్యక్రమం






తణుకు , అత్తిలి , జులై 29(ప్రభాత వార్త ): తణుకు మండలం వేల్పూరులో బిసి ల పట్ల పంచాయతీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని పేర్కొంటూ రెండో రోజు బీసీల తరపున అగ్నికుల క్షత్రియులు నిరసన దీక్షలు చేపట్టారు .బిసి నాయకుడు జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బిసి ల కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం విషయమై కోర్టులో వేసిన కేసును ఉ పసంహరించుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే అనుచరులు చేసిన ప్రకటనలో నిజం లేదన్నారు .బిసిల పట్ల ప్రేమే ఉంటె వారు ఎందుకు కోర్టులో కేసు వేశారని ప్రశ్నించారు. ఏవో తెల్లకాగితాలు చూపించి కేసు ఉపసంహరించుకున్నట్లు చెప్పటం బిసి లను మోసం చేయడమే అని అన్నారు. వాస్తవానికి కోర్టు లో కేసు తొలగిపోలేదన్నారు.తగిన విధానం లేకుండా కోర్టు కేసు తొలగిపోదన్న విషయం వారికి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కమ్యూనిటీ హాళ్లు నిర్మించడానికి అవసరమ్మైన నిధులు ఉన్నప్పటికీ కోర్టు కేసు వల్ల మంజూరు చేయించలేకపోయారన్నారు .బిసి ల పట్ల వివక్షత విడనాడాలన్నారు .దీక్షలో మండల వైసీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన ఈడూరు వరాల వెంకన్న ఆలయం

అత్తిలి , జులై 29 (ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరులో ఉన్న వరాల వేంకటేశ్వరస్వామి ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు .ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి సుప్రభాత సేవ , అభిషేకం ,తోమాల సేవాకార్యక్రమాన్ని నిర్వహించారు .వివిధ పుష్పాలతో స్వామి వారిని విశేషం గా అలంకరించారు .దూరప్రాంతాలనుండి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం జరిపారు.అత్తిలి బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో స్వామి వారికి సుప్రభాత సేవ , తోమాల సేవ అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు .అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు .భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.



# లక్ష్మీనరసింహునికి విశేష అర్చనలు

.అత్తిలి జులై 29( ప్రభాత వార్త ): అత్తిలి మండలం గుమ్మంపాడు శివారు శ్రీహరి ప్రహ్లాదపురం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గోపాలాలక్ష్మి సమేత నారసింహ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా గా స్వామివారికి విశేష అర్చనలు అభిషేకాలు అర్చకుడు పూలపర్తి హరగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఇతర ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు .ఆలయ ప్రధాన నిర్వాహకుడు పూలపర్తి రవీంద్ర ఫణి గోపాల్ , గిరిజ , పూర్ణిమ , విశ్వభారతి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిపారు .

# జలమయం జగనన్న కాలనీలు జనసేన విమర్శ



ప్రభాతవార్త నరసాపురం : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 'జగనన్న కాలనీల' సందర్శన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నరసాపురం మండలం రుస్తుంబాద గ్రామ పంచాయతీ మంగళగుంట పాలెంలోని జగనన్న కాలనీలను నియోజకవర్గ జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు సందర్శించగా కాలనీ లో ఇళ్ల నిర్మాణం దీనిని చాలని పరిస్థితి నెలకొంది. కొద్ది పాటి వర్షానికే ఆ ప్రాంతం మొత్తం ముంపుకు గురి అవుతున్న సందర్భంగా అక్కడ కనపడుతుంది.జనసేన చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీల పేరుతో ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను జనానికి తెలియజేయడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, ఆకుల వెంకటస్వామి, గంటా కృష్ణ, వాతాడి రమేష్ ,బందెల ఎలిషా ,భారతి సురేష్ ,ఆళ్ల హనుమంతు కొల్లు జయరాజు మండల పొలిశెట్టి సాంబ గణేశ్ శ్రీరామ్ దుసనపూడి సత్యనారాయణ మాదం వాసు కేదాసు బాలాజీ

# ఓటు హక్కు వినియోగం సామాజిక భాధ్యత

భీమవరం జులై 29 (ప్రభాతవార్త) : ఓటు నమోదు నీ బాధ్యత - ఓటు హక్కు వినియోగం ఒక సామాజిక బాధ్యత అని, ఓటు నమోదు నిరంతర ప్రక్రియ అని, ప్రభుత్వాల ఓటర్ చైతన్య ప్రత్యేక కార్యక్రమాలుగా నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల బాలుర హాస్టల్ వార్డెన్ కడలి శ్రీనివాస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఓటు నమోదు – ఓటు హక్కు వినియోగంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. వార్డెన్ శ్రీనివాస్ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు ఏ ప్రాంతంలో ఉన్న ఆన్ లైన్ ద్వారా పూర్తి చేసి ఓటు నమోదు




చేసుకోవచ్చునని అన్నారు. అనంతరం పోలీస్ బొమ్మ సెంటర్ నుంచి విద్యార్థులతో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో బి నాగ మోహన్, పి రాజబాబు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ఆంధ్ర ద్రోహి జగన్ - తోట సీతారామలక్ష్మి

భీమవరం జులై 29 (ప్రభాతవార్త) : తెలుగుదేశం పార్టీ చంద్రబాబు హయాంలో ఉత్తర ఆంధ్ర జిల్లాలలో అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి 21,442 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా జగన్ తన 4 పాలనలో 4,375 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుచేసి ప్రాజెక్టుల నిర్మాణాల్ని పూర్తి చేయలేకపోయారని విమర్శించారు.ఉత్తర ఆంధ్రలో వైసీపీ దోచేసిన 40 వేల కోట్ల రూపాయలతో అన్ని ప్రాజెక్టుల పూర్తి చేయవచ్చన్నారు.ఉత్తర ఆంధ్రాలోని వంశధార నాగావళితో గోదావరి కృష్ణ పెన్నా నదులతో రాష్ట్రంలోని మొత్తం 69 నదులను అనుసంధానం చేయాలనికి దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు.ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తామన్న వైసీపీ విశాఖలోని ఋషికొండను గుండు కొట్టి అధికార దౌర్జన్యాలతో విశాఖపట్నం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ఉ



త్తరాంధ్ర ప్రజలు ఎన్నికల కోసం వేచి చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో జగన్ వైసీపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించనున్నారని తెలిపారు.



# మద్దిలో స్వామివారికి పంచామృతాభిషేకం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో విశేష పూజలు

# ఐటిఐ విద్యార్థిని సత్కరించిన ఉపాధ్యాయులు



లింగపాలెం ప్రభాతవార్త జూలై 29.... లింగపాలెం మండలం కే గోకవరంలో నివాసం ఉంటూ పుష్పాల వారి గూడెంలో ఉ పాధ్యాయునిగా పనిచేస్తున్న బండారు బెంజిమెన్ గారి కుమార్తె ఐటిఐ జమ్ములో మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్ లో సీటు సాధించినటువంటి సందర్భంగా బండారు మన్మోజ్ఞను లింగపాలెం మండలం ఉపాధ్యాయులు అభినందించారు మారుమూల ప్రాంతం నుండి ఐటిటీలో సీటు సాధించడం గొప్ప విషయం అని ఉపాధ్యాయులు కొనియాడారు ఈమె ఇంటర్మీడియట్ లో 1000 మార్కులు గాను 977 మార్కులు సాధించింది ఇతని కుమారుడు కూడా ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్ష%ల్లో 576 మార్కులు సాధించి ఉన్నాడు వీరిద్దరిని కూడా ఉ పాధ్యాయులు అదేవిధంగా గ్రామస్తులు బంధువులు అందరూ అభినందించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే కుటుంబరావు బి వెంకటేశ్వరరావు ఎన్ శ్రీనివాస్ తోటా సతీష్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

# నిత్య అన్నదానం ట్రస్ట్ కు లక్ష విరాళం



ద్వారకా తిరుమల,ప్రభాతవార్త: చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదానం ట్రస్ట్ కు శనివారం ఉదయం ఆలయానికి విచ్చేసిన వేమవరానికి కడియం వాస్తవ్యులు సూరపురెడ్డి జానకి రామయ్య కుటుంబ సభ్యులు1 లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సమర్పించారు.దాతకి దేవాలయ ఏఈఓ నటరాజ్ శ్రీవారి దర్శన ఏర్పాట్లు చేసి అన్నదాన బాండ్ పత్రాము స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

# భక్తులతో పోటెత్తిన చిన్న వెంకన్న ఆలయం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయం భక్తులతో పోటెత్తింది.స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడం తో వేకువజాము నుండి భక్తులు క్యూ లైన్ లో క్యూలు కట్టారు.శేషాచల కొండ భక్తుల వాహనాలతో కిక్కిరిసింది. కేశఖండన కూట్లెష్టు,టికెట్ కౌంటర్లు దర్శనం క్యూలైన్లు,అన్నప్రసాదం భవనం, ప్రసాదం కౌంటర్లు, భక్తులతో పోటెత్తాయి.ఆలయ అధికారులు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు.ఆలయ ఈ ఓ వేండ్ర త్రినాథరావు భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సుమారు 30 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు, అలాగే 10 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

# కోమటిలంకలో వరద ఉధృతిని పరిశీలించిన ఎస్పీ మేరీ ప్రశాంతి



కైకలూరు జూలై 29(ప్రభాతవార్త) కొల్లేరుకు వరద ఉధృతి రావడంతో అటువంటి ప్రయాణిస్తున్న పడవ ఆదుపుతప్పి ఉంటే పెను ప్రమాదం తప్పిన విషయం పాఠకులకు విధితమే. సంఘటన తెలుసుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి శనివారం కైకలూరు సరిహద్దు గ్రామమైన కోమటిలంక వెళ్ళి కాలువను పరిశీలించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్థానిక పోలీసులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వరద ఉధృతి కారణంగా రెండు గ్రామాలకు ప్రధాన మార్గం కావడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడతారని, వరద నీరు తగ్గేవరకు స్థానిక పోలీసులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.ఆమె వెంట కైకలూరు టౌన్ సీఐ ఆకుల రఘు, రూరల్ సీఐ బి కృష్ణ కుమార్, మండవల్లి ఎస్సై బి రామకృష్ణ లు ఉన్నారు.

# జగనన్న ఇళ్ళు లబ్ధిదారులకు కన్నీళ్లే

భీమవరం జులై 29 (ప్రభాతవార్త) : ఇళ్లు కట్టుకోకపోతే బొంగస్తామనే బెదిరింపులు ఎందుకు, ఇళ్ళా స్థలాల .. చేపల చెరువులా .. చెరువులను తలపిస్తున్నా.. జగనన్న కాలనీలు గుడ్డు మీద కూడా వైసీపీ గుడ్డు ఏమిటి .. జగనన్న కాలనీలను పరిశీలించిన జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు గొ%టిపాటిభీమవరం నియోజకవర్గం ఇంఛార్జ్ కొటికలపూడి గోవిందరావు .అధికార పార్టీ ని ప్రశ్నించారు. శనివారం గోవిందరావు పార్టీ శ్రేణుల తో కలిసి . భీమవరం - వేండ్ర గేట్ రోడ్డులోని పంపుల చెరువు వద్ద జగనన్న కాలనీను శ పరిశీలించారు

# జగనన్న కాలనీలను సత్వరమే పూర్తిచేయాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జగనన్న కాలనీలను సత్వరమే పూర్తిచేయాలని జనసేన చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జంగారెడ్డిగూడెం పట్టణంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీని శనివారం జనసేన నాయకులు,మహిళలు సందర్శించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ రోడ్లు, ఇళ్ల చుట్టూ నీరు చేరి అనేక ఇబ్బందులు పడుతున్న స్థితిలో లబ్ధిదారులు ఉన్నారని, జనసేన నాయకత్వం గుర్తించడం జరిగిందని మీడియాకు తెలిపారు. ఇల్లు కట్టుకోకపోతే రద్దుచేసి, వేరే వాళ్ళకు ఇస్తామని చెప్పి అధికారులు బెదిరిస్తున్నారని లబ్ధిదారులు జనసేన నాయకులకు చెప్పారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం మొదట గొప్పగా చెప్పింది. ఇల్లు మా ప్రభుత్వమే కట్టించి గృహ ప్రవేశాలు చేస్తామని, కనీసం లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వకుండా కష్టకాలంలో లబ్ధిదారుల మీదే ఆర్థిక భారం మోపి, ఇల్లు కట్టుకుంటే కట్టుకోండి లేకపోతే వేరే వాళ్ళకు ఇస్తామని చెప్పినా డబ్బులు లేని పేదల ఇళ్లు పునాదుల దగ్గర అలాగే ఉన్నాయని ఆరోపించారు. గత ఏడాది చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా తాము సందర్శించి చెప్పినవి కట్టు కథలు అని జనసేన పైన ఆరోపణలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఏడాది తర్వాత మరలా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శనివారం సందర్శించడం జరిగిందన్నారు. గత ఏడాది ఏ విధంగా పునాదులు, మొండి గోడలు, పునాదులతో జగన్ రాష్ట్ర నిలబడి ఉన్నాయో అదే విధంగా ప్రస్తుతం కూడా ఉ న్నాయని మేకా ఈశ్వరయ్య విమర్శించారు. ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎమ్మెల్యే కల్పించుకుని త్వరితగతిన జగనన్న కాలనీలు పూర్తి చేయాలని జనసేన తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గురుబు ఉమామహేశ్వరి, షేక్ పీరూ, చింతల నాని, తిరుమలశెట్టి రవి, డి.రాజీ, కనక

# పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

నిడమర్రు, జూలై 29, ప్రభాతవార్త : పేకాట శిబిరాలపై దాడి చేసి, రూ.75,500లు నగదు, 11మందిని అదుపులోకి తీసుకున్నట్లు నిడమర్రు ఎస్సై శ్రీను తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిడమర్రు మండలం తోకలపల్లి గ్రామ శివారులో ఇంటి వద్ద పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి, ఏనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 71వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, పెదనిండ్రకొలను గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి,ముగ్గుని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.4500లు నగదు, ఐదు మోటారు సైకిళ్లు సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు నిడమర్రు ఎస్సై శ్రీను తెలిపారు.



# జగనన్న కాలనీ లబ్ధిదారులకు కన్నీళ్లు

నిడమర్రు, జూలై 29, ప్రభాతవార్త : జగనన్న కాలనీల పరిస్థితి చూస్తుంటే లబ్ధిదారులకు కన్నీళ్లు వస్తున్నాయని జనసేన ఉ ంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు శనివారం ఉ ంగుటూరు నియోజకవర్గ పరిధి ఉంగుటూరు, గోపాలపురం, భీమడోలు, నిడమర్రు, ఎస్.కొండేపాడు గ్రామాల్లోని జగనన్న కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలోని కాలనీల చెరువులను తలపిస్తున్నాయన్నారు. లే అవుట్లలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షుడు పంది రాంబాబు,ఎంటి.ప్రసాద్, ఉ ప్పాకపాడు జనసేన పార్టీ ఎమ్పీటీసీ చింటి మంగరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి గంగుమోలు చినరత్తయ్య, నిడమర్రు గ్రామ



జనసేన ఉపాధ్యక్షుడు కొట్టే సాయి, సుబ్బయ్య, శ్రీను, తోట శ్రీను, కొత్తపల్లి చంటి, కె.నాగు, కె.సత్తి, భీమడోలు మండల పార్టీ అధ్యక్షుడు ప్రత్తి మదన్, తాడిమళ్ల రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలోఫెయిల్యూర్ ఆఫ్ జగనన్న కాలనీ ల కార్యక్రమం

అత్తిలి , జులై 29( ప్రభాత వార్త ):జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఫెయిల్యూర్ ఆఫ్ జగనన్న కాలనీ కార్యక్రమం తణుకు, ఇరగవరం, అత్తిలి, మండలాల్లో నిర్వహించారు. విడివాడ రామచంద్ర రావు మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం మేలుకొని ప్రజలకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో మౌలిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. సరిహద్దు రాళ్లు లేని స్థలాల్లో సరిహద్దు రాళ్లు ప్రభుత్వం వారు వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఏవరి స్థలం ఏవరిదో కూడా తెలియని స్థితిలో ఉన్న ఈ ఇళ్ల స్థలాలు సరిచేయాలని, చెరువులో నిండి ఉన్న ఈ స్థలాలను వెంటనే మట్టిపూర్చాలని పార్టీ తరఫున రామచంద్ర



రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తణుకు మండలం ఇరగవరం మండలం అత్తిలి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు , నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# మహిళల ఉపాధి కోసం కేంద్రం ఉద్యోగిని స్కీం

తణుకు , అత్తిలి , జులై 29 ( ప్రభాత వార్త):పశ్చిమగోదావరి జిల్లా మహిళా మోర్చా కార్య వర్గ సమావేశం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి అధ్యక్షతన తణుకు బిజెపి కార్యాలయంలో జరిగింది .మహిళ ప్రవాస్ యోజన ఇన్చార్జ్ కె.శ్రీ సుధ మాట్లాడుతూ మహిళలకు కేంద్రం బిజెపి ప్రభుత్వం మోడీ మహిళకు ఎన్నో పథకాలు పెట్టారని దాంట్లో భాగంగా ఉద్యోగిని స్కీం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి పథకం ద్వారా వ్యాపారం చేసుకునే నిమిత్తము 3 లక్షల రూపాయలు సబ్సిడీతో ఇస్తున్నారని తెలిపారు. బిజెపి సీనియర్ మహిళలనేతు ఎస్ మాలతి రాణి ని, సి హెచ్ నాగలక్ష్మి ని సన్మానించారు. తణుకు పాత ఊర్లో ఉన్న గవర్నమెంట్ ఎస్సీ బాలుర హాస్టల్ మహిళా లు సందర్శించి విద్యార్థులను బాగోగులు అడిగి తెలుసుకున్నారు, అనంతరం మొక్కలు నాటినారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల్ కిషోర్,రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర మహిళా మోర్చా ఇన్చార్జ్ భూపతిరాజు శ్రీనివాసవర్మ , జిల్లా ఇన్చార్జి విజయవాణి , జిల్లా బిజెపి అధ్యక్షుడు నారిన్ని తాతాజీ ,జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి, కొప్పూరి వెంకటరెడ్డి ,టౌన్ బిజెపి ప్రధాన కార్యదర్శులు పి.అవినాష్ కాంత , బి.నాగరాజు , జిల్లా మహిళ మోర్చ్ మహిళలు పాల్గొన్నారు.

# దువ్వ లో ఆరోగ్య శిబిరం

తణుకు , అత్తిలి– జులై 29( ప్రభాత వార్త ): వేల్పూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని దువ్వ గ్రామంలో కాయమ్మ వీధి ప్రాంతంలో వైద్యాధికారి డాక్టర్ టీవీఎల్ ఎన్ శారద ఆదేశాల మేరకు వర్షాకాలంలో వచ్చే మలేరియా,డెంగ్యూ, జ్వరాలు నివారణ అవగాహనా సమావేశము దువ్వ ఆరోగ్య సహాయకులు ఎంపీ వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జాతీయ ఉపాధిహామీ పథకం సహాయకులు హనుమంతు,ఉపాధిహామీ పథకం కూలీల నాయకులు కొడవటి.వీరయ్య ఉపాధిహామీ పథకం కూలీలు పాల్గొన్నారు.అందరికి మలేరియా జ్వరాలు నివారణకు అవగాహనా కరపత్రాలు పంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అందిస్తున్న ఫామిలీ డాక్టర్ సేవలు,విలేజ్ క్లినిక్ ద్వారా సేవలు,గ్రామాల్లో క్షేత్రస్థాయిలో హెల్త్ అసిస్టెంట్లు, ఏ. ఎన్. ఎమ్ ,ఆశా కార్యకర్తలు సేవలు వినియోగించుకోవాలని కోరారు. వర్షాకాలంలో ఎదురయ్యే అన్నివ్యాధులకు నివారణ పరీక్షలు మందులు ఆరోగ్యకేంద్రాల్లో సిద్ధంగా అధికారులు ఉంచారు.

# కాలం ఏదైనా కలుషితం తప్పదు - ఇది కొచ్చర్ల గ్రామం దుస్థితి

కలిదిండి జూలై 29 (ప్రభాతవార్త): కలిదిండి మండలంలోని కొచ్చర్ల గ్రామంలో కలుషితమైన త్రాగు నీటిని సరఫరా చేయడంతో అనేకమంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని గ్రామంలోని కొంతమంది ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొచ్చర్ల గ్రామంలో ఉన్న కర్రా డ్రైన్ లో నీరంతా పంట కాలవలో కలవడంతో అదే మురికి నీటిని పైపుల ద్వారా మంచినీటి చెరువుని నింపడంతో గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. అలాగే ఈ మంచినీటి చెరువుకు ఎటువంటి ఫెన్సింగ్ లేకపోవడంతో గేదెలు, పందులు, కుక్కలు మంచినీటి చెరువులోకి మలమూత్ర విసర్జన చేస్తున్నా అధికారులు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఫిల్టర్ బెడ్లు కూడా బాగు చేయకుండా అదే మురికి నీటిని వర్షాకాలం, శీతాకాలం, వేసవికాలం



అనే తేడా లేకుండా మంచినీటి కుళాయిల ద్వారా సరఫరా చేయడంతో గ్రామంలోని ప్రజలు అనేక వ్యాధులకు గురి అవుతున్నారని, అధికారులకు ఎన్నిసార్లు తమ గోడు వినిపించినా పట్టించుకునే నాధుడే లేదని కొందరు మండిపడుతుండగా, గ్రామ ప్రజలు మరి కొంతమంది అయితే కర్ర డ్రైన్ లో నుండి వచ్చే నీరంతా పంటకాలువలోనికి కాకుండా మురికి కాలువ వైపు డ్రైన్ నిర్మించి కాలువలో కలపాలని కోరుకున్నారు. గ్రామంలోని కొంతమంది అయితే ఫిల్టర్ బెడ్లు బాగు చేయడానికి నిక్కలేదు గాని సర్పంచ్ డ్రైనేజీలు కడతామంటూ కొందరికి నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేస్తున్నారు. అలాగే కొన్ని ప్రదేశాల్లో కనీసం సిమెంట్ రోడ్లు కూడా లేవని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.జల జీవన్ మిషన్ పేరుతో ప్రచారమే తప్ప ప్రాథమికంగా తీసుకోవాల్సిన చర్యలను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

## సర్కార్ కాలువపై వాహనాల రాకపోకలు నిషేధం


కైకలూరు జూలై 29 (ప్రభాతవార్త) కైకలూరు మండలం కొల్లేటికోటలోని శ్రీ పెద్దింటి అమ్మవారి గుడికి వెళ్ళే రహదారిలోని సర్కార్ కాలువ పై ఉన్న వంతెన వద్ద వరద ప్రవాహము ఎక్కువగా ఉండుట వలన మరియు కర్రల వంతెన మరమ్మత్తు లో వున్న0దున, సర్కార్ కాలువ కర్రల వంతెన పై వాహనముల రాకపోకలు నిషేధించినట్లు కైకలూరు రూరల్ ఎస్సై జ్యోతిబాస్ తెలిపారు. శనివారం సర్కార్ కాలువ పై ఉన్న వంతెనను ఎస్సై పరిశీలించి వంతెన పై కేవలం పాదచారులు మరియు మోటార్ సైకిల్ లకి మాత్రమే అనుమతి అని,అందువలన సర్కార్ కాలువ వంతెన పై నుండి వెల్లదలిచిన వారు వేరే ఇతర మార్గముల ద్వారా వెళ్లవలసినదిగా కోరారు.

## జగనన్న కాలనీలో వద్ద జనసేన నిరసన



జీలుగుమిల్లి, జూలై-29, ప్రభాతవార్త: మండలం లోని పాలచర్ల గ్రామంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ చిర్రి బాలరాజు మరియు జన సైనికులు కార్యకర్తలు నాయకులతో కలిసి జగనన్న గృహాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ అధికారులకు వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ నిరుపేదల కోసం కేటాయిస్తున్నటువంటి జగనన్న ఇల్లు పథకంలో ఇల్లు ఇప్పటి వరకు మొదలు పెట్టలేదని అన్నారు .రూ 89 వేల కోట్లు కేటాయించాము అని చెప్పుకోవడమే గాని ఎక్కడ ఇల్లు కట్టిన దాఖలాలు లేవని అన్నారు భూములను అధికార నాయకులు అమ్ముకుంటున్నారని విమర్శించారు. ఇచ్చిన భూములు వర్షాకాలంలో నదుల వలే తలపిస్తున్నాయని అన్నారు. ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏంటి అని ప్రశ్నించారు. ఈ సమస్యను అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వాన్ని మొద్దు నిద్ర లేపే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరు పేదలకు ఇల్లు ,వైద్యం, విద్యా, త్రాగునీరు అందాలంటే జనసేన అధికారంలోకి వస్తే మాత్రమే అవుతుందని అన్నారు. ఈ చేతకాని వైసీపీ ప్రభుత్వం ఉన్నంతవరకు ప్రజలకు కష్టాలు తప్పవని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కోలా మధు, కర్రీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగని గోదావరి వరద ఉధృతి



పోలవరం ప్రభాత వార్త 29 :ఎగువ ప్రాంతాల్లో వర్షాలు నిదానించినా గోదావరి మాత్రం వరద నీటితో ఉరకలేస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శనివారం సాయంత్రం 4 గంటలకు 55.40 అడుగులకు చేరుకోవడంతో మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. భద్రాచలం వద్ద గోదావరిలో 15లక్షల 59 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తోంది. వరద తీవ్రత అంతకంతకూఎక్కువవుతుండడంతో పోలవరం మండల ప్రజలు భయాందోళనచెందుతున్నారు.వరద గోదావరి ఇరువైపుల గట్లను తాకూతు పరవళ్లు తొక్కుతుంది. పోలవరం ప్రాజక్టు స్పిల్ వే వద్ద 33.880 మీటర్ల నీటిమట్టం చేరుకుంది. ఎగువ కాఫర్ డామ్ వద్ద 35 మీటర్ల నీటిమట్టం నమోదైంది. దీంతో స్పిల్‌వే గేట్ల నుండి 12,82,872 క్యూసెక్కుల నీటిని స్పిల్ వే గేతలను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు.ప్రాజెక్ట్ కు వెళ్లే ఏకైక వంతెన మార్గంకు సమానంగా వరద నీరు ప్రవహిస్తుంది. ఉద్రుతంగా వస్తున్న కొండవాగుల నీరు కడెమ్మ స్లూయిస్ నుండి గోదావరిలోకి కాలవ వలసి ఉంది.కాని గోదావరి వరద ప్రవాహం కడెమ్మ స్లూయిస్ తలు పులను తాకి ఉ న్నాయి.తలుపులు మూసుకు పోయాయి. దీంతో కొండ వాగుల వరద నీరు వెనక్కు ఎగదన్ని పోలవరం మండల తహాశిల్దార్ కార్యాలయంకు వెళ్లే రహదారి ఇరువైపుల ఉన్న పొలాలను ముంచెత్తింది.వందలాది పొలాలు ఇలా ముంకు గురైనాయి.

## ప్రజారోగ్యానికి పెద్దపీట వేసింది వైకాపా ప్రభుత్వమే



కొయ్యలగూడెం, జులై-29, ప్రభాతవార్త: కొయ్యలగూడెం మండలం బయ్యానగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నందు హాస్పిటల్ దెవలప్మెంట్ సోసైటీ చైర్మన్ ఎంపిపి గంజిమాల రామా రావు అధ్యక్షతన సమావేసం జరిగింది. ఈ సందర్బంగా రామా రావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యం రంగానికి పెద్ద పీట వేసి, హాస్పిటల్ కి అవసరమైన అన్ని రకాల పరికరాలు అందచేసి, మందుల కొరత లేకుండా 175 రకాల మందులు ఇవ్వటం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి సి బయ్యానగూడెం సర్పంచ్ శ్రీమతి లింగిశెట్టి అనంత లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడు తూ ఆసుపత్రి పరిధిలో గల అన్ని గ్రామాలకు మంచి వైద్య సేవలు అందుతు న్నాయి అని అన్నారు. హాస్పిటల్ అభివృద్ధికి గ్రామ ప్రజలు మరియు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతంపేట సర్పంచ్ శ్రీమతి తోటకూర పద్మావతి, ఆసుపత్రి వైద్య అధికారి కే విజయ కృష్ణ, విస్తరణాధికారి ఎల్ సుబ్రహ్మణ్యం ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉచిత దంత వైద్య శిబిరం


**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు బాపూజీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విలేఖర్లకు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానిక సూర్య దంత వైద్యశాలలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ చామర్తి శివకుమార్ వైద్య పరీక్షలు చేస్తారన్నారు. పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నాయకులు కోటేశ్వరరావు, బోడా సత్యనారాయణ, డీఎస్.రెడ్డి, ఉమర్ ఆలీషా కోరారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు సామాగ్రి పంపిణీ



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మానవ సేవే మాధవసేవ అని స్థానిక అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు నిరూపించారు. స్థానిక అమ్మ స్వచ్ఛంద సేవాసంస్థ వారు శనివారం బుట్టాయగూడెం మండలం లంకలపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 150 మంది విద్యార్థినులకు సామాగ్రి పంపిణీ చేశారు. దాతల సహకారంతో పాఠశాల విద్యార్థినులకు సుమారు రూ.50వేలు విలువైన దుప్పట్లు, తలగడలు, కంచాలు, గ్లాసులు పంపిణీ చేసినట్లుసంస్థ ప్రధాన నిర్వాహకుడు కురెళ్ళ రాంబాబు శర్మ తెలిపారు. సహకరించిన దాతలు మాట్లాడుతూ తమకు తోచిన సాయంచేశామన్నారు. ప్రిన్సిపల్ నాగప్రసన్నదేవి దాతలకు తమ పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కురెళ్ళ రాంబాబు, గరిమెళ్ళ గంగాధర శాస్త్రి, కొంచాడ ప్రసాద్, కూచిభొట్ల రాము, విశ్వనాథ్, లక్కవరం బాబు తదితరులు పాల్గొన్నారు.

## పారిజాతగిరిలో విశేష పూజలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నల్లూరి రవికుమాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరి కనిపించారు.భక్తులకు బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన నాటకశాల వెంకటరాజు,శ్రీనివాసపురానికి చెందిన చెల్లు లోకేశ్వరరావు ఉభయదారులుగా అన్నప్రసాద వితరణ చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

## శ్రీ రంగనాథరాజును కలిసిన జడ్పీ చైర్ పర్సన్



పెనుమంట్ర, జులై-29, ప్రభాతవార్త: మాజీ మంత్రి ఆచంట శాసన సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజుని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ కలిశారు. ఈ సందర్భంగా రంగనాథ రాజు అభినందనలు తెలియజేస్తూ జిల్లా పరిషత్ ను ఉమ్మడి జిల్లా లో అభివృద్ధి పదం లో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్ సి పి ., బి.సి., సెల్ జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి



పెనుమంట్ర, జులై-29, ప్రభాతవార్త: ఆచంట మండలం లో అయోధ్యలంక, మర్రిమూల, పుచ్చలంక, నేతలవారి పేట, రావి లంక, భీమలాపురం తదితర లంక ముంపు గ్రామాల్లో మాజీ మంత్రి ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాధరాజు పర్యటించారు. లంక గ్రామాల్లో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా అదుకుంటామని తెలిపారు. ప్రతి ఏరియా లలో స్పెషల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. రేపటి నుండి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## వెన్ను నొప్పి బాధితునికి రూ.3లక్షలు మంజూరు




**బుట్టాయగూడెం, జులై 29, ప్రభాతవార్త :** బుట్టాయగూడెం మండలం కంద్రికగూడెం గ్రామానికి చెందిన గానుగుల నాగేశ్వరరావు (62) హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో వెన్ను సంబంధిత వైద్య చికిత్స నిమిత్తం పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శనివారం దుద్దుకూరులోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుంచి రూ.3లక్షలు మంజూరు పత్రాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయనకు తక్షణమే రూ.3లక్షలు సీఎం సహాయ నిధి నుంచి వైద్యం నిమిత్తం మంజూరు చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలరాజుకు ధన్యవాదాలు తెలిపారు.

# గోదావరి వరద పెరుగుదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండండి : కలెక్టర్

**-సహాయ పునరావాస కార్యక్రమాలు అత్యంత సమర్ధవంతంగా సాగాలి**

**-నిరంతరాయంగా కలెక్టరేట్ లో 18002331077 కంట్రోల్ రూమ్**



**ప్రభాతవార్త-ఏలూరు :** గోదావరి వరద పెరుగుతున్న దృష్ట్యా అధికారులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మరింత అప్రమత్తం చేశారు. శనివారం ఏలూరు నుంచి వరద సహాయ పునరావాస కార్యక్రమాల విధుల్లో ఉన్న జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఐటిడిఏ పివో, ఆర్డివోలు, డిపివో, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ, డియంహెచ్ ఓ, డిఆర్డిఎ పిడి, ఇతర ప్రత్యేకాధికారులు, సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి వరద పరిస్థితిపై ప్రత్యేకంగా సమీక్షించారు. వరద ప్రబావం ఉన్న ప్రాంతాల్లో సహాయ పునరావాస కార్యక్రమాలు అత్యంత సమర్ధవంతంగా సాగాలన్నారు. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉ ఒడాలన్నారు. గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో బాధితులకు అందుబాటులో ఉంటూ ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరి ఇంకా పెరిగితే ముంపుకు గురయ్యే ప్రాంతాల కుటుంబాలను కూడా ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి భోజన ఏర్పాట్లు చేయడంతోపాటు ఎవరైతే ఇళ్లదగ్గర ఉన్నారో వారికి నిత్యావసర వస్తువులు అందించాలన్నారు. వేలేరుపాడు మండలానికి జాయింట్ కలెక్టర్, కుక్కునూరు మండలానికి ఐటిడిఏ ఇంఛార్జి పివో పర్యవేక్షకులుగా ఉంటారన్నారు. ప్రతి పునరావాస కేంద్రానికి నియమించిన ఇంఛార్జిలు ఎలా పనిచేస్తున్నదీ కలెక్టర్ వాకాబు చేశారు. నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో ఏడున్నర కిలోలు గల 15 వందలు కూరగాయల కిట్లను సిద్ధం చేశారన్నారు. కూరగాయల కిట్లను ప్యాకింగ్ చేసేందుకు అందుబాటులో ఉన్న డ్వాక్రా సభ్యులను సిద్దంగా ఉంచుకోవాలని డిఆర్ డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. శనివారం రాత్రి విద్యుత్ సరఫరా విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వరద ప్రభావ మండలాల్లో ఎక్కడైనా రోడ్లకు గండ్లు పడితే వెంటనే వాటిని పూడ్చివేసేందుకు ఆర్అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాల్లో అవసరమైన మేర మందులను అందుబాటులో ఉంచాలని డియంహెచ్ఓను ఆదేశించారు. పాముకాటు విరుగుడు మందులను కూడా సిద్దంగా ఉంచాలన్నారు. పునరావాస కేంద్రాలకు వరద ప్రభావిత గ్రామాలకు రక్షిత నీటి సరఫరా, మంచినీటి వనరుల పునరుద్ధరణ నిర్వహణా చర్యలను సమర్ధవంతంగా పర్యవేక్షించాలని ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇని కలెక్టర్ ఆదేశించారు. దీనిపై ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణ మాట్లాడుతూ వేలేరుపాడులో మంచినీటి సరఫరాకు సంబంధించి అన్ని చర్యలు తీసుకువ్నామని ముంపుకు గురైన గ్రామాలకు నిత్యావసర వస్తువులతో పాటు వాటర్ ప్యాకెట్లను బోట్ల ద్వారా పంపుతున్నామని వివరించారు. కుక్కునూరుకు సంబంధించి దాచారం, కెవ్వాక, మర్రిపాడు, పులపగూడెం, ఆర్అండ్ ఆర్ కాలనీలోని పునరావాస కేంద్రాల్లో అవసరమైన మేర వాటర్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడమే కాకుండా తమ ఆదేశాలు మేరకు ఇటీవల హ్యాండ్ బోర్లను కూడా ఏర్పాటుచేశామన్నారు. దాచారం కాలనీల్లో మరిన్ని టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. దాచారం గ్రామంలో ఇంటింటికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. వరద ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై దృష్టిపెట్టాలని డిపివోలు కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు డిపిఓ టి. శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలకోసం 225 శానిటేషన్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. దాచారం, కెవ్వాక, మర్రిపాడు, పులపగూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భూదేవిపేట, శివకాశీపురంలో యంపిపి స్కూలు, చర్చిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో కూడా శానిటేషన్ కార్యక్రమాలకు సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు. వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ఉన్న 6 మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు నీటితో నింపడం జరుగుతుందన్నారు. ఇందుకు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడం జరిగిందన్నారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన వాహనాలను డిటిసి ద్వారా అందుబాటులో ఉంచుతున్నామన్నారు. తమ ఆదేశాలు మేరకు పునరావాస కేంద్రాలు, వరద ప్రభావిత గ్రామాల్లో దోమల బెడద లేకుండా రాత్రిపూట 22 ఫాగింగ్ యంత్రాల ద్వార ఫాగింగ్ చేయడం జరుగుతుందన్నారు. పునరావాస శిబిరాలనుంచి వెళ్లేటప్పుడు ఆయా కుటుంబాలకు రూ. 2 వేలు, వ్యక్తులకు వెయ్యి రూపాయలు అందచేయవలసి ఉంటుందని ఈ దృష్ట్యా పునరావాస కేంద్రాల్లో ఉన్నవారి వివరాలు పొందుపరిచేందుకు రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అదేశించారు.

## రౌడీషీటర్ల కదలికలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తాం : నగర సీఐలు స్పష్టీకరణ



ప్రభాతవార్త-ఏలూరు : నగరంలో రౌడీ షీటర్ల కదలికలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాలు నిరోధానికి చర్యలు తీసుకోవాలని ఏలూరు నగర టౌన్ సిఐలు నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాలపై శనివారం ఏలూరు నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో వన్టౌన్ సిఐ ఎన్.రాజశేఖర్, టూ టౌన్ సీఐ చంద్రశేఖర్, త్రీటౌన్ సీఐ కోమాకుల శివాజీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ ఏలూరు నగరంలో నేరాలు అదుపునకు ప్రణాళిక బద్ధంగా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో నేరాల నియంత్రణకు రౌడీల కదలికలపై సమన్వయంతో నిఘా ఉంచి రౌడీయిజాన్ని, దందాలను అరికడతామన్నారు. అలాగే ఏలూరు నగరంలో విద్యాసంస్థలు, కళాశాలలు వద్ద ఆకతాయిల ఆగడాల నిర్మూలనకు నిరంతర పర్యవేక్షణ ఉంచుతామన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. నగరంలో ఎప్పటికప్పుడు అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని సేకరించి వాటి నిర్మూలనకు సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి సమయాల్లో దొంగతనాలు నివారణకు పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవహరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి ఆస్తి నష్టాలు, నేరాలు, మహిళలు, బాలికలపై లైంగిక వేధింపులు నివారించేందుకు చర్యలు తీసుకుంటామని సిఐలు చెప్పారు.

# మణిపూర్ ప్రజలకు రక్షించాలి



పెనుమంట్ర, జులై-29, ప్రభాతవార్త: మణిపూర్ మహిళలను ప్రజలను రక్షించాలని, బిజెపి ముఖ్యమంత్రిని తొలగించాలని సిఐటియు పశ్చిమగోదావరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం మార్టేరు సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో కొద్దిసేపు రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. బిజెపి దుష్ట కౌగిలి నుంచి మణిపూర్ ను ,భారతదేశాన్ని రక్షించుకుందాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ భారతదేశం సాంప్రదాయ బద్ధంగా ప్రపంచానికి ఆదర్శంగా ఉన్న దేశంలో ఈదేశ ప్రతిష్టను నాశనం చేసే విధంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండి చేస్తుందని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి భారత ప్రతిష్ట గురించి మాట్లాడే ప్రధానమంత్రి దేశంలో మహిళల మీద దాడి జరిగితే దాన్ని ఖండించడానికి, దానిమీద మాట్లాడటానికి సిద్ధంగా లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. మణిపూర్ లో జరుగుతున్న హత్యలను, మానభంగాలను, మారణ హోమాన్ని బయట ప్రపంచానికి తెలియనివ్వకుండా ఇంటర్నెట్ కట్ చేసి, మీడియాని నియంత్రించి ఇష్టారాజ్యంగా చేస్తున్న మతోన్మాద దాడులు ప్రపంచానికి తెలిసి ముక్కున వేలేసుకునే పరిస్థితి దాపురించిందని అన్నారు. బిజెపి పాలన ఇంత దారుణంగా ఉంటుందా అని ప్రజలు నివ్వెరపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకుని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని తొలగించాలని, మహిళలపై దాడులు చేసిన దుష్టులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ నాయకురాలు డి కళ్యాణి ఏ అజయ్ కుమారి కూడా మాట్లాడారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్వి గోపాలం, బి వాసుదేవరావు, కర్రీ నాగేశ్వరరావు, కే ఝాన్సీ లక్ష్మి , కేతా గోపాలన్ , సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు , కూసంపూడి సుబ్బరాజు, ఎస్ వెంకటేశ్వరరావు, పిల్లి ప్రసాదు , తదితరులు పాల్గొన్నారు.

## భాధితులను ఆడుకోవడంలో ప్రభుత్వం విఫలం - మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్



కుక్కునూరు, జూలై-29, ప్రభాతవార్త: గోదావరి వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పోలవరం మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసులు ఆరోపించారు. శనివారం వరద బాధితులను పరామర్శించడానికి కుక్కునూరు వచ్చిన ఆయన ఎ - బ్లాక్ లోని వరద బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెల్లరాయిగూడెం పునరావాస కేంద్రాలకు వెళ్లి వరద బాధిత కుటుంబాల వారితో మాట్లాడి, కుక్కునూరులో టిడిపి సీనియర్ నాయకులు ముప్పావు సత్యనారాయణ దగ్గర విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది అన్నారు. గత యేడాది వచ్చిన వరదలకు నష్ట పరిహారం నేటి వరకు ఇవ్వలేదని ప్రతి బాధిత కుటుంబానికి రూ 10 వేలు ఇస్తామని చెప్పి కేవలం రూ 2 వేలు మాత్రమే అది కూడా అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. ప్రజలు ఆపత్కాలంలో ఉన్నప్పుడల్లా టిడిపినే ముందుంటుందని స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో వాహనాలు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాలకు తరలిస్తుందని మొడియం చెప్పారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి చేయలేదు, నిర్వాసితులకు న్యాయం చేయలేదని, తమ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు నిర్మించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలలోనే నేడు బాధితులు తలదాచ్చుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం తీరు చూస్తుంటే ప్రాజెక్టు పూర్తి చేయకుండా, నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వకుండా బలవంతంగా ఖాళీ చేయించే విధంగా ఉందన్నారు. ఈ యేడాదైనా వరద బాధితుల డేటా సక్రమంగా తీసుకుని నష్టపరి ఇవ్వాలని శ్రీనివాస్ హితవు పలికారు. ఈయన వెంట టిడిపి సీనియర్ నాయకులు ముప్పాల సత్యనారాయణ, కుచ్చర్లపాటి అప్పలరాజు, దండు నారాయణరాజు, కుక్కునూరు ఉప సర్పంచి పిచ్చుక రాజు, లంకాల రాజు, మురళి మోహన్, అంగిరేకుల బాలాజీ, రాయి శ్రీనివాసరావు పలువురు ఉన్నారు

# గోదావరి పరవళ్ళు భయం గుప్పిట్లో మండల ప్రజలు

కుక్కునూరు, జూలై-29, ప్రభాతవార్త: కుక్కునూరు. గత మూడు రోజులుగా గోదావరి వరద ఉధృతంగా పెరుగుతూ మండలాన్ని చుట్టుముట్టింది. భద్రాచలం లో 55.40 అడుగులకు చేరి మూడవ ప్రమాద హెచ్చరికను దాటి ఉధృతంగా పెరుగుతుంది. శనివారంనాడు మండలంలోని సినిమా హాల్ సెంటర్, గణేష్ నగర్, మసీదు సెంటర్ లకు చెందిన100 కుటుంబాలను కివ్వాక పునరావాస కేంద్రానికి తరలించారు. బెస్తగూడెం ఎస్సీ కాలనీకి చెందిన 150 కుటుంబాలను రావికుంట పునరావాస కేంద్రానికి, కౌండిన్యముక్తి కి చెందిన 50వరద బాధిత కుటుంబాలను మర్రిపాడు పునరావాస కేంద్రానికి తరలించే ఏర్పాట్లు అధికారులు చేస్తున్నారు. గత పది రోజులుగా గోదావరి వరద ఉధృతి కొనసాగుతుండటంతో మండలంలోని ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరి ముంచెత్తడంతో 30 గ్రామాలకు మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. వరద ఉధృతి అంతకంతకూ పెరుగుతుండటంతో చీరవల్లి.. వింజరం, వేలేరు.. బూర్గంపాడు మధ్య ప్రధాన రహదారి ని వరద ముంచెత్తింది. దీంతో మండలం పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. గత మూడు రోజులుగా ఎటూ వెళ్లే రహదారి సౌకర్యం లేకపోవడంతో, ప్రయాణీకులు, అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్ కి వెళ్లే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే గత పది రోజులుగా గొమ్ముగూడెం గ్రామానికి చెందిన 253 కుటుంబాలను, రేపాకగొమ్ము గ్రామానికి చెందిన 203 కుటుంబాల వరద బాధితులను రావికుంట,పునరావాస కేంద్రంలో, కుకునూరు ఏ బ్లాక్లలోని 350 వరద బాధిత కుటుంబాలను కివ్వాక ఆర్ ఆర్ కాలనీలో తరలించి వీరికి భోజనం, మంచినీరు, విద్యుత్, వైద్యం వంటి సౌకర్యాలు కల్పించినట్లు తహసీల్దార్ తెలిపారు. వరద ఉధృతంగా పెరుగుతుండటంతో మండల కేంద్రంలోని మసీదు సెంటర్, దాసరి బాజారు, రజక బజారు లలో ఇళ్లల్లోని కివరద చేరి ముంచెత్తుతుంది.స్త్రీధర గ్రామంలోముస్లిం బజార్ లో వరదనీరు చేరిందిగత ఏడాది వరద ఎక్కువగా రాదని సామానులు ఇళ్ళల్లోనే వదిలి వెళ్లడం వరద ఎక్కువగా వచ్చి ఇళ్ళల్లోని సామానులు కొట్టుకుపోవడం, ఫ్యాన్ వంటివి నీళ్లలో మునిగి పాడైపోవడంతో ఈ ఏడాది ఓ వైపు వరద పెరుగుతుండటంతో ట్రాక్టర్లపై ఇళ్ళల్లోని అన్ని సామానులు తీసుకొని పిల్లలు, వృద్ధులతో పునరావాస కేంద్రాలకు కన్నీరు పెట్టుకుంటూ తరలి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది .వరదపెరుగుతుండటం తో ముంపు మండలాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు

## దివ్యాంగుల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే ఆళ్ల నాని

**-దివ్యాంగులకు మూడు చక్రాలు వాహనాలు పంపిణీ**



ప్రభాతవార్త-ఏలూరు : దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఉపముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సహకార సంస్థ ఆధ్వర్యంలో 10 మంది దివ్యాంగులకు ఒక్కోటి రూ.లక్షా ఇరవై వేల విలువ చేసే త్రిచక్ర వాహనాలను (స్కూటీ) ఆయన శనివారం అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు భగవత్ స్వరూపులని, శరీరంలో ఏదైనా అవయవ లోపం ఏర్పడినా అంతకు కొన్ని రెట్ల జ్ఞాన సముపార్జన చేసుకోగల స్వయం సుశిక్షితులని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో జీవన గమనంలో మొక్కవోని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహకార సంస్థ ఛైర్మన్ ముంతాజ్ పఠాన్, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# టమాటోకు బదులు ఇవి ..



కూరల్లో రుచి, గ్రేవీ కోసం టమాటో వాడడం మనకు అలవాటే! అయితే గత కొన్ని రోజులుగా దీని ధర ఆకాశాన్నంటుతుండడంతో చాలామందికి అందుబాటులో లేకుండా పోయింది. ఈ క్రమంలోనే దీనికి ప్రత్యామ్నాయాల్ని వెతుక్కునే పనిలో పడ్డారు చాలామంది. మీరూ అంతేనా? అయితే ఇవి ప్రయత్నించండి..!

- కొన్ని వంటకాల్లో పులుపుదనం కోసం టొమాటోన్ని వాడుతుంటారు. ఇలాంటప్పుడు కొద్దిగా చింతపండు లేదంటే దాని గుజ్జు వేసినా.. ఆ వంటకానికి పులుపుదనం రావడంతోపాటు రుచి తగ్గకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే కూర చిక్కదనం కూడా పెరుగుతుంది.



- కూర చిక్కదనం కోసం టమాటోకు ప్రత్యామ్నాయంగా ఉల్లిపాయల్ని కూడా ఉపయోగించచ్చు. ఈ క్రమంలో ఉల్లిపాయల్ని దోరగా వేయించి పేస్ట్‌లా మిక్సీ పట్టుకొని కూరల్లో వాడుకోవచ్చు. అయితే అది కూడా తక్కువగా వాడతేనే కూర ఘాటుగా ఉండకుండా, దాని రుచి మారిపోకుండా జాగ్రత్త పడచ్చు.
- ఉసిరి పొడి, ఆమ్‌చూర్ పౌడర్.. వంటివి కూడా కూరలకు రుచిని అందించడంతో పాటు.. పులుపుదనాన్నిస్తాయి. కాబట్టి కర్రీ వండేటప్పుడు వీటిలో ఏదో ఒక పొడిని చిటికెడు వేస్తే.. తింటున్నప్పుడు టొమాటో వాడలేదన్న ఫీలింగే రాదు.



- పచ్చి మామిడి కాయల్ని కూడా టొమాటోకు బదులుగా కూరల్లో వాడురోవచ్చు. అయితే అవి వేసవిలోనే లభిస్తాయి. అందుకే సంవత్సరం పొడవునా వాటి రుచిని ఆస్వాదించడానికి చాలామంది పచ్చిమామిడితో ఒరుగులు, చిప్స్, ఫ్లేక్స్,.వంటివి తయారుచేసుకొని నిల్వ చేసుకుంటారు. వీటినీ కూరల్లో వేసుకొని టొమాటో రుచిని భర్తీ చేయచ్చు.
- కూరల్లో గ్రేవీ కోసం చాలామంది టొమాటోల్ని వాడుతుంటారు. అయితే ప్రస్తుతం దీనికి బదులు గుమ్మడి కాయ ప్యూరీ కూడా ఉపయోగించచ్చు. టొమాటోలాగే కాస్త తియ్యగా ఉండే ఇది కూరల రుచిని పెంచుతుందనడంలో సందేహమే లేదు. దీంతో పాటు ఉసిరి కాయ గుజ్జును కూడా వేసుకోవచ్చు.



- కాస్త ముందు చూపున్న వారు టొమాటోలు తక్కువ ధరకు దొరికినప్పుడే కిలోల కొద్దీ కొనుగోలు చేసి ఒరుగులు, పొడి రూపంలో తయారుచేసు కొని నిల్వ చేసుకుంటారు. అలాగే ఉడికించిన టొమాటో గుజ్జులో సరిపడా ఉప్పు వేసి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచకుండంటారు. టొమాటో ధర పెరిగినప్పుడు, అవి అందు బాటులో లేనప్పుడు కూరల్లో వీటిని ఉపయోగిస్తుంటారు. టొమాటోలు మళ్లీ విరివిగా దొరికేటప్పుడు ఈ చిట్కా పాటించచ్చు.



- అలాగే కొన్ని రకాల స్నాక్స్, సలాడ్స్‌లో టొమాటోకు బదులుగా. కెచప్‌ని సైతం ఉపయోగించి.. దాని రుచిని ఆస్వాదించచ్చు.
- ఇదే విధంగా నచ్చిన వారు పుల్లటి పెరుగును కూడా టొమాటోలకు ప్రత్యామ్నాయంగా వాడచ్చు. ❑

# అత్తగారి నైపుణ్యాల్ని నలుగురికీ పంచడమే ..

అత్తాకోడళ్ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందంటారు.. ఒకే ఇంట్లో ఉంటే నిత్యం గొడవలతోనే సరిపోతుందనుకుంటారు.కానీ ఇందుకు భిన్నంగా అత్తగారి వారసత్వాన్ని, విలువల్ని చాటుతూ వారిపై తమకున్న ప్రేమాభిమానాల్ని చాటుకుంటారు కోడళ్లు. చెన్నైకి చెందిన సోనమ్ సురానా ఇలాంటి కోడలే! మెట్టినింట్లో అడుగుపెట్టిన కొన్నేళ్లకే అత్తగారు మరణించడంతో కుంగిపోయిన ఆమె.. తన జ్ఞాపకార్థం నలుగురికీ ఉపయోగపడే పనేదైనా చేయాలనుంది. ఈ క్రమంలోనే తన అత్తగారి పాకశాస్త్ర నైపుణ్యాల్ని తన ఆలోచనలతోముడిపెట్టి ఓ వ్యాపారం ప్రారంభించింది సోనమ్.. ప్రస్తుతం నెల తిరిగే సరికి లక్షలు సంపాదిస్తోంది. వ్యాపారంలో రాణించడం అటుంచితే.. తన అత్తగారు భౌతికంగా దూరమైనా.. ఆమె నైపుణ్యాల్ని నలుగురికీ పంచడమే ఎక్కువ సంతృప్తినిస్తుందంటోందామె. మరి, అత్తగారి రెసిపీతో ప్రారంభమైన ఈ కోడలి వ్యాపార ప్రయాణం ఎలా సాగుతోందో తెలుసుకుందాం..



చెన్నైకి చెందిన సోనమ్ బిబిఎ పూర్తి చేసింది. ఆపై అదే నగరానికి చెందిన అజయ్‌ని పెళ్లి చేసుకుంది. సోనమ్ అత్తగారు ప్రేమ్‌లతాదేవి ఆమెను కన్న కూతురి కంటే ఎక్కువగా చూసుకునేది. స్వయంగా పాకశాస్త్రంలో నిపుణురాలైన ప్రేమ్‌లత.. తన నైపుణ్యాలతో రోజూ ఇంటిల్లిపాదికీ రుచికరమైన వంటకాలు వండి వార్చేది. అయితే 2017లో ఓ రోజు ప్రేమ్‌లత ఉన్నట్లుండి హఠాన్మరణం చెందింది. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఇక తననెంతో ప్రేమగా చూసుకునే అత్తగారు సడన్‌గా దూరమయ్యేసరికి తట్టుకోలేపోయింది సోనమ్ కుంగుబాటుకు లోనైంది.

**డైరీ ఇచ్చిన ఆలోచన ...** అయితే నెలలు గడిచే కొద్దీ నెమ్మదిగా ఆ బాధ నుంచి బయటపడుతూ వచ్చిన సోనమ్.. సరిగ్గా ఏడాది తర్వాత తన అత్తగారి గదిని శుభ్రం చేద్దామని వెళ్లింది. అక్కడే సోనమ్‌కి ప్రేమ్‌లత డైరీ దొరికింది. అందులో ఆమె చేసిన వంటకాలకు సంబంధించిన రెసిపీలన్నీ వివరంగా రాసున్నాయి. అది చూసి మరోసారి తన అత్తగారి జ్ఞాపకాల్ని గుర్తుకు తెచ్చుకుందామె. అయితే ఇలా బాధపడుతూ కూర్చోవడం కంటే.. ఆమె జ్ఞాపకార్థం నలుగురికీ ఉపయోగపడేలా ఏదైనా మంచి పని చేయాలనుకుంది. ఇదే విషయంపై తన భర్తతో కలిసి చర్చిస్తుండగా.. ఫుడ్ బిజినెస్ ఆలోచన వచ్చిందంటోంది సోనమ్. 'అత్తయ్య నన్ను ఎంతో ప్రేమగా చూసుకునే వారు. తమ భౌతికంగా దూరమైనా. మా ఆలోచనల్లో నిత్యం మాతోనే ఉన్నారనిపిస్తుంటుంది. ఇలా ఆమె అందించిన ప్రోత్సాహమే నన్ను వ్యాపారవేత్తను చేసింది. నిజానికి నాకు వంట చేయడమంటే అంత ఆసక్తి ఉండేదికాదు. కానీ పెళ్లైన కొత్తలో అత్తయ్యకు సహకరిస్తూ ఆమె స్టైల్లో కొన్ని వంటకాలు నేర్చుకున్నా. ఆమె దూరమయ్యాక అవి ఇలా ఉపయోగపడ్డాయి. అంటూ చెప్పుకొచ్చింది సోనమ్.

**పొడులు, మసాలాలు...** ఇలా అత్తగారి స్ఫూర్తితో, భర్త ప్రోత్సాహంతో 2019 'ప్రేమ్ ఈటసీ' పేరుతో ఫుడ్ వ్యాపారం ప్రారంభించింది సోనమ్. అయితే అంతకంటే ముందు కొన్ని రెసిపీలు ప్రయత్నించి కుటుంబ సభ్యులు, బంధువుల ఫీడ్‌బ్యాక్ తీసుకున్నాకే.. పెద్ద ఎత్తున పదార్థాల తయారీ మొదలుపెట్టానంటోంది కోడలు పిల్ల.

**అత్తగారి వంటకాల్లో భాగంగా..** ఒక రెసిపీని ముందుగా ఇంట్లో ప్రయత్నించా. అది మా పిల్లలు, కుటుంబ సభ్యులకు బాగా నచ్చింది. ఆపై మరిన్ని రెసిపీలు తయారుచేసి మా బంధువులకు పంపించా. అది నచ్చి వాళ్లు మళ్లీ మళ్లీ కావాలనేవారు. ఇలా ఏడాది పాటు ప్రయత్నించాక.. ఈ రెసిపీలకు క్రమంగా డిమాండ్ పెరగడం గమనించిన మేము.. 2019లో వ్యాపారానికి తెర తీశాం. ఈ నాలుగేళ్ల వ్యవధిలో కొన్ని కొన్ని రెసిపీల చొప్పున తయారుచేస్తూ మార్కెట్లోకి తీసుకొస్తున్నాం. పలు ఎగ్జిబిషన్లు, స్టాల్స్‌లో మా రెసిపీల్ని ఉంచుతూ.. మరింత మందికి చేరువయ్యాం. ప్రస్తుతం మా వద్ద వివిధ రకాల పొడులు, 21 రకాల పచ్చళ్లు, మసాలాలు, షర్బత్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో ఎక్కువమంది ఇష్టపడేది పచ్చళ్లు, పొడులే! ఏ పదార్థమైనా గాజు సీసాల్లోనే ప్యాక్ చేసి విక్రయిస్తున్నాం. అంటూ తన వ్యాపారం గురించి పంచుకుంది సోనమ్.

**క్రెడిటంతా అత్తగారిదే !** ప్రస్తుతం తమ వెబ్‌సైట్, సోషల్ మీడియా పేజీలతో పాటు.. పలు ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, ఆఫ్‌లైన్ స్టోర్లలో తమ ఉత్పత్తుల్ని విక్రయిస్తోన్న సోనమ్. తాము తయారుచేసే ప్రతి ఉత్పత్తి విషయంలో కచ్చితమైన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. మా ఉత్పత్తులన్నీ సహజసిద్ధమైన పద్ధతుల్లోనే తయారుచేస్తున్నాం. ఈ క్రమంలో ప్రిజర్వేటివ్స్, ఇతర రసాయనాలేవీ ఉపయోగించట్లేదు. ఇక వీటిని ఎక్కువ కాలం ఎలా నిల్వ చేయచ్చో కూడా మా అత్తగారు తన డైరీలో రాసుకున్నారు. ప్రస్తుతం ఆ చిట్కాల్నే మా ఉత్పత్తుల తయారీలో వాడుతున్నాం. ఒకప్పుడు వంటే రాదనే నేను ఇప్పుడు ఓ ఫుడ్ బిజినెస్ నడుపుతున్నానంటే చాలామంది నన్ను ప్రశంసిస్తున్నారు. కానీ ఆ క్రెడిటంతా మా అత్తయ్యకే దక్కుతుంది. తన వారసత్వాన్ని, విలువల్ని ఇలా నాకు అప్పగించి వెళ్లిన తనకు నేనెప్పటికీ రుణపడి ఉంటా. తను మాకు భౌతికంగానూ దూరమైనా.. తన రెసిపీలు, మా బిజినెస్ రూపంలో తనెప్పుడూ మా పక్కనే ఉంటుంది. అందుకే వ్యాపారంలో రాణిస్తున్నానన్న సంతోషం కంటే అత్తగారు ఇలా మాకు తోడున్నారన్న ఆనందమే నన్ను మరింత ఉత్సాహంతో ముందుకు నడిపిస్తోంది. అంటోంది సోనమ్. ❑

# వర్షాకాలంలో మాయిశ్చరైజర్

చినుకులు వాతావరణంలోని మార్పులు చర్మాన్ని బాగా ప్రభావితం చేస్తాయి. దీన్నుంచి బయటపడటానికి తగిన మాయిశ్చరైజర్‌ను ఎంచుకోవాలంటున్నారు నిపుణులు.



చర్మం తీరును ముందుగా గుర్తిస్తేనే మాయిశ్చరైజర్ ఎంపిక తేలికవుతుంది. పొడి చర్మ తత్వం ఉన్నవారు క్రీమ్ మాయిశ్చరైజర్, జిడ్డు చర్మానికి తేలికైన క్రీం లేదా లోషన్ తీసుకోవడం మంచిది ఈ కాలంలో వాతావరణంలో తేమ పెరిగి, చర్మంలో నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీంతో పొడారడం, పగుల్లు రావడం మొదలవుతాయి. తేలికైన లేదా జిడ్డుగా అనిపించని మాయిశ్చరైజర్ ఈ సమస్యకు పరిష్కారాన్నిస్తుంది. ఆయిల్ ఫ్రీ, నాన్ కమెడోజెనిక్ ఉత్పత్తులైతే చర్మరంధ్రాలను పూర్తిగా మూసుకుపోకుండా, పొడారనివ్వకుండా ఉంచుతాయి.

**తేమగా...** ముఖాన్ని మాయిశ్చరైజర్‌తో హైడ్రేట్ చేయగలగాలి. హైలురోనిక్ యాసిడ్, గ్లిసరిన్ లేదా కలబందతో తయారయ్యే ఉత్పత్తులైతే చర్మంలో ఇంకి తేమగా ఉండేలా చూస్తాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి, సి,ఇ విటమిన్లతో తయారయ్యే ఉత్పత్తులు చర్మాన్ని సంరక్షిస్తాయి. ఫ్రీరాడికల్స్ కారణంగా చర్మం ఆక్సీకరణ ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. దీనికి దూరంగా ఉండాలంటే విటమిన్‌లు ఉన్న మాయిశ్చరైజర్లు తప్పనిసరి. ఈ వర్షాకాలంలోనూ యూవి కిరణాల ప్రభావం చర్మంపై పడుతుంది. అందుకే ఎస్పీఎఫ్ రక్షణ ఉండే మాయిశ్చరైజర్లు ఈ సీజన్‌లో మంచిది.

**అలర్జీలకు దూరంగా...** సెరామైడ్స్, నియాసినమైడ్ లేదా ఫాటీ యాసిడ్స్ ఉండే మాయిశ్చరైజర్ చర్మానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. మృదుత్వాన్ని కోల్పోనివ్వదు. పొడిబారకుండా సంరక్షిస్తూ దురద, అలర్జీ వంటి సమస్యలకు దూరంగా ఉంచుతుంది. ఇక జిడ్డుగా లేదా మొటిమలు తరచూ వచ్చే చర్మానికి జెల్ ఆధారిత మాయిశ్చరైజర్ సరైన ఎంపిక. అదనపు నూనె చేరనివ్వదు. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. వాతావరణమంతా తేమగా ఉన్నప్పుడరు చర్మాన్ని తాజాగా మెరిసేలా చేస్తుంది. వర్షంలో తడిసినప్పుడు చినుకులు చర్మాన్ని మరింత సెన్సిటివ్‌గా మారుస్తాయి. ఇటువంటప్పుడు సువాసనలు, రసాయనాలు, రంగులు కలిపిన మాయిశ్చరైజర్లను ఎంచుకోకూడదు. అప్పుడే అలర్జీ దురదకు దూదరంగా ఉండొచ్చు. ❑

# చికెన్ చిరుతిళ్లు

ఆదివారం మెనూలో చికెన్ తప్పనిసరి.. ఈ సారి కూరకు బదులు.. చికెన్‌తో ఈ చిరుతిళ్లు చేసి చూడండి. మీ పిల్లల ముఖాలు వెలిగిపోకపోతే అడగండి..

## నగ్గెట్స్

**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, వెల్లుల్లి పేస్ట్‌చెంచా, మిరియాల పొడి-అరచెంచా, మైదా-కప్పు, కారం- చెంచాన్నర, బ్రెడ్‌క్రంబ్స్ కప్పున్నర, పెరుగు-అరకప్పు, అల్లంపేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత, గుడ్లు-రెండు, మిక్స్‌హెర్బ్ పౌడర్-చెంచా, నూనె-వేయించడానికి తగినంత, గార్లిక్ పౌడర్- అరచెంచా.



**తయారీ :** ఒక గిన్నెలో పెరుగుతీసుకుని అందులో ఉప్పు మిరియాలపొడి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, చెంచా కారం వేసి బాగా కలిపి, శుభ్రం చేసిన చికెన్‌ని వేసి ఫ్రిజ్‌లో గంటన్నరపాటు ఉంచాలి. ఈలోపు మూడు వేర్వేరు పాత్రలు తీసుకుని ఒకదానిలో గిలక్కొటిన గుడ్లసొన తీసుకోవాలి. మరొకదానిలో మైదా తీసుకుని దానిలో ఉప్పు, గార్లిక్ పౌడర్, అరచెంచా కారం, మిక్స్‌హెర్బ్ పౌడర్ వేసి కొద్దిగా నీళ్లతో కలిపిపెట్టుకోవాలి. మరొక గిన్నెలో బ్రెడ్ క్రంబ్స్ పొడి వేసుకోవాలి. చికెన్ ముక్కలని ముందుగా గిలక్కొట్టిన గుడ్డు సొనలో ముంచి తర్వాత మైదాలో ఆ తర్వాత బ్రెడ్‌పొడి దొర్లించాలి. వీటిని నూనెలో వేయించుకోవాలి. కరకరలాడే చికెన్ నగ్గెట్స్‌ని పిల్లలు ఇష్టంగా తింటారు.

## స్ప్రింగ్‌రోల్స్

**కావాల్సినవి :** చిన్నముక్కలుగా తరిగిన చికెన్-అరకప్పు, స్ప్రింగ్‌రోల్ ర్యాపర్లు-ఆరు, నూనె-తగినంత, సన్నగా తరిగిన అల్లం-చెంచా, వెల్లుల్లి పలుకులు-చెంచా, సన్నగా తరిగిన క్యాబేజీ- పావుకప్పు, క్యారెట్ తురుము-పావుకప్పు, సోయాసాస్-చెంచా, ఉప్పు-రుచికి తగినంత, మిరియాపొడి-చెంచా, ఉల్లికాడలు-రెండు, వెనిగర్ చెంచా, చిల్లీఫ్లేక్స్-చెంచా, రోల్స్‌ని అతికించడానికి కొద్ది కార్న్‌ఫ్లోర్ నీళ్లు కలిపినది.

**తయారీ :** నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో కొద్ది నూనెపోసి.. క్యారెట్, క్యాబేజీ తరుగు వేసి వేయించుకోవాలి. తర్వాత చికెన్ ముక్కలు, సోయా సాస్, ఉప్పు, మిరియాలపొడి, చిల్లీఫ్లేక్స్ కూడా వేసి బాగా వేయించుకోవాలి. చివరిగా ఉల్లిపొరక కూడా వేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్ప్రింగ్‌రోల్ షీట్లు తీసుకుని వాటిల్లో వేయించిన మిక్చర్‌ని ఉంచి రోల్ మాదిరిగా చుట్టి కార్న్‌ఫ్లోర్ పేస్ట్‌తో అన్ని వైపులా గట్టిగా అతికించు కోవాలి. ఇప్పుడు వాటిని నూనెలో వేయించుకుంటే స్ప్రింగ్‌రోల్స్ సిద్ధం.



**చెలి చిట్కా**

పకోడీలు మెత్తగా వస్తు న్నాయా? సెనగ పిండిలో చెంచా వేడి నూనె, చిటికెడు వంటసోడా కలిపితే కరకర లాడ తాయి.

## చికెన్ పకోడి

**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్- అరకిలో, అల్లం తరుగు-చెంచా, పచ్చిమిర్చి-రెండు, జీలకర్రపొడి-చెంచా, ధనియాలపొడి-చెంచా, కొత్తిమీర తరుగు-చెంచా, కారం-చెంచా, నూనె-వేయించడానికి సరిపడ, ఉప్పు- తగినంత, శనగపిండి-100గ్రా, మొక్కజొన్నపిండి-చెంచా, నూనె-వేయించడానికి సరిపడ, ఉప్పుతగినంత, శనగపిండి-100 గ్రా, మొక్కజొన్నపిండి-చెంచా, మంట సోడా- పావుచెంచా, నీళ్లు-సరిపడ.



**తయారీ :** ఒకపాత్రలో తగిన పరిమాణంలో తరిగిన చికెన్ ముక్కలు, అల్లం తరుగు, పచ్చిమర్చి, ముక్కలు, ఉప్పు, జీలకర్రపొడి, ధనియాలపొడి, కారం వేసి బాగా కలిపి అరగంట ఫ్రిజ్‌లో ఉంచాలి. ఆ తర్వాత దీనిపై తగినంత ఉప్పు, శనగపిండి, మొక జొన్నపిండి, వంటసోడా వేసి తగినన్ని నీళ్ల వేసికలుపుకోవాలి. ఒక కడాయిలో తగినంత నూనె తీసుకుని పకోడీలా మాదిరిగా వేయించుకోవడమే.

## చికెన్ కబాబ్స్



**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, పెరుగు-మూడు చెంచాలు, నూనె-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, నిమ్మరసం-చెంచాన్నర, అల్లంవెల్లుల్లి పేస్ట్- ఒకటిన్నర చెంచా, గరంమసాలా-చెంచా, కారం-చెంచా, ఉల్లిపాయ ఒకటి, క్యాప్సికం ఒకటి.

**తయారీ :** ఉల్లిపాయ, క్యాప్సికమ్‌ని పెద్ద ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి. వీటితోపాటు ఒక పాత్రలో పైన చెప్పిన అన్నింటిని కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో కనీసం నాలుగు గంటలపాటైన ఉంచాలి. తర్వాత కబాబ్స్ స్క్యూయర్స్(మార్కెట్లో దొరుకుతాయి)కి చికెన్, ఉల్లిపాయముక్కలు, క్యాప్సికం ముక్కల్ని ఒకదాని తర్వాత ఒకటి గుచ్చి గ్రిల్‌పై అన్నివైపులా కాల్చుకోవాలి. ఇష్టమున్నవారు పైన బటర్ రాసుకుంటే బాగుంటుంది. సన్నసెగమీద పావుగంటపాటు కాలిస్తే ముక్క ఉడికి రుచిగా ఉంటుంది.

## మోమో..

**కావాల్సినవి :** మైదా-400 గ్రా, నూనె-చెంచా, ఉల్లిపాయ-ఒకటి, అల్లం చిన్నముక్క, నీళ్లు-తగినన్ని, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉడికించిన బోన్‌లెస్ చికెన్-300గ్రా, పచ్చిమిర్చి-ఆరు, ఉప్పు తగినంత, సోయాసాస్-రెండు చెంచాలు, మిరియాలపొడి -అర చెంచా, కారం - చెంచా.



**తయారీ :** బోన్‌లెస్ చికెన్‌ని కొద్దిగా ఉప్పు, మిరియాలపొడి, అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసుకుని ఉడికించి చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అలాగే మైదాలో నూనె, ఉప్పు వేసుకుని చపాతీపిండిలా కలుపుకోవాలి. ఈ పిండిని మోమోల సైజ్‌ని బట్టి చిన్నచిన్న చపాతీల్లా చేసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో ఉడికించిన చికెన్ తీసుకుని దీనిలో ఉల్లిపాయముక్కలు, అల్లం తరుగు, పచ్చిమిర్చి తరుగు, కారం, తగినంత ఉప్పు, సోయాసాస్, మిగిలిన మిరియాలపొడి, అల్లంవెల్లుల్లిపేస్ట్ కూడా వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడీ మిశ్రమాన్ని.. చపాతీల్లా ఒత్తుకున్న వాటిల్లో కొద్దిగా ఉంచి అంచులని మూసేయాలి. వీటిని ఇడ్లీ పాత్రలో పెట్టి 20 నిమిషాలు ఉడికిస్తే వేడివేడి మోమోలు సిద్ధమవుతాయి. ❑

# దేవుడి వాక్యం మనల్ని బతికిస్తుంది

అంతర్వాణి

'నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను' (కీర్తన 119:11), 'నీ వాక్యము నన్ను బ్రదికించి యున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది' (కీర్తన 119:50), 'నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది' (కీర్తన 119:105). ఒక్కమాటలో చెప్పాలంటే దేవుడి వాక్యం మనల్ని బ్రతికిస్తుంది. దేవుడు మనతో చాలాసందర్భాల్లో తన వాక్యం ద్వారానే మాట్లాడతాడు. సమస్యల సుడిగుండంలో పడి కొట్టుమిట్టాడుతున్నప్పుడు దేవుడు తన వాక్యం ద్వారా ఆ సమస్యల నుండి బయటికి తీసుకొస్తాడు. తక్షణసాయం మనకు తన వాక్యం ద్వారానే మాట్లాడతాడు. తన వాక్యం ద్వారా వాగ్దానంతో కూడిన హామి ఇస్తాడు. మనల్ని వాక్యం ద్వారానే ఓదారుస్తాడు. వాక్యం ద్వారానే స్వస్థపరుస్తాడు. మన పాపాలను ఒప్పుకుంటే, ఆయన తన వాక్యం ద్వారానే మన పాపాల నుండి విడుదల చేస్తాడు. మరోమాటలో చెప్పాలంటే దేవుడి వాక్యం మనల్ని నడిపిస్తుంది, జీవింపచేస్తుంది, మరణం వరకు మనల్ని అంటిపెట్టుకునేది దేవుడి వాక్యమే.



ఇంత అమూల్యమైన వాక్యాన్ని మనం క్రమం తప్పకుండా చదవాలి. దేవుడి వాక్యాన్ని ధ్యానించాలి. సాధ్యమైతే ముఖ్యమైన వాక్యాలను నేర్చుకోవాలి. వాటిని మన హృదయంలో భద్రపరచుకోవాలి. దేవుడు మనకు ఇచ్చిన వాగ్దానాలను ప్రార్థన ద్వారా ఆయనకు జ్ఞాపకం చేస్తూ ఉండాలి. అలాగని దేవుడు మర్చిపోయేవాడు కాదు. ఆ వాక్యం పట్ల, దేవుడిపట్ల మనకున్న విశ్వాసాన్ని వ్యక్తం చేసేందుకు వాగ్దానాలను గుర్తు చేస్తూ ప్రభు సన్నిధిలో వేడుకుంటున్నాం. కాబట్టి దేవుడి వాక్యాన్ని మనం ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదు. దాన్ని శ్రద్ధగా చదవాలి. ఆ వాక్యం తేనెకంటే మధురమైనది. దాని రుచి చూస్తే ఇక బైబిల్‌ను చదవకుండా వుండలేం. మనం ఏవిధంగా జీవించాలి, ఎలా ఉండకూడదో ప్రతిదీ ఆయన వాక్యం మనల్ని సరిచేస్తూనే ఉంటుంది. కాబట్టి సాధ్యమైనంత వరకు దేవుడి వాక్యాన్ని ఎక్కువగా చదివేందుకు ప్రయత్నిద్దాం.

-పి.వాణిపుష్ప

# గుండెపోటు నివారణకు తేనె

తేనెతో గుండె పోటు నివారణ సాధ్యమా రకరకాల తీపిపదార్థాల్లో తీపిని అందించే పదార్థాలను గ్లూకోజ్, మాల్టోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్ అని పలుస్తారన్న విషయం మనకు తెలిసిందే. అలాగే తేనెలో తీపిని ఇచ్చే పదార్థాన్ని 'ట్రెహలోజ్' అంటారు. కొన్ని ఎలుకల శరీరాల్లోకి ట్రెహలోజ్‌ను ఇంజెక్ట్ చేస్తూ నిర్వించిన పరిశోధనలు గండెపోటు నివారణను సుసాధ్యం చేస్తాయే మోననే అభిప్రాయాన్ని కలగజేస్తు న్నాయట. తేనెలోని టెహ్రాలోజ్ ఇంజెక్ట్ చేసిన ఎలుకల్లోని రక్తనాళాల్లో 'ప్లాక్' చేరలేదట. పైగా గతంలో చేరిన ప్లాక్‌లో దాదాపు 30 శాతం వరకు తగ్గుదల కనిపిం చింది. అయితే ఈ ట్రెహలోజ్‌ను నేరుగా నోటిద్వారా పంపిన ఎలుకల్లోనూ లేదా ఇతర రకాల చక్కెరలను ఇంజెక్ట్ చేసిన మూషికాలలో ఈ విధమైన తగ్గుదల కనిపించలేదు. గుండెపోటు ముప్పును నివారించగల ట్రెహలోజ్ సహాయంతో రక్తనాజలాల్లోని పాచిని తొలగించి, తద్వారా గుండెపోటు ముప్పును నివారించే అవకాశాలపై శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. ఇలా చక్కెరకు బదులు తేనె, వాడటం ద్వారా గుండెపోటు ముప్పును నివారించవచ్చా అనే అంశంప వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన శాస్త్రవేత్తలు పరిశోధనలు నిర్వహిస్తున్నారు. ❑



# రోహిత్, కోహ్లీ లేకుండానే రెండో వన్డే బరిలోకి భారత్

**న్యూఢిల్లీ:** తొలి వన్డే నెగ్గి మాంచి ఊపుమీదున్న టీమిండియా నేడు వెస్టిండీస్‌తో రెండో వన్డేలో తలపడుతోంది. తొలి మ్యాచ్‌కు ఆతిథ్యమిచ్చిన బ్రిడ్జ్‌టౌన్‌లోని కెన్సింగ్ టన్ ఓవల్ మైదానమే నేటి మ్యాచ్‌కు కూడా వేదికగా నిలుస్తోంది. ఈ పోరులో టాస్ గెలిచిన వెస్టిండీస్ భారత్‌కు బ్యాటింగ్ అప్పగించింది. తొలి వన్డేలో మొదట బ్యాటింగ్ చేసి ఓటమిపాలైన నేపథ్యంలో ఆతిథ్య విండీస్ ఛేజింగ్‌కు మొగ్గు చూపినట్లు అర్థమవుతోంది. కాగా ఈ మ్యాచ్ కోసం భారత జట్టులో పలు మార్పులు జరిగాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియాకు హార్దిక్ పాండ్య నాయకత్వం వహిస్తున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు విశ్రాంతి కల్పించారు. వారి స్థానంలో సంజు శాంసన్, అక్షర్ పటేల్ జట్టులోకి వచ్చారు. ఇక విండీస్ జట్టులో పావెల్, డ్రేక్‌కు ఉద్వాసన పలికారు. అల్జారీ జోసెఫ్, కీసీ కార్టీలకు జట్టులో చోటు కల్పించారు.



అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో బ్రాంజ్ మెడల్ సాధించిన హిమతేజను సన్మానిస్తున్న పోలీసులు

## అండర్ 20 ఆసియా అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో

# కాంస్య పతకం సాధించిన కానిస్టేబుల్ కుమారుడు

**తిరుపతి క్రైం, జులై 29, ప్రభాతవార్త:** జూన్ 4 నుండి 7వ తేదీ వరకు సౌత్ కొరియాలో జరిగిన ఆసియా అండర్ 20 అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత దేశం తరుపున పాల్గొని 4/100 రిలే ఈవెంట్లో మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించిన చిల్లకూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీ వెంకటేశ్వర్లు కుమారుడు హిమ తేజను తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి, తన కార్యాలయం నందు దుశాలువతో తన తండ్రి సమక్షంలో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిల్లకూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన కొడుకు హిమతేజ యొక్క ఇష్టాన్ని నిశితంగా గమనించి, ఎంతో కఠిన శిక్షణ ఇప్పించి, ఆటువైపుగా ప్రోత్సహించారు. ఫలితంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ జూన్ నెలలో సౌత్ కొరియాలో జరిగిన ఏసియా అండర్ 20 అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 400(4/100) రిలే ఈవెంట్‌లో మూడో స్థానంలో నిలిచిన జట్టు సభ్యుల్లో ఒకరుగా ఉండి భారతదేశానికి బ్రాంజ్ మెడల్‌ను అందించారన్నారు. ఒక వైపు తనకిష్టమైన అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతూనే మరో వైపు ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతుంటూ అథ్లెట్ హిమతేజ మన దేశ పతకాన్ని సగర్వంగా ఎగురవేశారు. భవిష్యత్తులో ఇతను ఇంకా ఎన్నో పతకాలు సాధించి భారతదేశ గౌరవాన్ని శిఖరాగ్రాన నిలపాలని కోరారు. భవిష్యత్తులో అథ్లెట్ హిమ తేజ పోలీస్ శాఖ తరుపున అన్ని విధాలుగా సహాయ సహకారాన్ని అందించి ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన,విమల కుమారి నేరవిభాగం, మునిరామయ్య, రాజేంద్ర సెబ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రా ధరించిన బాబర్ ఆజామ్..

## నెట్టింట పేలుతున్న మీమ్స్!

**కొలంబో:** పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ వరుస షాక్‌లు ఇస్తున్నాడు. ఇటీవలే బోడి గుండుతో దర్శనమిచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచిన బాబర్ ఆజామ్ తాజాగా బ్రాతో కనిపించాడు. బ్రాలో బాబర్ ఆజామ్‌ను చూసి షాకయిన అభిమానులు సోషల్ మీడియా వేదికగా జోకులు పేల్చుతున్నారు. సాధారణంగా



గ పురుషులు బనియన్స్ ధరిస్తుంటారు. కానీ బాబర్ ఆజామ్ బ్రా వేసుకోవడంఅందరికి నవ్వులు తెప్పించింది. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న పాకిస్థాన్ జట్టు 2,0తో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్ చేసింది. రెండో టెస్ట్ విజయానంతరం ఓ చిన్నారి బాబర్ ఆజామ్ జెర్సీ కావాలని కోరాడు. దాంతో తాను ధరించిన జెర్సీని అక్కడే విప్పి ఇచ్చిన బాబర్ ఆజామ్ బ్రాలో ఉన్న తనను చూసుకుని డ్రెస్సింగ్ రూమ్‌లోకి పరుగెత్తాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే బాబర్ ఆజామ్ ధరించిన స్పోర్ట్స్ బ్రా చాలా మంది వాడుతారని క్రీడావర్గాలు పేర్కొన్నాయి.అది అమ్మాయిలు వేసుకునే బ్రాలానే ఉన్నా ఇది విభిన్నమైనదని చెబుతున్నారు. దీన్ని కంప్రెషన్ వెస్ట్ అని పిలుస్తారని భుజాల మధ్య వెనుక భాగాన్ని ఫిట్‌గా ఉంచేందుకు ఉపయోగపడుతుందని నిపుణులు వివరించారు. ఇదిచాలా తేలికగా ఉంటుందని, వేసుకున్నట్లు కూడా అనిపించదని, ఇందులో ప్రత్యేకంగా అమర్చిన జిపిఎస్ ట్రాకర్ ఉంటుందని చెబుతున్నారు. ఇది ఇచ్చే డేటాబేస్‌ను అనలిస్ట్‌లు పరిశీలించి ప్లేయర్ ఫిట్‌నుస్‌ను అంచనా వేస్తారంట. భారత ఆటగాళ్లు కూడా ఈ తరహాలో బ్రాలను వాడరని, 2018లో అప్పటి కండిషనింగ్ కోచ్ శంకర్ బసు టీమిండియా ఆటగాళ్లకు ఇచ్చాడని జాతీయ మీడియా పేర్కొంది.

## కావ్య పాపను అలా చూడలేకపోతున్నా..

# సన్‌రైజర్స్‌ను బలోపేతం చేయండి

**-తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్**

**చెన్నై:** సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శనపై తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ స్పందించారు. పేలవ ప్రదర్శన నేపథ్యంలో టీమ్ ఓనర్ కావ్య మారన్ పడే బాధను తాను చూడలేకపోతున్నానని తెలిపారు. అప్‌కమింగ్ సీజన్‌లోనైనా జట్టును బలోపేతం చేయాలని కావ్య మారన్ తండ్రి కళానిధి మారన్‌కు సూచించారు. గత నాలుగు సీజన్లుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ దారుణంగా విఫలమవుతోంది. ఐపీఎల్ 2023 సీజన్‌లో అయితే ఎన్నడూ లేని విధంగా పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. కెప్టెన్ మార్క్రమ్ కోట్లు కుమ్మరించి స్టార్ ఆటగాళ్లను కొనుగోలు చేసినా సన్‌రైజర్స్ హైదరాబాద్ రాత మారలేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లకు హాజరయ్యే కావ్యమారన్ టీమ్ ఓటమిని తట్టుకోలేక ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ నెట్టింట వైరల్ అయ్యేవి. చాలా మంది ఫ్యాన్స్ ఆమె బాధను చూసి తల్లడిల్లిపోయేవారు. ఈ క్రమంలోనే జట్టు కంటే ఆమె చాలా ఫేమస్ అయ్యారు. రజనీకాంత్ అప్‌కమింగ్ మూవీ జైలర్‌ను కావ్య మారన్ తండ్రి కళానిధి మారన్ నిర్మించారు. ఈ మూవీ ఆడియో లాంచ్ కార్యక్రమంలో తలైవా సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ వైఫల్యాన్ని ప్రస్తావించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ ఓడినప్పుడు స్టేడియంలో కావ్య మారన్ నిరాశగా ఉండటం చూడలేకపోతున్నా. ఆమె బాధ పడటం చూసి తట్టుకోలేక చాలా సందర్భాల్లో టివి ఛానెల్ మార్చేస్తాను. కళానిధి మారన్‌ను నేను కోరేది ఒక్కటే. జట్టులోకి మంచి ఆటగాళ్లను తీసుకుని బలోపేతం చేయండి. వేలంలో మెరుగైన ఆటగాళ్లపై డబ్బులు ఖర్చు చేయండి. అప్‌కమింగ్ సీజన్‌లోనైనా కావ్య మారన్ ఎగిరి గంతేయడం నేను చూడాలి అని రజనీకాంత్ కళానిధి మారన్‌ను కోరారు.



ప్రస్తుతం రజనీకాంత్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు కూడా రజని కామెంట్స్‌తో ఏకీభవిస్తున్నారు. తాము కూడా కావ్య పాప బాధపడటం తట్టుకోలేకపోతున్నామని కామెంట్ చేస్తున్నారు. రూ.13.25 కోట్లు, రూ.8.75 లక్షలు పెట్టి కొనుగోలు చేసిన హ్యారీ బ్రూక్, మయాంక్ అగర్వాల్ దారుణంగా విఫలమయ్యారు. హెడ్ కోచ్ బ్రియాన్ లారా కూడా అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. ఆతని అనాలోచిత నిర్ణయాలు టీమ్ ఓటమిని శాసించాయి. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ ప్రక్షాళనకు దిగినట్లు తెలుస్తోంది. అప్‌కమింగ్ సీజన్‌లో కోచ్‌తో పాటు కీలక ఆటగాళ్లను మార్చనున్నట్లు తెలుస్తోంది.

# వారిలా బ్యాటింగ్ ఉండదు, అయినా కోహ్లి ప్రత్యేకత అదే: ఆంబ్రోస్

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ప్రత్యర్థులు సైతం అతడి బ్యాటింగ్‌ను ప్రశంసిస్తారు. ప్రస్తుతం విండీస్ పర్యటనలో ఉన్న విరాట్ కోహ్లి రెండో వన్డే కోసం సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లిపై విండీస్ మాజీ దిగ్గజం ఆంబ్రోస్ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లి ఆటను అలాగే చూస్తూనే ఉండాలనిపిస్తుందని, మరే ఇతర బ్యాటర్ కూడా ఇలా ఆడలేడని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లికి మధ్య చాలా వ్యత్యాసముందని వ్యాఖ్యానించాడు. విరాట్ కోహ్లి ఆటను చూస్తుంటే హాయిగా ఉంటుంది. పరుగులువేగంగా చేస్తుంటాడు. కానీ మిగతావారిలా దూకుడుగా లేకుండానే స్కోర్‌బోర్డు పరిగెడుతుంది. ప్రతి బంతిని సిక్స్‌గా తరలించాలని భావించే బ్యాటర్ కాదు. అలా ఎట్టిపరిస్థితుల్లోనైన కోహ్లి



అలా ఆడడు. మీరంతా సిక్స్ హిట్టర్స్‌గా పిలిచే బ్యాటర్ల కంటే వేగంగా పరుగులు రాబడతాడు. అందుకే విరాట్ గొప్ప బ్యాటర్‌గా ఎదిగాడు అని ఆంబ్రోస్ తెలిపాడు. విరాట్ కోహ్లి అరుదైన ఘనతకు చేరువగా ఉన్నాడు. వన్డేల్లో 13వేల మార్క్‌ను తాకిన అయిదో ఆటగాడిగా రికార్డు సృష్టించే అవకాశం విరాట్ ముందుంది. ప్రస్తుతం 275 మ్యాచుల్లో 12,898 పరుగులతో ఉన్నాడు. మరో 102 పరుగులు చేస్తే 13 వేల మైలురాయిని అందుకుంటాడు. భారత్ తరుపున రెండో ఆటగాడిగా అవతరిస్తాడు. అంతర్జాతీయంగా సచిన్ అగ్రస్థానంలో ఉండగా సంగక్కర, రికిపాంటింగ్, సనత్‌జయసూర్య ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. విండీస్‌తో తొలి వన్డేలో బ్యాటింగ్‌కు దిగని విరాట్ కోహ్లి రెండో మ్యాచ్‌లోనైనా క్రీజ్‌లోకి వస్తే సెంచరీ సాధించాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# వరల్డ్‌కప్: భారత్‌లో వన్డే వరల్డ్ కప్ టికెట్ల విక్రయాలకు ముహూర్తం ఖరారు!



**న్యూఢిల్లీ:** నాలుగేళ్లకోసారి జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు ఈసారి భారత్ ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 5న ప్రారంభం కానున్న వరల్డ్ కప్ నవంబరు 19న ముగియనుంది. అయితే ఈ మెగా ఈవెంట్‌కు టికెట్ల అమ్మకాలపై బిసిసిఐ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆగస్టు 10 నుంచి వరల్డ్ కప్ మ్యాచ్‌ల టికెట్ల విక్రయాలు జరపాలని బోర్డు భావిస్తోంది. బిసిసిఐ కార్యదర్శి జై షా వరల్డ్ కప్ మ్యాచ్‌లు జరిగే రాష్ట్రాల క్రికెట్ సంఘాలతో సమావేశం జరిపారు. ఈసారి ఆన్‌లైన్‌లో టికెట్ల అమ్మకాలు జరపరాదని ఈ సమావేశంలో నిర్ణయించారు. అభిమానులు తప్పనిసరిగా టికెట్ కౌంటర్లకు వచ్చి టికెట్లు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. అందుకోసం ఏడెనిమిది టికెట్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. త్వరలోనే టికెట్ల ధరలపై ప్రకటన ఉంటుందని షా వెల్లడించారు.

# పశుగ్రాసంపై భారత్ నిషేధం

**న్యూఢిల్లీ, జులై 29:** భారతదేశం ప్రతి సంవత్సరం 10 లక్షల టన్నులకు పైగా పశుగ్రాసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం యావత్ ప్రపంచంపై ప్రభావం చూపనుంది. నూనె తీసిన బియ్యం ఊకను సాధారణంగా పశుగ్రాసంగా ఉపయోగిస్తారు. ఇది కాకుండా, మద్యం తయారీకి, కొలెస్ట్రాల్, గుండె, ఊబకాయం, అధిక రక్తపోటు మొదలైన అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. గత కొన్ని నెలలుగా, భారతదేశంలో పాల ధరలలో విపరీతంగా పెరిగింది. జంతువుల గడ్డి ధరలు విపరీతంగా పెరగడమే దీనికి ప్రధాన కారణం. దీంతో పశుగ్రాసం ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం నూనె తీసిన వరి ఊక ఎగుమతిపై నిషేధం విధించింది. ఆవులు, గేదెలకు మేత కాకుండా, కోళ్లు, చేపల పంపకం పరిశ్రమలలో వరి ఊకను కూడా ఉపయోగిస్తారు. ఇది జంతువుల ఆహారంలో 25 శాతం వరకు ఉంటుంది. అటువంటి పరిస్థితిలో దాని ప్రభావం పాల ధరలపై కూడా కనిపించేలా దాని ఎగుమతిని నిషేధించడం ద్వారా ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జులై 20న బాస్మతీయేతర బియ్యం విషయంలో ప్రభుత్వం



పెద్ద నిర్ణయం తీసుకుని వాటి ఎగుమతిని నిషేధించింది. దేశంలోఆహార భద్రత కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ మార్గాల ద్వారా బియ్యం ఎగుమతి చేయడాన్ని ప్రభుత్వం నిషేధించకపోవడం విశేషం. భారతదేశం నుంచి ఎగుమతి అవుతున్న బియ్యంలో 25శాతం తెలుపు బాస్మతీయేతర బియ్యం ఉన్నాయి. భారత దేశం ప్రతి సంవత్సరం 10 లక్షల టన్నులకుపైగా పశుగ్రాసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం యావత్ ప్రపంచంపై ప్రభావం చూపనుంది. నూనె తీసిన బియ్యం ఊకను సాధారణంగా పశుగ్రాసంగా ఉపయోగిస్తారు. ఇది కాకుండా, మద్యం తయారీకి, కొలెస్ట్రాల్, గుండె, ఊబకాయం, అధిక రక్తపోటు మొదలైన అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

# భారీగా పెరిగిన పసుపు ధరలు

**ముంబై, జులై 29:** టమాట, పచ్చిమిర్చి, అల్లం తర్వాత ఇప్పుడు పసుపు ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. గత మూడు నెలల్లో ప్రధాన భారతీయ మసాలా ధర రెట్టింపు అయ్యింది. ఏప్రిల్-మే హార్వెస్టింగ్ నెలల్లో అన్‌సోనల్ వర్షాలు, ఇవి అవుట్ నుంచి ప్రతికూలంగా ప్రభావితం చేశాయి.



రుతుపవనాలు ఆలస్యంగా రావడం వల్ల విత్తనాలు ఆలస్యం అవుతున్నాయి. ధరలు గణనీయంగా పెరిగాయి. మండి ధరలు ప్రస్తుతం మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడుల్లో పసుపు క్వింటాల్ రూ.14వేలు పలుకుతోంది. ఇది ఏప్రిల్‌లో రూ.7 వేలుగా ఉంది. కమోడిటీ బోర్స్ ఎన్‌సిడిఎక్స్‌లో పసుపు స్పాట్ ధరలు క్వింటాల్‌కు రూ.12,904 వద్ద ఉంది. ఏప్రిల్-మేలో వర్షాలు పంటలో తేమకు దారితీశాయని, ఆరబెట్టటానికి సమయం లేకుండా పోయింది. మహారాష్ట్రలో దాదాపు 7-8లక్షల సంచులు లేదా 35వేల నుంచి 40వేల టన్నుల పసుపు తేమతో దెబ్బతిన్నది. పసుపు రైతులు ఇతర పంటలు సాగు చేయడంతో పంట తక్కువగా వస్తుందని ఒక వ్యాపారి చెప్పారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వ్యాపారులు ఈ సంవత్సరం 10-15శాతం తక్కువ ఉత్పత్తిని అంచనా వేస్తున్నారు. స్పైస్ బోర్డు ఆఫ్ ఇండియా 2022-23 పంట సంవత్సరంలో 1.16 మిలియన్ టన్నుల పసుపు ఉత్పత్తిని అంచనావేసింది. ఇది 2021-22తో పోలిస్తే 5శాతం క్షీణతను నమోదు చేసింది. ప్రస్తుత సంవత్సరంలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పసుపు విత్తనాల విస్తీర్ణంలో 10-20 శాతం క్షీణతను బోర్డు అంచనా వేసింది. అధిక ఎగుమతులు, పెరుగుతున్న దేశీయ వినియోగం కూడా దేశీయ సామాగ్రిని ప్రభావితం చేశాయని అధికారులు తెలిపారు. 2023లో పసుపు ఎగుమతి పరిమాణం. పసుపు ఉత్పత్తి చేసే ప్రధాన రాష్ట్రాలలో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. ప్రపంచంలో పసుపు ఉత్పత్తిదారులో భారత్ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది. పసుపు ఉత్పత్తిలో భారతదేశం సుమారు 80శాతం వాటాను కలిగి ఉంది. తర్వాత చైనా 8శాతం, మయన్మార్ 4శాతం, నైజీరియా 3శాతం, బంగ్లాదేశ్ 3శాతంగా ఉంది.

# వాణిజ్యం

## 25 లక్షల మైలురాయికి రెనాల్ట్ నిస్సాన్


**చెన్నై, జులై 29:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ నిస్సాన్ దేశీయ మార్కెట్లో కీలక మైలురాయిని చేరుకుంది. చెన్నైలోని తయారీ ప్లాంట్‌లో తన 25 లక్షల యూనిట్ల ఉత్పత్తి మార్కును దాటినట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. గడచిన 13 సంవత్సరాల్లో ఈ ప్లాంటు నుంచి సుమారు 20 రెనాల్ట్, నిస్సాన్ కంపెనీల మోడళ్లు విడుదలయ్యాయి. దేశీయ డిమాండ్‌కు తగిన ఉత్పత్తితో



పాటు మధ్యప్రాచ్య దేశాలు, యూరప్, లాటిన్ అమెరికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, సౌత్-ఈస్ట్ ఏషియా సహా మొత్తం 108 కంటే ఎక్కువ ప్రాంతాలకు కంపెనీలు యేటా 10 లక్షల యూనిట్లను ఎగుమతి చేసినట్లు వెల్లడించింది. 2010 నుంచి నిస్సాన్, రెనాల్ట్ కంపెనీలు సంయుక్తంగా చెన్నైలోని ప్లాంటులో కార్లను తయారు చేస్తున్న విషయం విదితమే. భవిష్యత్తులోనూ ఇరు కంపెనీలు కలిసి మరో ఆరు కొత్త మోడల్ కార్లను విడుదలచేసేందుకు సిద్ధమవుతున్నాయి. భారత్‌లో తయారయ్యే ఈ కార్లు వినియోగదారుల అంచనాలకు తగినట్లుగా ఉన్నాయని రెనాల్ట్ నిస్సాన్ ఇండియా ఎండి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీనియర్ మేనేజ్‌మెంట్‌లో టిసిఎస్ మార్పులు

**బెంగళూరు, జులై 29:** దేశీయ అతి పెద్ద ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కీలక నిర్ణయం తీసుకుంది. కంపెనీ సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయిలో (ఎస్ఎంపి) పలు మార్పులను చేసింది. కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అనంత్ కృష్ణన్ అక్టోబర్‌లో పదవీ విరమణ నేపథ్యంలో జులై 31 తర్వాత ఆయన సీనియర్ మేనేజ్‌మెంట్ సిబ్బందిలో ఒకరిగా కొనసాగరని కంపెనీ శనివారం తెలిపింది. కంపెనీ స్టాక్ ఎక్ఛేంజీలో ఫైలింగ్ చేసిన వివరాల ప్రకారం, టాటా గ్రూప్ కంపెనీ చీఫ్ సర్వీసెస్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ హారిక్ విన్ ఆగస్టు 1, 2023 నుంచి కొత్తగా ఎస్ఎంపిగా బాధ్యతలు స్వీకరిస్తారని పేర్కొంది. ఈయన ఇంతకుముందు టిసిఎస్ డిజిటేట్‌కు నాయకత్వం వహించాడు. ఈయనతో పాటు కొత్త సభ్యులుగా శంకర్ నారాయణన్, వి రాజన్న, అశోక్ పాయ్, రఘురామన్ అయ్యస్వామి, శివ గణేశన్‌లు జులై 31 నుంచి కొత్తగా సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయి సభ్యులుగా నియామకం కానున్నారని కంపెనీ పేర్కొంది.



# ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లదే హవా!

**ముంబై, జులై 29:** భారత్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ల మార్కెట్ వాటా క్రమంగా పెరుగుతుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ తెలిపింది. జూన్ 2023 వరకు రూ.45వేల కంటే ఎక్కువ ధర కలిగిన ఫోల్డబుల్స్ అల్ట్రా-ప్రీమియం ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్‌లు 8శాతంగా ఉండగా, ఈ సంఖ్య 2025 చివరికి 35 శాతానికి పెరుగుతుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ఒక నివేదికలో పేర్కొంది. భారత్‌లో మొత్తం మొబైల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ వాటా కేవలం ఒక శాతం మాత్రమే ఉంది. అయితే ప్రస్తుతం కొత్త కొత్త ఫోల్డబుల్ ఫోన్లు సరికొత్త ఫీచర్స్‌తో అడుగుపెడుతుండడంతో ఈ విభాగంలో కొనుగోళ్లు భారీగా పెరుగుతున్నాయి. శాంసంగ్ కంపెనీ తాజాగా జెడ్ ఫోర్డ్ 5, ఫ్లిప్ 5 వంటి ఫోల్డబుల్ ఫోన్లను భారత విపణిలోకి ప్రవేశపెట్టడంతో మార్కెట్‌ను మరింత ఉత్తేజపరుస్తుందని మార్కెట్ పరిశోధన సంస్థ అంచనా వేసింది. ముఖ్యంగా చాలా వరకు కంపెనీలు భారత వినియోగదారులకు అనుగుణంగా స్థానికంగానే స్మార్ట్‌ఫోన్లను తయార చేస్తున్నాయని నివేదిక తెలిపింది.



# మరోసారి అమెజాన్‌లో లేఆఫ్స్..

**వాషింగ్టన్, జులై 29:** ఆర్థిక అనిశ్చితి, జాబ్ మార్కెట్ మందగమనం, ఏఐ వినియోగం వెరసి ఉద్యోగాలకు గ్యారంటీలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే భారీగా లేఆఫ్స్ ఇచ్చిన అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఇంకొంత మంది సిబ్బందిని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. దీనిని బట్టి రిక్రూట్‌మెంట్ ఇండస్ట్రీ ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవచ్చు. అమెజాన్ తాజాగా మరోరౌండ్ లేఆఫ్స్ ప్రకటించినట్లు ఒక నివేదిక తెలిపింది. కంపెనీ పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా అమెజాన్ ఫ్రెష్ స్టోర్లలో కొంత మంది సిబ్బందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. యుఎస్‌లోని ఈ దుకాణాల్లో ఆయా డిపార్ట్‌మెంట్స్ పనితీరును పర్యవేక్షించే, కొత్త ఉద్యోగుల శిక్షణకు బాధ్యత వహించే దిగువ స్థాయి 'జోన్ లీడ్' పొజిషన్‌ను పూర్తిగా తొలగించింది. 'ఇతర స్టోర్ల మాదిరిగానే మా అవస రాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తాము. సిబ్బంది సామర్థ్యాన్ని సవరించుకుంటూ, కస్టమర్స్‌కు మెరుగైన సేవలు అందించేందుకు తగిన సమయంలో నిర్ణయాలు తీసుకుంటాము. ఇప్పుడు మా ఇన్-స్టోర్ సిబ్బంది రోజువారీ కార్య కలాపాల్లో మార్పులు చేయాలని భావిస్తున్నాము' అని అమెజాన్ ప్రతినిధి జెస్సికా మార్టిన్ తెలిపారు. ది వాషింగ్టన్ పోస్ట్ నివేదిక ప్రకారం, యుఎస్‌లోని 8 రాష్ట్రాల ఫ్రెష్ స్టోర్‌లలో మొత్తం 44 ఉద్యోగాల కోత విధించింది. బాధిత ఉద్యోగులు కంపెనీలోని ఇతర పొజిషన్స్‌కు అప్లై చేసుకోవచ్చు. సంస్థ నుంచి ఎపార్టింగ్ పేమెంట్ వారికి లభిస్తుంది. ఖర్చులు తగ్గించుకోవడం కోసం ఈ యేడాది ప్రారంభంలో కొన్ని ఫ్రెష్, గో స్టోర్లను కూడా మూసివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. అయితే ఈ లేఆఫ్స్ ఇండియా వరకు వచ్చే అవకాశం లేకపోలేదు. గత యేడాదిగా 27 వేల ఉద్యోగుల కోతతో అమెజాన్ చరిత్ర సృష్టించింది. 2023 ప్రారంభంలో 18వేలు, తర్వాత 9వేల మంది సిబ్బందిని తొలగించింది. మేలో ఇండియాలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 500 మందికి ఉద్వాసన పలికింది.



# చిక్కుల్లో మస్క్ 'ఎక్స్'

**శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 29:** ట్విట్టర్ త్వరలో ఓ సూపర్ యాప్‌గా రూపాంతరం చెందబోతోందని చెబుతూ, ఎలాన్ మస్క్ దాని పేరును 'ఎక్స్‌కామ్'గా మార్చారు. ఈ మార్పు చర్చనీయాంశంగా మారిన విషయం విదితమే. అయితే ఈ విషయంలో ఆయనకు చట్టపరమైన చిక్కులు ఎదురయ్యాయి. ట్విట్టర్ కేంద్ర కార్యాలయంపై ఏర్పాటుచేసిన లోగో గురించి శాన్‌ఫ్రాన్సిస్కో యంత్రాంగం విచారణకు ఆదేశించింది. భవనాల తనిఖీల విభాగం అధికారి ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం, ఒక సంస్థ లోగో, గుర్తును మార్చాలనుకున్నప్పుడు ముందుగా అనుమతి తీసుకోవాలి. డిజైన్, భద్రతా కారణాల దృష్ట్యా ఈ అనుమతులు అవసరమని చెప్పారు. అపర కుబేరుడైన ఎలాన్ మస్క్ గత యేడాది ట్విట్టర్‌ను కొనుగోలు చేశారు. అప్పటి నుంచి దానిలో అనూహ్య మార్పులు చేస్తూనే ఉన్నారు. ఇటీవల పిట్ట స్థానంలో ఎక్స్ వచ్చి చేరిన విషయం విదితమే. ఆ గుర్తుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఈ సోషల్ మీడియా సంస్థ నెలవారీ యాక్ట్ యూజర్లు భారీగా పెరిగినట్లు మస్క్ వెల్లడించారు. ఆ సంఖ్య 540 మిలియన్లకు చేరిందని చెప్పారు. దానికి సంబంధించిన గ్రాఫ్‌ను షేర్ చేశారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.